శుభాకాంక్షలు
దీపావళి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.
- డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

సెలవు
పండుగ సందర్భంగా ఆదివారం 'వార్త' కార్యాలయానికి సెలవు. సోమవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 14వ తేదీ మంగళవారం

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR,SRIKAKULAM
12-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 283, పేజీలు : 10+4 వెల : 8.00

గాజాలో దాడులు ఉధృతం..
హమాస్ కీలక కమాండర్లు హతం
5లో
14 గంటల్లో
800 భూ ప్రకంపనలు

## ఆగిన 'రంగుల రాట్నం'

### విలక్షణ నటుడు చంద్రమోహన్ ఇక లేరు



### 900 పైగా చిత్రాలలో నటించి అగ్రశ్రేణి నటునిగా ఖ్యాతి

### సోమవారం హైదరాబాద్‌లో అంత్యక్రియలు

**హైదరాబాద్, నవంబరు 11 ప్రభాతవార్త :** ప్రముఖ సినీ నటుడు చంద్రమోహన్ ఇకలేరు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన..సినిమాలకు దూరంగా ఉంటున్నారు. ఏడాది క్రితం గుండె ఆపరేషన్ చేయించుకున్నారు. అప్పటి నుంచి ఇంటి దగ్గరే ఉంటున్నారు. ఈ క్రమంలోనే మరింత అనారోగ్యానికి గురైన చంద్రమోహన్‌ను కుటుంబ సభ్యులు హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం కన్నుమూశారు. చంద్రమోహన్ వయస్సు 82. ఆయనకు భార్య జలంధర, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సోమవారం హైదరాబాద్‌లో అంత్యక్రియలు జరుగుతాయి. చంద్రమోహన్ మొత్తం 932 సినిమాల్లో నటించారు. 175 సినిమాల్లో హీరోగా నటించారాయన. చంద్రమోహన్ అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖరరావు. సినిమాల్లోకి వచ్చిన తర్వాత తన పేరును చంద్రమోహన్‌గా మార్చుకున్నారు. తెలుగు సినిమా రంగంలో ఎన్నో విలక్షణమైన పాత్రలు పోషించిన నటుడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కృష్ణా జిల్లాలోని పమిడిముక్కలలో 1943లో జన్మించారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో బిఎస్సీ పూర్తిచేసి..కొంతకాలం ఏలూరులో పనిచేశారు. సినిమాల్లో నటించాలనే ఉత్సాహంతో మద్రాసు వెళ్లారు. హీరోగా రంగులరాట్నం ≫2

# మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట



శనివారం విజయవాడలో మైనార్టీ ప్రముఖులకు అవార్డులు అందిస్తున్న సిఎం జగన్

### గత 53 నెలల్లో భారీగా నిధుల కేటాయింపులు

### రెండో అధికార భాషగా ఉర్దూ అమలు

### దేశానికి అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేం: సిఎం జగన్

**విజయవాడ, నవంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం, మైనార్టీ సంక్షేమానికి కట్టుబడి ఉందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. దేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా అబుల్ కలాం అజాద్ సేవలందించారని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్లాఘించారు. భారత రత్న మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతిని జాతీయ విద్యా, మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు. పేద వాడిని గుండెల్లో పెట్టుకుని వారి సంక్షేమానికి చర్యలు తీసుకున్నారన్నారు. మైనార్టీ సంక్షేమానికి రూ.23000 కోట్లు ఖర్చు పెట్టామన్నారు, ఉర్దూను రాష్ట్రంలో రెండవ అధికార భాషగా చేసామన్నారు. హజ్‌యాత్రీకులకు విజయవాడ నుంచి విమాన సౌకర్యం కల్పించామన్నారు. తాను వారినొక్కటే కోరడం జరిగిందన్నారు. తన ప్రభుత్వం కోసం దువా చేయమన్నానన్నారు.

శనివారం విజయవాడ ఇందిరా గాంధీ నగర పాలక సంస్థ క్రీడా మైదానంలో మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా, మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదికపై ఏర్పాటు చేసి మౌలానా అబ్దుల్ కలామ్, వైఎస్ రాజశేఖరరెడ్డిల విగ్రహాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ వేదిక ముస్లిం మతపెద్దలు సిఎం జగన్‌కు చేతికి ఇమాంజామీన్‌ను కట్టారు. సంప్రదాయకంగా టోపి, వస్త్రాన్ని ఇచ్చి సత్కరించారు. సంప్రదాయక దుస్తులు అందించారు.ఈ కార్యక్రమం అనంతరం సిఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ ఈ రోజు నిజంగా మంచి రోజు, ముస్లిం మైనార్టీలందరి సంతోషం నడుమ ఈ ఉత్సవాలల్లో పాల్గొనే అవకాశం వచ్చినందుకు.అందరికి పేరు, పేరున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. భారత దేశం తొలి విద్యాశాఖా మంత్రిగా అజాద్ సేవలు మరువలేనివన్నారు. దేశంలోనే ముస్లింలకు రిజర్వేషన్ తొలిసారి కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అన్నారు.తన తండ్రి ముస్లిముల సంక్షేమానికి తాను ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.

గత ప్రభుత్వంలో ముస్లింలకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు.తమ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ అయిన అంజాద్ భాషాను ఉపముఖ్యమంత్రిగా చేయగలిగామన్నారు. తమ పార్టీ ద్వారా నలుగురు ముస్లిం ఎంఎల్‌ఎలను, ఎంఎల్‌సిలను గెలిపించుకున్నామన్నారు. ముస్లిం మహిళా ఎంఎల్‌సిని శాసన మండలి ఉప చైర్మన్ చేసారు.రాష్ట్రంలో నామినేటేడ్ పదవుల్లో 55శాతందాకా ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ, మహిళలకు అవకాశం కల్పించామన్నారు. అన్ని రంగాల్లో సాధికారితను కార్యచరణలో చూపామన్నారు. భారతదేశం అంటేనే ≫6

## పోలీసులు సిఎం ప్రైవేటు సైన్యమా?

### -టిడిపి సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర

**అమరావతి, నవంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారం తలకెక్కిన అహంకారంతో జగన్‌రెడ్డి పోలీసులను ప్రైవేటు సైన్యంగామార్చారని, ఆ సైన్యం సాయంతోనే చంద్రబాబు ఇతర టిడిపి నేతలపై తప్పుడుకేసులు పెట్టి, అన్యాయంగా జైలుకు పంపారని టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు.. జగన్‌సర్కార్ టిడిపి నేతల కిలారు రాజేష్‌ను టార్గెట్ చేసిందని అన్నారు. శనివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. హైకోర్టులో చాలాస్పష్టంగా రాజేష్ నిందితుడు కాదు,, కేవలం సాక్షి మాత్రమే అని ప్రభుత్వ న్యాయవాది చెప్పినా, ఎపి సిఐడి తన వెబ్‌సైట్‌లో రాజేష్‌ను మోస్ట్ వాంటెడ్ పర్సన్‌గా పేర్కొని లుక్‌ఔట్ నోటీసులు ఇవ్వటాన్ని ఏమనాలని నరేంద్ర ప్రశ్నించారు.. రాజేష్ కేవలం సాక్షి మాత్రమేనని, అక్టోబర్ 16న విచారణకు రావాలని సెక్షన్ 160 కింద అక్టోబర్ 10న నోటీసులు ఇచ్చి, నోటీసులకు భిన్నంగా అదే తేదీన రాజేష్‌ను మోస్ట్ వాంటెడ్ పర్సన్‌గా సిఐడి తన అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొనటం చట్టవిరుద్ధం కాదా? అని ప్రశ్నించారు. రాజేష్‌ను విచారించే విషయంలోకోర్టు ఆదేశాల ప్రకారమే నడుచుకుంటామని చెప్పిన సిఐడి, మరలా రాజేష్‌పై లుక్ ఔట్ నోటీసు ఇవ్వటం ≫2


శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఎస్సీ విశ్వరూప మహాసభలో ప్రధాని మోడీ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంద కృష్ణమాదిగ

# ఎస్సీ వర్గీకరణపై త్వరలో కమిటీ

### ● మాదిగల పోరాటానికి న్యాయం చేస్తాం ● 30 యేళ్లుగా పోరాటం సాగిస్తున్న మంద కృష్ణ అసలైన యోధుడు ● ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభలో ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్11:** మాదిగలకు అన్యాయం జరిగిందని తాము భావిస్తున్నామని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. మాదిగల పోరాటంలో న్యాయం ఉందని భావిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్సీల హక్కుల సాధనలో తమ తరఫున సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ఈ క్రమంలోనే ఎస్సీ వర్గీకరణ అంశానికి కట్టుబడి ఉన్నామని త్వరలోనే కమిటీ వేసి మాదిగలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. శనివారంనాడు సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించిన ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభకు ప్రధాని నరేంద్రమోడీ హాజరయ్యారు. ఎంతో ప్రేమతో నన్ను ఈ సభకు ఆహ్వానించారు. మందకృష్ణ నా చిన్న తమ్ముడు. ఇంత ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలు' తెలిపారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేయాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సామాజిక న్యాయానికి మేం కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

స్వాతంత్ర్య వచ్చాక అనేక ప్రభుత్వాలను చూశారు. ఆ ప్రభుత్వాలకు, మా ప్రభుత్వానికి తేడా గమనించాలి. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్... అనేది మా విధానం' అని పేర్కొన్నారు. బంగారు లక్ష్మణ్ తమ పార్టీకి అధ్యక్షుడిగా పని చేశారని తెలిపారు. ఆయన కిందగతంలో తానుపనిచేశానని గుర్తుచేసుకున్నారు. బంగారు లక్ష్మణ్ నుంచి ఎంతో నేర్చుకున్నానన్న పిఎం... ఆయనను గురువుగా భావిస్తానన్నారు. బంగారు లక్ష్మణ్ నుంచి ఎంతో నేర్చుకున్నానన్న పిఎం... ఆయనను గురువుగా భావిస్తానన్నారు. ఈ క్రమంలోనే మందకృష్ణ ఆశయాలకు అనుగుణంగా తాను మాదిగలతో కలిసి పని చేస్తానని వెల్లడించారు.

30 ఏళ్ల పోరాటానికి నాయకత్వం వహిస్తున్న మందకృష్ణ నిజమైన యోధుడని కొనియాడారు. మందకృష్ణ తల్లిదండ్రులు ధన్యులని అభివర్ణించారు. ఇంతకాలం పాటు అహింసా మార్గంలో పోరాడటం గొప్ప విషయమని ఆయన అభివర్ణించారు. మాదిగల ఉద్యమాన్ని గుర్తించానని, గౌరవిస్తానని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనే మా ప్రథమ ప్రాధాన్యం,న్యాయం చేస్తామని అనేక పార్టీలు మిమ్మల్ని వాడుకున్నాయి. మీరంతా వన్‌లైఫ్. వన్ మిషన్‌లా పోరాటం చేస్తున్నారు. మీ బాధలు పంచుకునేందుకు నేను ఇక్కడకు వచ్చా అని పేర్కొన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణానికి కలిసి పనిచేద్దాం, మీ పోరాటానికి అండగా ఉంటానని పూర్తి భరోసా ఇస్తున్నాని ప్రకటించారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేస్తోందని ప్రధాని మోడీ ఆరోపించారు. దళిత నేతను సిఎం చేస్తామని బిఆర్ఎస్ నేతలు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక కెసిఆర్ సిఎం కుర్చీలో కూర్చున్నారు' అని పేర్కొన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్,కాంగ్రెస్ ≫2

## పారిశ్రామిక ప్రగతిలో 3వ స్థానంలో ఎపి

### ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వృద్ధిరేటు 2018-19లో 3.2 శాతం ఉండగా, 2021-22 నాటికి 12.8 శాతానికి పెరిగిందని ప్రస్తుతం పారిశ్రామిక వృద్ధిరేటులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే 3వ స్థానంలో ఉందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి వెల్లడించారు. శనివారం సోషల్ మీడియా వేదికగా పలు అంశాలు ప్రస్తావిం చారు. గత చంద్రబాబు పాలనలో 22వ స్థానంలో ఉందని, ఆంధ్రప్రదేశ్‌కు జగన్‌నే ఎందుకు సిఎం కావాలన్న వాదనకు ఇదే సరైన సమాధానమని ఆయన తెలిపారు.

ప్రభుత్వం చేస్తున్న కృషితో రోడ్డు ప్రమాదాల్లో 34.5శాతం తగ్గింపుతో రోడ్డు భద్రతలో వైజాగ్ భారతదేశంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. ఈ అద్భుతమైన ఫలితం సాధించడంలో విశాఖ పోలీసులు, జివిఎంసి కృషి ఆమోఘమైనదన్నారు. భద్రతా మౌలిక సదుపాయాలు ≫2

## తమిళనాడు ఆర్టీసీ, ప్రైవేట్ బస్సు ఢీ

### ఆరుగురు దుర్మరణం

**కుప్పం, నవంబరు 11 ప్రభాతవార్త:** కుప్పం సరిహద్దు తమిళనాడులోని తిరుపత్తూరు జిల్లా వాణియంబాడి చెన్నై - బెంగళూరు హైవేలో శనివారం వేకువజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈసంఘటనలో ఆరుమంది దుర్మరణం చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వంకు చెందిన ఎస్ఇటిసి బస్సు చెన్నై నుంచి బెంగళూరుకు ప్రయాణీకులతో బయలుదేరింది. మార్గ మధ్యంలో వాణియంబాడి వద్ద హైవేలో బెంగళూరు వైపు నుంచి వస్తున్న ఓమ్నీ ప్రైవేట్ బస్సును ఢీకొందన్నారు. ఈ ప్రమాదంలో వాణియంబాడికి చెందిన మహ్మద్ ఫైరోజ్ (37), చెన్నైకు చెందిన రితిక (32), కల్లకురుచ్చికి చెందిన బస్సు డ్రైవర్ ఏలుమలై (47), చిత్తూరు జిల్లాకు చెందిన అజిత్ (25), కర్ణాటకలోని కోలారుకు చెందిన ముంతాజ్ (42)లతో పాటు ఓమ్నీబస్సు డ్రైవర్ సయ్యద్ సైతం ≫2






## రాష్ట్రంలో మరిన్ని ట్రామాకేర్ సెంటర్లు

### జాతీయ రహదారులకు పక్కన ఉండే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు

### రోడ్డు ప్రమాద బాధితులకు అత్యవసర చికిత్సలు: మంత్రి విడదల రజని



**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జాతీయ రహదారుల పక్కగా ఉండే అన్ని సావియిల ప్రభుత్వ ఆస్పత్రుల్లో ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని తెలిపారు.రోడ్డు ప్రమాదాల సందర్భంలో క్షత గాత్రులకు ఈ ఆస్పత్రుల్లో అత్యవసర వైద్యసేవలు అందుతాయని తెలిపారు. జాతీయ రహదారులు వెంబడి ఉండే ఆసుపత్రులు, ప్రమాదాలు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో ఉన్న ఆసుపత్రుల్లో బ్లడ్ బ్యాంకుల ఏర్పాటు, రక్తం అందుబాటులోఉండేలా ఏద్దైనా నూతనవిధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేలా కృషిచేస్తామన్నారు. చిలకలూరిపేట, నరసరావుపేటలోని ఆసుపత్రుల్లో ట్రామాకేర్ సెంటర్ల ఏర్పాటుకు అంచనాలు రూపొందించాలని చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏపివివిపి పరిధిలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ కిందకు తీసుకురాగలిగామని, అందుకు అధికారులు బాగా కృషి చేశారని తెలిపారు. న్యూట్రీషన్ రిహాబిలిటేషన్ సెంటర్లను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్కులు, పిహెచ్‌సీలు, సిహెచ్‌సిలతోసహా అన్ని స్థాయిల ఆస్పత్రుల అభివృద్ధికి రూ.2532కోట్లుపై వ్యయంతో నిర్మిస్తున్నారు. అతిత్వరలోనే నూతన ≫2





మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వాలో శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఫడ్నవిస్

# ట్రామాకేర్ సెంటర్లు

≫ భవనాలు అందుబాటులోకి తీసుకుని రానున్నారు. ఈ అంశానికి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక సమాచారాన్ని వెల్లడించింది. ఈ విషయాన్నిఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని తెలిపారు. సిఎం జగన్మోహనరెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైద్యరంగంలో సంస్కరణలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇన్ని వేల కోట్ల రూపాయల ప్రజాధనానికి ఒక విలువ దక్కాలంటే వైద్య సిబ్బంది నిజాయితీగా కష్టపడి పనిచేయాలని తెలిపారు. సిఎం ఆలోచనలకు అప్పుడే తగిన న్యాయం దక్కుతుందనిచెప్పారు. ఆస్పత్రుల్లో శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, డైట్, సెక్యూరిటీ ఏజెన్సీల్నిపై నిబంధనలకు అనుగుణంగా పనిచేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఎక్కడైనా సరే నిబంధనలకు అనుగుణంగా ఏ ఏజెన్సీ పనిచేయక పోయినా బిల్లులు ఆపేయాలని తెలిపారు. ఆశాలకు పాల్పడే వారికి ఎవరూ అండగా నిలవొద్దని చెప్పారు. ఏపీవివిపికింద 173 సిహెచ్‌సిలు, 53 ఏరియా వైద్య శాలలు, 17 జిల్లా ఆసుపత్రులు, 2 ఎంసిహెచ్‌లు నడుస్తున్నాయని తెలిపారు. మరో చెస్ట్ డీసీజ్ ఆసుపత్రి కూడా నడుస్తున్నదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 251 ఆసుపత్రులు ఏపివివిపి కింద ఉన్నాయని, మొత్తం మీద 16,340 పడకల సామర్థ్యంతో ఈ ఆసుపత్రులు నడుస్తున్నాయని తెలిపారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యేవరకు ఈ ఆసుపత్రుల్లో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంలో ఉండేదని తెలిపారు. ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైద్య వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేశామని చెప్పారు. ఇప్పటి రాష్ట్రంలో అన్ని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రుల్లో 8 మంది డాక్టర్లు సహా మొత్తం 31 మంది సిబ్బంది ఉంటారని తెలిపారు. 50 పడకల ఆసుపత్రులలో 11 మంది డాక్టర్లు సహా మొత్తం 43మంది, 100 పడకల సిహెచ్‌సిలు, 150 పడకల ఏరియా ఆసుపత్రుల్లో 23 మంది డాక్టర్లు సహా మొత్తం 95 మంది సిబ్బంది, 150 పడకల జిల్లా వైద్యశాలలో 128 మంది, 200 పడకల వైద్యశాలలో 154 మంది, 300 పడకల వైద్యశాలలో 180 మంది, 400 పడకల జిల్లా ఆసుపత్రుల్లో 227 మంది సిబ్బంది పనిచేస్తారని వివరించారు. రాష్ట్రంలోని అన్ని వైద్యశాలల్లోను ఇలానే ఏకరీతిగా సిబ్బంది ఉంటారని, మరో 2,3 నెలల్లోనే సిబ్బంది మొత్తం ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఇప్పటికే దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. దీనివల్ల ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని వివరించారు. రాష్ట్రంలోని ఏపివివిపి ఆసుపత్రులను నాడు - నేడు కార్యక్రమం కింద ఏకంగా రూ.1220 కోట్లతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఈ ఏడాది చివరికల్లా పూర్తి వసతులతో ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

## ఆగిన 'రంగుల రాట్నం'

≫(1966) తొలిచిత్రం. ఆ తర్వాత వెనక్కి తిరిగి చూడలేదు. హీరోగా, సహ నాయకుడిగా, హాస్య నటునిగా, క్యారెక్టర్ యాక్టర్‌గా ఎన్నో వైవిధ్యమైన పాత్రలుపోషించారు. నాన్నపాత్రలు,తాతయ్య పాత్రల ద్వారా చంద్రమోహన్ ప్రేక్షకులకు చిరకాలం గుర్తుంటారు.

**చంద్రమోహన్ మరణం చిత్ర పరిశ్రమకు తీరని లోటు: సినీ ప్రముఖుల సంతాపం..**

నటుడు చంద్రమోహన్‌మరణంతో చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలుఅలుముకున్నాయి. ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సామాజికమాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు.

"చంద్రమోహన్ పరమపదించారని తెలిసి ఎంతో విచారించా. నాలుగుతరాలు మొదలుకొని నిన్నమొన్నటి చిత్రాల వరకు నటుడిగా వారి ప్రాధాన్యత ఎనలేదని. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు.

"దశాబ్దాలుగా తెలుగు ప్రేక్షకులను చంద్రమోహన్ అలరించారు. చంద్రమోహన్ మృతి తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు. చంద్రమోహన్ స్ఫూర్తితో ఎందరో నటీనటులుగా ఎదిగారు" అని సిఎం కెసిఆర్ తన సంతాపాన్ని ప్రకటించారు.

"ప్రముఖ నటుడు చంద్రమోహన్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూయడం బాధాకరం. తెలుగు, తమిళ బాషల్లో వందలాది సినిమాల్లో నటించి తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేశారు. ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నా"అని సిఎంజగన్ తెలిపారు.

"సిరిసిరిమువ్వ, శంకరాభరణం, రాధాకళ్యాణం, నాకు పెళ్ళాం కావాలి లాంటి అనేక ఆణిముత్య లాంటి చిత్రాల్లో తన వైవిధ్య నటనా కౌశలంతో తెలుగువారి మనసులో చెరగని ముద్ర వేసిన సీనియర్ నటుడు. కథానాయకుడు చంద్రమోహన్ గారు ఇక లేరన్న వార్త ఎంతో విషాదకరం. నా తొలి చిత్రం ప్రాణం ఖరీదులో ఒక మూగవాడి పాత్రలో అత్యద్భుతమైన నటన ప్రదర్శించారాయన. ఈ సందర్భంగా ఏర్పడిన మా తొలి పరిచయం, ఆ తర్వాత స్నేహంగా మారింది.గొప్ప అనుబంధంగా మారింది.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా"అనిచిరంజీవి అన్నారు.

"సీనియర్ నటుడు చంద్రమోహన్ మృతి బాధాకరం. హీరో, కమెడియన్, సహాయ నటుడిగా విభిన్న పాత్రలు అలవోకగా పోషించిన ఆయన మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు.

"చంద్రమోహన్ మృతి చెందారని తెలిసి బాధపడ్డా. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చంద్రమోహన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా" అని ప్రముఖ నటుడు వెంకటేశ్ అన్నారు.

"చంద్రమోహన్ గారి ఆకాల మరణం బాధాకరం. వారి కుటుంబానికి నాప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా"అని ప్రముఖ నటుడు ఎన్టీఆర్ తెలిపారు.

"ప్రముఖ నటుడు చంద్రమోహన్ కన్నుమూశారని తెలిసి ఆవేదన చెందానని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పరమేశ్వరుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆయన్ను తెరపైచూడగానే మనకుటుంబంలో పరిచయం ఉన్న వ్యక్తిలా, మన బంధువుని చూస్తున్నట్టు అనిపించేదని, కథానాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా తనదైన నటనను చూపించారని అన్నారు. పదహారేళ్ల వయస్సు, సిరిసిరి మువ్వ, సీతా మాలక్ష్మి, రాధా కళ్యాణం లాంటి చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించారని' అన్నారు.

## అచ్చెన్నాయుడు, బాలకృష్ణ దీపావళి శుభాకాంక్షలు

**అమరావతి, నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** జీవితంలోని చీకట్లను పారద్రోలి వెలుగులు నింపే దీపావళి సందర్భంగా తెలుగు వారందరికీ శుభాకాంక్షలు అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.. దీపావళి అంటేనేసరదాలు, సంబరాలు, దీపాల వెలుగులు, బాణసంచా జిలుగులు అన్నారు. కుటుంబం అంతా కలిసి సంతోషంగా జరుపుకునే ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు విరజిమ్మాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

**ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి: బాలకృష్ణ**

నరకాసురుని వధించి నరులందరి జీవితాల్లో వెలుగును నింపిన మాతా సత్యభామ శౌర్యానికి ప్రతీక ..'మంచి విజయానికి ప్రతీక దీపావళి' అని ప్రముఖ సినీనటుడు, హిందూపురంఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. కారుచీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లే..దీపావళి పండగ మీ కష్టాను తరిమేయాలని అన్నారు. కష్టాల చీకట్లుతొలగిపోవాలని, సంతోషాలవెలుగులు ప్రసరించాలన్నారు. ప్రకృతికి ఎక్కువ హాని చేయకుండా పండుగ చేసుకుందామని, ఈ దీపావళికి వెలిగించే దీపాలు మీజీవితాల్లో వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, తెలుగుప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు అంటూ బాలకృష్ణ పేర్కొన్నారు.



అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా శనివారం న్యూఢిల్లీలో నివాళులర్పిస్తున్న పలువురు ప్రముఖులు

# గవర్నర్, సిఎం దీపావళి శుభాకాంక్షలు

**విజయవాడ,నవంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళి పర్వదినం సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్‌భవన్ నుంచి శనివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో దీపావళి పండుగ అంటే చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఆయన అభివర్ణించారు. శాంతి,మత సామరస్యానికి, నవసమాజ నిర్మాణానికి దీపావళి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దీపావళి యొక్క దైవిక కాంతి మనందరికి శాంతి అన్నారు. విపత్తులను జయించడానికి,మత సామరస్యాన్ని నింపిన సమాజం కోసం మనం కృషి చేయాలన్నారు. ఈ పండుగ అందరికి సర్వేశ్వరుని ఆశీర్వాదాలు లభించాలని ఆకాంక్షించారు.

**ముఖ్యమంత్రి జగన్ దీపావళి శుభాకాంక్షలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ దుష్టశక్తులపై దైవం,చీకటిపై వెలుగు,చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతి బింబం దీపావళి పర్వదినమన్నారు. ఈ శుభదినం సందర్భంగా ప్రజలందరికి సకలశుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలన్నారు. దీపావళికి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకుని వస్తోందన్నారు. ఈ ఏడాది దీపావళి ప్రతి ఇంట నవ్వుల వెలుగులు పూయించాలన్నారు. పర్యావరణానికి ఇబ్బంది కలుగకుండా,ఇతరులకు ఇబ్బంది లేకుండా దీపావళిని నిర్వహించుకోవాలన్నారు.

# సిఎం ప్రైవేటు సైన్యమా?

≫ ముమ్మాటికీ రాజకీయ కక్షసాధింపే అని పేర్కొన్నారు. సిఐడిని గౌరవించి, వారిచ్చి నోటీసుకు స్పందించి టిడిపినేత రాజేష్ వెళ్తే.. ఆయినను రాష్ట్ర ఇంటెలిజెన్స్ డిజి పిఎస్ఆర్ ఆంజనేయులు, సిఐడి డిజి రఘురామిరెడ్డిలు తాము చెప్పినట్టు చేయాలని బెదిరించటాన్ని ఏమనాలని నిలదీశారు. తాము చెప్పినట్టు చెప్పకపోతే ఇబ్బందులు ఎదుర్కొంటావని రాజేష్‌నువారు భయపెట్టటం, హైదరాబాద్ మహానగరంలో రాజేష్‌ను కొందరు అంగతకులు బైక్‌పైవెంబడించటం, వారిలోఒకతను మరలా రాజేష్‌ను బెదిరించటం జగన్‌రెడ్డి అరాచకపాలనకు, అతని దాసోహమైన పోలీసు వ్యవస్థ అసమర్థతకు నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు. తనకు, తన కుటుంబానికి ఏమైనా జరుగుతుందేమోనన్న భయంతో రాజేష్ తనను వెంబడించిన ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. అక్కడ పోలీసుల విచారణలో రాజేష్‌ను హైదరాబాద్‌లో వెంబడించిన వారిలో ఆంజనేయులు ఒకడని, అతను కౌంటర్ ఇంటిలిజెన్స్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడని నిర్ధారించటం వాస్తవం కాదా?అని నిలదీశారు. సిఐడి, ఇతర విభాగాల పొలిటికల్ బాస్ అయిన జగన్‌రెడ్డి కళ్లలో ఆనందం చూడటానికి పిఎస్ఆర్ ఆంజనేయులు, సిఐడి డిజి రఘురామిరెడ్డి తాము తప్పులు చేయటమే కాకుండా తమకింద సిబ్బందితో చట్టవిరుద్ధమైన పనులు చేయిస్తున్నారని నరేంద్ర ఆరోపించారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:11/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 895247
2nd Prize Rs.7000/- 67250
3rd Prize Rs.3500/-
04741 09223 09267 16304 21547
27776 58525 62816 67784 87456
4th Prize Rs.200/-
0576 0897 4481 4533 4558 6090 7039
7327 8366 8600
5th Prize Rs.100/-
0426 0563 0665 1255 3096 3510 5797
6268 6479 7619
6th Prize Rs.50/-
0060 2247 3799 5500 6628 7759 8899
0219 2317 3808 5548 6689 7782 8934
0256 2332 4044 5680 6722 7843 9014
0293 2438 4515 5681 6739 8048 9119
0787 2552 4715 5713 6813 8065 9169
0792 2570 4724 5789 6817 8176 9434
0881 2651 4730 5841 6828 8293 9615
0901 2928 4912 5929 6911 8326 9705
1190 3181 4915 6206 7007 8334 9937
1203 3321 4943 6316 7028 8653 9991
1382 3356 4983 6373 7149 8832
1629 3454 5007 6399 7188 8839
1670 3476 5175 6430 7226 8847
2124 3479 5190 6520 7370 8885
2149 3588 5370 6608 7541 8887

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 128939
2nd Prize Rs.7000/- 08633
3rd Prize Rs.3500/-
20336 23360 38163 41826 45445
45919 57993 64782 70173 99169
4th Prize Rs.200/-
0895 1882 1885 3077 3157 4885 5430
6862 7264 8919
5th Prize Rs.100/-
0381 1092 2713 4914 4925 5722 5972
7359 7591 9644
6th Prize Rs.50/-
0127 1401 3195 4755 5900 7639 8841
0130 1416 3340 4810 6007 7645 8893
0206 1426 3349 4921 6186 7723 8904
0376 1560 3521 4990 6312 7740 9170
0455 1865 3735 5162 6385 8005 9196
0474 1904 3898 5369 6400 8050 9212
0647 2009 3919 5380 6979 8096 9360
0952 2154 3928 5529 7119 8113 9596
1065 2160 4117 5573 7251 8256 9638
1079 2367 4141 5637 7314 8342 9725
1139 2418 4284 5721 7392 8431
1203 2650 4322 5756 7401 8561
1293 2798 4413 5835 7493 8691
1355 2847 4591 5840 7503 8815
1381 3073 4689 5872 7589 8827

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:11/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 388774
2nd Prize Rs.7000/- 94500
3rd Prize Rs.3500/-
01297 02553 10843 29664 34308
39582 46216 73430 74546 93372
4th Prize Rs.200/-
1738 1775 3509 4071 4594 5006 6857
6912 8459 8614
5th Prize Rs.100/-
0229 3465 4873 5037 5125 5136 6865
7854 7872 8300
6th Prize Rs.50/-
0030 2012 3008 4528 5905 7864 9438
0106 2059 3231 4677 6267 8112 9491
0107 2208 3323 4690 6385 8288 9521
0334 2229 3349 4872 6414 8624 9587
0377 2241 3551 4940 6425 8844 9633
0750 2367 3562 5105 6441 8908 9854
0879 2417 3655 5108 6497 9019 9888
0976 2544 3676 5257 6619 9062 9904
1158 2660 3679 5400 6639 9086 9923
1270 2722 4004 5447 6926 9138 9969
1339 2741 4013 5602 6950 9143
1417 2768 4065 5847 6962 9171
1603 2926 4292 5849 7420 9211
1647 2961 4331 5869 7737 9303
1774 2975 4469 5885 7856 9408

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 651218
2nd Prize Rs.7000/- 35897
3rd Prize Rs.3500/-
15898 20314 20925 33251 57016
82686 86725 90757 96939 99643
4th Prize Rs.200/-
0026 0715 0776 1465 1737 3209 4441
4803 5826 8191
5th Prize Rs.100/-
0645 0712 2874 3020 3298 3929 4843
7253 8958 8995
6th Prize Rs.50/-
0081 1561 3234 4986 6418 7629 8818
0089 1664 3327 5051 6612 7674 9054
0188 1776 3331 5175 6720 7754 9180
0273 1964 3614 5238 6796 7790 9208
0462 2016 3662 5387 6817 7803 9406
0563 2223 3720 5515 6824 7941 9455
0643 2272 3925 5547 6927 8264 9531
0767 2313 3983 5632 7015 8295 9650
0813 2443 4236 5648 7243 8327 9860
1077 2469 4250 5676 7274 8374 9965
1155 2580 4437 5927 7337 8472
1227 2651 4482 5957 7356 8526
1248 2672 4664 6243 7477 8671
1262 2764 4684 6269 7549 8756
1306 2923 4880 6281 7588 8778

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:11/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 523940
2nd Prize Rs.7000/- 98766
3rd Prize Rs.3500/-
13193 16272 18294 20085 24576
28130 37403 51012 78078 95183
4th Prize Rs.200/-
0441 1385 2499 3178 4072 4188 4473
5515 5964 8705
5th Prize Rs.100/-
1085 2823 3700 5240 6217 8397 8416
9270 9532 9935
6th Prize Rs.50/-
0272 1204 2531 4156 5939 7467 8929
0308 1471 2580 4217 5940 7475 9070
0315 1491 2604 4251 6087 7516 9173
0431 1532 2820 4291 6139 7637 9428
0439 1555 2929 4449 6142 7829 9541
0511 1917 2935 4504 6358 7832 9562
0514 1999 3148 4717 6527 7939 9575
0520 2129 3154 4806 6624 7971 9577
0588 2139 3465 4933 6711 8041 9807
0659 2181 3475 5025 6917 8329 9883
0786 2201 3701 5091 7019 8469
1054 2231 3749 5720 7066 8483
1084 2266 3851 5748 7071 8595
1149 2383 3961 5787 7245 8633
1181 2433 3998 5882 7421 8744

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 965776
2nd Prize Rs.7000/- 15641
3rd Prize Rs.3500/-
11676 13565 23027 41847 53527
60915 69237 72762 80368 91826
4th Prize Rs.200/-
0364 1835 2728 3349 4191 5673 6020
6757 6780 9397
5th Prize Rs.100/-
0325 0576 3549 3731 4250 4805 4982
6775 7547 8992
6th Prize Rs.50/-
0121 1436 2187 4171 5936 7519 9201
0296 1508 2238 4769 5946 7545 9203
0352 1517 2304 4771 6022 7550 9251
0551 1582 2328 5033 6155 7718 9515
0844 1645 2353 5043 6195 7839 9519
0863 1649 2396 5045 6564 7978 9539
0989 1705 2721 5261 6611 7998 9554
1027 1765 2986 5301 6612 8301 9649
1047 1805 3144 5319 7078 8468 9673
1133 1839 3152 5377 7218 8580 9720
1137 1840 3234 5396 7279 8620
1273 2000 3668 5424 7386 8715
1370 2137 3806 5592 7429 9053
1386 2139 3860 5764 7446 9145
1431 2177 4072 5890 7500 9175

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:11/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 561772
2nd Prize Rs.7000/- 72480
3rd Prize Rs.3500/-
18843 23813 44189 53264 58899
73189 75511 75688 84738 89392
4th Prize Rs.200/-
1663 2016 4491 4986 5116 5292 5656
6900 7005 8849
5th Prize Rs.100/-
0658 0862 1680 2028 3886 4908 6461
6878 8439 8477
6th Prize Rs.50/-
0158 1496 2736 5105 6027 7231 8826
0243 1505 2744 5138 6081 7257 8884
0354 1714 2904 5197 6118 7295 9333
0462 1956 2950 5209 6199 7524 9365
0557 2027 3412 5237 6220 7556 9483
0574 2041 3596 5312 6423 7655 9500
0585 2058 3761 5368 6438 7660 9543
0632 2144 4067 5389 6510 7762 9657
0680 2263 4346 5443 6623 7897 9706
0729 2388 4395 5610 6808 7939 9986
0929 2445 4549 5667 6960 7962
1092 2446 4657 5692 7038 8209
1166 2499 4778 5839 7078 8223
1253 2529 4825 5864 7119 8512
1424 2572 4881 5890 7211 8573

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 913363
2nd Prize Rs.7000/- 46695
3rd Prize Rs.3500/-
03321 09127 26797 44576 48368
50700 79637 80567 87698 95401
4th Prize Rs.200/-
0844 1011 2807 4138 5409 5960 6200
6755 6945 7111
5th Prize Rs.100/-
0505 0826 3677 5497 6310 7229 7241
7901 8190 8549
6th Prize Rs.50/-
0111 1743 2712 3965 5677 7122 8792
0115 1756 2855 4056 5716 7420 8998
0208 1764 3081 4140 5728 7475 9081
0242 1806 3150 4588 5856 7528 9332
0454 1871 3282 4599 5927 7606 9356
0620 2021 3307 4682 6208 7728 9381
0631 2147 3328 4736 6301 7729 9455
0690 2168 3576 4738 6431 7810 9530
0804 2185 3613 4771 6445 7812 9644
0836 2191 3634 4804 6475 7818 9767
0903 2294 3642 4866 6483 8047
0912 2329 3737 4976 6608 8050
1474 2497 3757 5010 6749 8224
1617 2596 3803 5284 6768 8315
1646 2642 3835 5628 6970 8681

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:11/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 423855
2nd Prize Rs.7000/- 34904
3rd Prize Rs.3500/-
14018 14082 48773 53323 65215
73195 90470 92949 93003 94218
4th Prize Rs.200/-
2839 3152 4170 4482 5774 6258 7230
7778 8028 9949
5th Prize Rs.100/-
0585 0843 4085 4086 5486 6532 7050
8058 8474 9427
6th Prize Rs.50/-
0280 1665 3149 4306 5722 7271 8531
0578 1751 3236 4474 5832 7296 8601
0598 1889 3299 4515 5939 7364 8629
0670 1901 3517 4555 6084 7415 8739
0808 1927 3548 4637 6116 7458 8889
1067 2115 3579 4671 6146 7593 8958
1073 2191 3634 4783 6202 7652 9071
1137 2259 3667 4836 6223 7805 9386
1219 2611 3753 4846 6352 7925 9458
1317 2829 3757 4878 6545 8007 9671
1387 2933 4025 5058 6761 8041
1397 2966 4040 5078 6816 8235
1453 3076 4143 5178 6817 8253
1482 3100 4236 5542 6933 8343
1606 3108 4272 5709 7087 8447

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 248306
2nd Prize Rs.7000/- 65831
3rd Prize Rs.3500/-
27457 28607 31291 45235 54316
67573 78610 82310 89676 93441
4th Prize Rs.200/-
1964 2147 2685 5146 5515 5892 6128
7187 8242 9699
5th Prize Rs.100/-
0687 3412 3630 4583 5158 6522 7750
8331 9741 9931
6th Prize Rs.50/-
0148 1362 3566 5401 6206 7617 8825
0287 1548 3611 5496 6270 7632 8885
0392 1849 3634 5502 6283 7774 8964
0448 2251 3747 5506 6397 7859 8992
0510 2338 3823 5560 6480 7932 9100
0551 2369 3986 5603 6598 8019 9685
0660 2579 4139 5669 6605 8041 9698
0716 2588 4157 5764 6718 8057 9750
0922 2689 4468 5810 7008 8096 9833
1029 2692 4657 5861 7071 8166 9843
1030 2800 4837 5890 7203 8311
1068 2809 5052 5905 7331 8374
1171 3394 5109 6023 7343 8384
1197 3404 5204 6099 7465 8455
1223 3505 5369 6148 7509 8669

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:11/11/23

SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 735901
2nd Prize Rs.7000/- 81413
3rd Prize Rs.3500/-
13506 24330 35417 46519 57628
68143 68775 79443 81883 92515
4th Prize Rs.200/-
1080 1881 5714 6475 7624 7644 7706
7857 8672 9033
5th Prize Rs.100/-
0716 0783 1545 2447 3752 5200 6307
6330 7866 9715
6th Prize Rs.50/-
0169 1946 3808 5132 6639 8178 9500
0207 2145 3884 5205 6872 8258 9506
0356 2231 4187 5286 6984 8288 9509
0503 2504 4212 5318 7135 8461 9579
0515 2523 4346 5322 7204 8549 9615
0554 2667 4347 5406 7237 8673 9714
0831 2668 4355 5576 7418 8757 9777
1052 2704 4487 5753 7682 8769 9783
1198 2965 4604 5915 7701 8807 9962
1349 3014 4737 5976 7725 8949 9969
1499 3046 4738 5985 7819 9126
1774 3168 4844 6120 7827 9130
1829 3419 4977 6136 7898 9196
1933 3674 5051 6505 8054 9234
1944 3780 5080 6568 8174 9251

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 523282
2nd Prize Rs.7000/- 45138
3rd Prize Rs.3500/-
12420 23642 34369 45996 56986
78218 78435 89113 89943 91619
4th Prize Rs.200/-
1640 2199 2889 3303 4398 5032 5059
5239 7273 8424
5th Prize Rs.100/-
0622 3261 4113 5401 5670 6303 6655
7028 7308 9236
6th Prize Rs.50/-
0040 1425 2240 3281 5141 6889 8322
0251 1442 2258 3299 5175 6894 8407
0409 1513 2296 3704 5201 7003 8916
0494 1520 2301 4105 5243 7237 9107
0499 1667 2319 4217 5270 7357 9307
0550 1677 2390 4445 5564 7394 9702
0580 1738 2509 4573 5709 7508 9785
0583 1843 2588 4601 5769 7724 9831
0593 1875 2751 4612 5789 7749 9878
0616 2004 2888 4648 6118 7775 9944
0859 2024 2923 4674 6149 7911
0910 2112 3003 4693 6215 8098
1127 2146 3056 4871 6423 8230
1274 2203 3073 4915 6698 8247
1358 2206 3221 5001 6723 8292

### మంత్రి బొత్సకు విజయవంతంగా

# బైపాస్ సర్జరీ

**విజయనగరం, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణకు బైపాస్ సర్జరీ విజయవంతంగా పూర్తయింది. హైదరాబాద్‌లోని స్టార్ గచ్చిబౌలి ఆస్పత్రిలో ఆయనకు శనివారం బైపాస్ సర్జరీ చేశారు. మూడురోజుల క్రితం ఆయన విశాఖ నుంచి నేరుగా హైదరాబాద్ వెళ్లిపోయారు. ఆస్పత్రిలో చేరిన ఆయనకు ముందుగా వైద్యులు అవసరమైన పరీక్షలు నిర్వహించారు. అనంతరం శనివారం ఉదయం పది గంటలకు ప్రారంభమైన సర్జరీ సాయంత్రం నాలుగు గంటల వరకూ జరిగింది. మంత్రి బొత్సకు చేసిన బైపాస్ సర్జరీ విజయవంతంగా పూర్తయిందని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన సుమారు పదిహేను రోజుల పాటు ఆస్పత్రిలోనే విశ్రాంతి తీసుకుంటారని, అనంతరం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఉంటారని పేర్కొన్నారు.

# ప్రైవేట్ బస్సు ఢీ

≫ మృతి చెందాడు. మరో అరవైమందికి పైగా గాయాలయ్యాయి. వారిని చికిత్స కోసం వెల్లూరు ప్రభుత్వ వైద్య కళాశాల, వాణియంబాడి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని తిరుపత్తూరు జిల్లా కలెక్టర్ భాస్కర్ పాండియన్, ఎస్పీ అల్బర్ట్ జాన్, వాణియంబాడి ఎమ్మెల్యే సెంథిల్ కుమార్‌లు పరిశీలించారు. ప్రమాదంలో గాయపడ్డ క్షతగ్రాతుల్ని పరామర్శించారు. వాణియం బాడి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 3వ స్థానంలో ఎపి

≫పెంచడం, ప్రజలతో సన్నిహితంగా ఉండటం ఉత్తమ ఫలితాలనిచ్చిందన్నారు. గుడ్ గవర్నెన్స్‌కు ఇదీ చక్కటి ఉదహరణ అన్నారు. గ్రామ స్వరాజమే లక్ష్యంగా మౌలికసదుపాయాలు కల్పించి దేశానికే సిఎం ఆదర్శమయ్యారన్నారు. 15వేలకు పైగా గ్రామ సచివాలయాలు, 10,778 రైతు భరోసా కేంద్రాలు, 10032 విలేజ్ క్లినిక్‌లు, 542 అర్బన్ హెల్త్ కేర్ సెంటర్లు గ్రామ స్వరాజ్యంలో సిఎం జగన్‌తెచ్చిన పెనుమార్పులని ఆయన పేర్కొన్నారు.

# త్వరలో కమిటీ

≫ ఒకరినొకరు పోటీ పడుతున్నట్లు నటిస్తున్నారు. ఈ రెండూ అవినీతి పార్టీలే' అని చెప్పారు. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం బిఆర్ఎస్ నేతలు కలిసి అవినీతి చేస్తున్నారని, అవకాశవాద రాజకీయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను ఎన్నికల్లో రెండు సార్లు ఓడించింది, పార్లమెంట్ సెంట్రల్ హాలులో అంబేడ్కర్ చిత్రపటంకూడా కాంగ్రెస్ పార్టీ పెట్టలేదన్నారు. అంబేడ్కర్‌కు భారతరత్నకూడా ఇవ్వలేదని, మేం వచ్చాక అంబేడ్కర్ ఫోటో పెట్టామని, భారతరత్న ఇచ్చామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 13-11-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
అమావాస్య మ.2.57
విశాఖ రా.3.22, వ.ఉ.8.34-10.12
దు.మ.12.14-12.59
2) మ.2.30-3.16
శుభసమయం లేదు, స్వాతి కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** మౌఖిక ఒప్పందాలు జరుగవలసిన చోట అగ్రిమెంట్స్ జరుగుతాయి. ధనలాభ సూచన.

**వృషభం :** నష్టం రావలసిన చోట నష్టం రాకపోవడం మీకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

**మిథునం :** టెండర్స్, కాంట్రాక్టర్స్ లభిస్తాయి. ఫోన్ సంభాషణలు అధికంగా సాగిస్తారు.

**కర్కాటకం :** మీకు రావలసిన ధనం కొంత మేరకు చేతికందుతుంది. శుభవార్తలను వింటారు.

**సింహం :** ఇతరులకు మీరు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకుంటారు. వ్యాపారస్తులకు అనుకూలం.

**కన్య :** ప్రైవేటు సంబంధమైన లీజులు లైసెన్సులు పొడిగింపబడతాయి. బుద్ధిబలంతో వ్యవహరిస్తారు.

**తుల :** ఆత్మీయవర్గ సహాయ సహకారాలు లభిస్తాయి. ఇచ్చి పుచ్చుకోవడంలో జాగ్రత్తలు అవసరం.

**వృశ్చికం :** ప్రచార సాధనాల వల్ల పరోక్షంగా లాభపడతారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు :** అందరి నుండి సలహాలు తీసుకుంటారు. మీ మనస్సుకు తోచిందే చేస్తారు. ధనలాభం.

**మకరం :** ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లభిస్తుంది. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

**కుంభం :** ఏ విధంగా సాగుతాయో అనుకున్న పనులు లాభించే విధంగా సానుకూల పడతాయి.

**మీనం :** నత్త నడకన ఉన్న పనులలో వేగం కనబడుతుంది. రాజకీయ సభలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

తేది : 12-11-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
చతుర్దశి మ.2.46, స్వాతి రా.2.51
వ.ఉ.7.37-9.18
దు.సా.4.01-4.47
శుభసమయం లేదు,
స్వాతి కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఉన్నత విద్యాభ్యాసానికి మార్గాలు సుగమం అవుతాయి. ఉపాధి మార్గాలు కలిసి వస్తాయి.

**వృషభం :** సంగీత సాహిత్యాలపట్ల శ్రద్ధను కనబరుస్తారు. ఆలోచనలలో స్పష్టత ఏర్పడుతుంది. ధనలాభం

**మిథునం :** రాజకీయ వ్యాపార రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. ఆర్థికంగా బాగుంది.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా కాలాన్ని గడుపుతారు. యోగా చేయండి.

**సింహం :** ఒకానొక విషయంలో మీది కేవలం భ్రాంతేనని తేలిపోతుంది. ధనలాభ సూచన.

**కన్య :** దైవదర్శనం చేసుకుంటారు. విదేశీయాన వ్యవహారాలు సానుకూల పడతాయి. దైవదర్శనం

**తుల :** కఠినమైన మనస్తత్వం కలిగిన వారితో కలిసి పనిచేయవలసి వస్తుంది.

**వృశ్చికం :** అందరిలోనూ ప్రత్యేకతను సాధించుకోవాలనే మీ కోరిక నేడు నెరవేరే సూచనలున్నాయి.

**ధనుస్సు :** పరోపకార బుద్ధి కలిగి ఉండటం వలన మీ ఔన్నత్యం మరింతగా పెంపొందుతుంది.

**మకరం :** అలంకారసంబంధమైన వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. శుభవార్తాశ్రవణం

**కుంభం :** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. ముక్కుసూటితనంగా వ్యవహరిస్తారు. వాహన యోగం.

**మీనం :** క్రయవిక్రయాలలో లబ్ధిని పొందుతారు. బంధుమిత్రుల ప్రశంసలను అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చంద్రమోహన్ మృతికి గవర్నర్, సీఎం జగన్ సంతాపం

**విజయవాడ,నవంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** విలక్షణ నటుడు చంద్రమోహన్ మృతికి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్‌లు వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసారు.తెలుగులో అత్యధిక చిత్రాల్లో నటించిన చంద్రమోహన్ నటనకు నిర్వచమని ఏపీ గవర్నర్ రాజ్‌భవన్ నుంచి విడుదల చేసిన ప్రకటనలో వ్యాఖ్యానించారు.ఆయన మరణం చలనచిత్ర రంగానికి తీరని లోటన్నారు.సీఎం జగన్ వై వేదిక చంద్రమోహన్ ఆకస్మిక మృతిపై ట్వీట్ చేస్తూ ఇది ఆశనిపాతమన్నారు.1000 వరకు చలనచిత్రాల్లో నటించిన చంద్రమోహన్ గొప్ప నటుడన్నారు.తెలుగులో ఇటువంటి నవరసాలను పండించగలిగిన నటుడు లేడంటే జీర్ణించుకోలేని పరిస్థితి అన్నారు.సమాచారశాఖ,సినిమాటోగ్రఫి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాల్ కృష్ణ చంద్రమోహన్ మృతి పట్ల తీరని లోటన్నారు. చంద్రమోహన్ మృతిపట్ల మంత్రులు ఆర్కే రోజా,జోగిరమేష్,ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర సంతాపం తెలిపారు.

# ఒంటరిగా వెళ్లాను!

## పోలీసులు అడ్డుకోలేదు

## జనసేన, టిడిపి ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు

## డిసిసి అధ్యక్షుడు కామన ఫైర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 11, ప్రభాతవార్త :** కేశవరం కుర్రవాని మెట్ట విషయం అటు వైసిపి, ఇటు టిడిపి, జనసేనలు హైడ్రామా చేస్తున్నారని అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన మీడియా సభ్యులతో కేశవరం కుర్రవాని మెట్ట వద్దకు వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఒక్కడినే ఒంటరిగా ఇక్కడికి వచ్చానని అయినా తనను పోలీసులు ఎవరూ అడ్డుకోలేదన్నారు. గత వారం రోజులుగా కేశవరం గ్రామంలో కుర్రవారి మెట్టలో గ్రావెల్ దోపిడీ చేస్తున్నారన్నారు. రోజుకు 100 లారీలు గ్రావెల్ తవ్వకాలు జరిగి రవాణా జరుగుతుంటే కేవలం 20 లారీలు మాత్రమే జగనన్న కాలనీకి వెళుతున్నాయని ఆయన వివరించారు. మిగిలిన 80 లారీలు జిల్లాలో ఇతర ప్రాంతాలకు తరలి వెళ్తున్నాయన్నారు. అక్కడ కాంట్రాక్టరు ఏర్పాటు చేసుకున్న చెక్‌పోస్టు సిబ్బందిని గ్రావెల్ తరలింపుపై ఆరా తీయగా 80 లారీలు చెల్లూరు గ్రామం తరలి వెళ్తున్నట్లు చెప్పారు. దీంతో ఆయన చెల్లూరు వెళ్ళి తనిఖీ చేశారు. అక్కడ కేవలం 28 లారీలు మాత్రమే అన్‌లోడ్ జరిగినట్లు తెలుస్తుందన్నారు. మిగిలిన 52 లారీలు ఎక్కడికి వెళ్లాయో అర్థం కాకుండా పోయందన్నారు. ఈ విధంగా రోజుకు లక్షలాది



రూపాయలు అక్రమంగా గడిసున్నారని డిసిసి అధ్యక్షుడు వివరించారు. కేశవరం గ్రామంలో జరుగుతున్న ఈ అక్రమ దోపిడీ అరికట్టాలని జిల్లా కలెక్టర్‌ను కోరానని ఆయన అన్నారు. ఇసుకమట్టి గ్రావెల్ దోపిడిలో ముగ్గురు ఘనులే నని కామన వ్యాఖ్యానించారు.

ఎవరికి ఎవరు సాటికారని ముగ్గురు మహామేగాళ్ళని ఆయన అన్నారు. 2014 నుంచి నేటి వరకూ నియోజకవర్గంలో ఇసుక గ్రావెల్ మట్టి అక్రమ తవ్వకాలపై విచారణకు ప్రత్యేక అధికారుల బృందాన్ని నియమించాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ విధంగా ప్రతీ ర్యాంపులోనూ ప్రతీ కొండపైన గుట్టపైన విచారణ జరిపితే మట్టిని ఇసుకను గ్రావెల్‌ను తిన్న వారెవరో ప్రజలకు విధితమవుతుం దన్నారు. కేశవరం నుండి గ్రావెల్ రవాణా చేసున్న వాహనాలకు జిపిఎస్ సిస్టం ఏర్పాటు చేసి ట్రాకింగ్ చేస్తే ఎక్కడ దిగుమతి జరుగుతుందో ప్రజలందరికీ తెలుస్తుందని పేర్కొన్నారు.

# కళ్యాణకట్టలో వేధింపులు మానుకోవాలి

## పదిరోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే పరిపాలన భవనం ముట్టడి: అఖిలపక్షంనేతలు



**తిరుపతి,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ లక్షలాదిగా తరలివస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పించేందుకు కళ్యాణకట్టకు విచ్చేస్తుంటారు. వీరికి సేవలందిస్తున్న కళ్యాణకట్టలోని క్షురకులను పలు రకాలుగా టిటిడి విజిలెన్స్‌అధికారులు వేధిస్తుండటాన్ని కళ్యాణకట్ట నాయీబ్రాహ్మణసంఘం, సిఐటియు తీవ్రంగా ఖండించింది. క్షురకులను ఇబ్బందిపెట్టడం, పలు రకాలుగా వేధింపులు మానుకోవాలని, కెఒడి పద్ధతిని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. పదిరోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే టిటిడి పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని పేర్కొన్నారు. కళ్యాణకట్టలో క్షురకుల సమస్యలపై శనివారం తిరుపతి వేమనవిజ్ఞానకేంద్రంలో పలువురు వక్తలు రౌండ్‌టేబుల్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ తిరుమలలో పనిచేసే కళ్యాణకట్ట క్షురకులను టిటిడి అధికారులు,విజిలెన్స్ వేధింపులకు గురిచేయడం సరికాదన్నారు. కళ్యాణకట్టలో 849మంది క్షురకులు పనిచేస్తున్నారని, కెఒడి పేరుతో 49మందికి డ్యూటీలు ఇవ్వకుండా తొలగించడం అన్యాయమన్నారు. తొలగించిన వారిని తక్షణం విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిటిడి బోర్డుసభ్యుడు యానాదయ్య మరికొందరు టిటిడి అధికారులకు అనుకూలంగా మాట్లాడటం దారుణమని విమర్శించారు.అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్న ఈ రోజుల్లో మహిళలను చేతులతో తాకటం, బట్టలిప్పి తనిఖీ చేయడం సిగ్గుచేటని అన్నారు. క్షురకులను అదే పనిగా వేధిస్తున్నారని, దీన్ని మానుకోవాలన్నారు. తొలగించినపీస్‌రేట్ క్షురకులను విధుల్లోకి తీసుకోవాలన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే 21న ఆందోళన తీవ్రతరం చేస్తామని వక్తలు హెచ్చరించారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణా కర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి కార్మికుల,క్షురకుల సమస్యలపై సానుకూలంగా స్పందించి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వి.నాగరాజు, శ్రీవారి కళ్యాణకట్ట నాయీబ్రాహ్మణసంఘం కార్యదర్శి ప్రసాద్, రాష్ట్రపతి అవార్డుగ్రహీత రాధాదేవి, రాష్ట్ర క్షౌరవృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గంగులప్ప, నాయీబ్రాహ్మణసంఘం నేతలు సదాశివం, బుజ్జి,రాము, సుధాకర్, సురేష్ ,శ్రీహరి, సుమతి, బాలసుబ్రమణ్యం, టి,సుబ్రమణ్యం, నాగవెంకటేశ్, వేణుగోపాల్, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# బద్రినారాయణిగా పెద్దశేషవాహనంపై పద్మావతీదేవి



**తిరుపతి,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతికి సమీపంలోని తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారు కార్తీకబ్రహ్మోత్సవాల్లో రెండవరోజు శనివారం ఉదయం బద్రినారాయణి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఏడుతలల పెద్దశేషవాహనంపై అమ్మవారిని ఆలయ అర్చకులు కొలువుదీర్చారు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు కర్పూరహారతులిచ్చి వాహనాన్ని ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. దేవలోకం వైకుంఠంలో ఆదిశేషుని శేషతల్పంపై కొలువుదీరిన వైనాన్ని గుర్తుచేస్తూ కార్తీక బ్రహ్మోత్సవాల్లో విహరించారు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు.శేషవాహనాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్ఫలితాలు తొలగి భక్తులకు కుండలినీయోగ సిద్ధించి సుఖశాంతులతో ఆనందజీవులవుతారని విశ్వాసం. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, విఎస్‌ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి ,సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు సుభాష్‌గణేశ్, భక్తులు పాల్గొన్నారు. రాత్రి అమ్మవారు హంసవాహనంపై భక్తులను కటాక్షించారు.

# తిరుమల సమాచారం

## నేడు గోవిందుని ఆలయంలో దీపావళి ఆస్థానం



**తిరుమల, నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం (నేడు)దీపావళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయం లోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. నేటి ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు ఆలయంలోపల ఘంటా మండపంలో ఈ దీపావళి ఆస్థానం చేపడతారు. వేంకటేశ్వరస్వామి మూల మూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయంలోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను,విశ్వక్సేనులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. అదేరోజు సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్ర దీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన ఏకాంతంగా జరిపిస్తారు.

### 17న నాగులచవితి

### ఆ రాత్రికి పెద్దశేషవాహనసేవ

కార్తీకమాసంలో ప్రత్యేక పర్వదినం దీపావళి తరువాత నాల్గవరోజు నాగులచవితి వేడుకలు శాస్త్రోక్తంగా జరిపిస్తారు. ఆ రోజు రాత్రి తిరుమలలో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవర్లు ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసు కుని ఆలయ మాఢవీధుల్లో విహరించనున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందిస్తున్నారు. స్వామి దాసభక్తికి మారురూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కలసి విహరిస్తూ భక్తులను కటాక్షించనున్నారు. 17వ తేదీ శుక్రవారం రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు పెద్దశేషవాహనం సేవ జరగనుంది.

## సిరుల తల్లికి విశేష స్నపన తిరుమంజనం



**తిరుపతి,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాల్లో శనివారం మధ్యాహ్నం అమ్మవారి ఉత్సవమూర్తికి విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఆలయంలోని కృష్ణ స్వామి ముఖమండపంలో ప్రత్యేకంగా ఫలపుష్పాలతో అలంకరించిన మండపంలో పాం చరాత్ర ఆగమశాస్త్రంగా ఈ వేడుక వైభవంగా జరిగింది. కంకణభట్టర్ మణికంఠస్వామి ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించారు. ముందుగా విశ్వక్సేనా రాధన, పుణ్యాహావచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్రచామర ,వ్యజన దర్పణాది నైవేద్యం ,ముఖప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. పాలు,పెరుగు, తేనె,కొబ్బరినీళ్ళు, చం దనంతో స్నపనం నిర్వహించారు. శంఖ ధార, చక్రదార, సహస్రధార, మహాకుంభా భిషుకాలను జరిపించారు. **విశేషంగా ఏడురకాల మాలలు:** పద్మావతి అమ్మవారి తొలిస్నపన తిరు మం జనానికి తైత్తరీయ ఉపనిషత్తు, పురుష సూక్తం, శ్రీప్రశ్న సంహిత మంత్రాలను అర్చకులు పఠించారు.

# 13 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు : 15 వేల పాఠశాలలు విలీనం : ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు



రాజవొమ్మంగిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు

**రాజవొమ్మంగి, నవంబర్ 11ప్రభాతవార్త:** రాష్ట్రంలో 13 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన యుటిఎఫ్ ద్వితీయ జిల్లా కౌన్సిల్ సమావేశానికి వచ్చారు. ఈసందర్భంగా ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 35 వేల ప్రాథమిక పాఠశాలల్లో 15 వేల పాఠశాలలు విలీనం చేసారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 11 పిఆర్సీ, ఏఐయర్లు, డిఏ, సరండర్ లీవులు కలిపి రూ.50 వేల కోట్లు ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు బకాయిలు ఉన్నాయన్నారు. ఆరేళ్ళుగా ఒక డియస్సీ కూడా వేయలేదన్నారు. యుపి స్కూల్స్‌లో స్కూల్ అసిస్టెంట్లు లేరన్నారు.సబ్జెక్టు ఉపాధ్యాయులుతో బోధన చేయిస్తూ గొప్పగా చెబుతున్నారని ఆరోపించారు. అల్లూరి జిల్లాలో సబ్జక్టు టీచర్లు కొరత ఎక్కువగా ఉందన్నారు. పాఠశాల విద్యలో ఖాళీపోస్టులు ఎన్ని ఉన్నాయనే లెక్కలు సరిగా లేవన్నారు.సమగ్ర శిక్ష సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు లేవని వెల్లడించారు. కేంద్రప్రభుత్వ నూతన విద్యావిధానాన్ని రాష్ట్రం నెత్తన ఎత్తుకుని మోస్తుందన్నారు. పాఠశాలల భవనాలకు రంగులు, హంగులు తప్ప విద్యాప్రగతి లేదన్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అద్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్, అల్లూరి జిల్లా యుటిఎఫ్ అద్యక్షులు వై.విల్సన్‌బాబు, గౌరవ అద్యక్షులు చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు, జిల్లా సహా అద్యక్షురాలు ఎం.కవిత, జిల్లా సహాఅద్యక్షులు సి.హెచ్.నాగేశ్వరరావు, రాజవొమ్మంగి యంఇఒ.2 సూరయ్యరెడ్డి, గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు, ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ ఉపాధ్యక్షులు అరుణ కుమారి, రాష్ట్రకౌన్సిలర్ మఠం ఉదయ్, సొర్లం రాజబాబు, హెచ్.ఎం గోపాలకృష్ణ, మండల యుటిఎఫ్ అద్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ పాల్గొన్నారు.

# గోదావరి వంతెన మరమ్మతుల పనులను పరిశీలించిన: కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 11, ప్రభాతవార్త :** రాజమండ్రి రోడ్ కం రైలు వంతెన రహదారి మార్గంలో నిర్దేశించిన విధంగా వాహనాలను మాత్రమే అనుమతించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం గోదావరి వంతెనపై చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బి అధికారులు ఉదయం 9గంటల నుంచి గోదావరి వంతెన నుంచి వాహనాలను అనుమతించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత జరిగిన మరమ్మత్తు పనుల వివరాలపై సమాచారం తెల్సుకున్నారు. తదుపరి వంతెన రహదారి నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జాయింట్లు వద్ద అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. లైట్ వెయిట్ వాహనాలు, మోటార్ సైకిళ్ళు, కార్లుతో పాటు లగేజీ గ్యారేజ్ లేని ఎపిఎస్ ఆర్టీసీ, టిఎస్ ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులేను అనుమతించడం జరుగుతుందని కలెక్టర్ మాధవీలత పేర్కొన్నారు. ఆ మేరకు ఆయా సంస్థలకు, డిపో మేనేజర్లకు ముందస్తు సమాచారం అందజేయాలని మాధవీలత పేర్కొన్నారు. రహదారి



మరమ్మతుల నేపథ్యంలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసున్నారని అధికారులు తెలిపారు. చాగల్లుకి చెందిన చిరుద్యోగి సిహెచ్ జానీ మాట్లాడుతూ నెల పదిహను రోజుల పాటు మరమ్మతుల కోసం వాహనాలు ట్రాఫిక్ నియంత్రణ పాటించి, నేడు వాహనాల ట్రాఫిక్ అనుమతిం చడం పట్ల ఎంతో ఆనందంగా ఉందన్నారు. మరమ్మతు అనంతరం ప్రయాణం చాలా బాగుందని మెచ్చుకున్నారు. గతంలో గోతుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నామని, కానీ ఈ రోజు వంతెనపై ప్రయాణం చాలా బాగుందని తెలియజేశారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట ఆర్‌అండ్‌బి డిఈ బివివి మధుసుధన్, తదితరులు పాల్గొన్నారు.


# CSB Bank

## PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders in general are hereby informed that on account of non-repayment of Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non- recourse" basis through e-auction portal https://gold.samil.in on 20th November 2023 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed off by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 09-11-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | NIDADAVOLU | KOLLA VEERA VENKATA SATYA SUBBARAJU | 4610859 | 2 | 128162.55 | 27.7 |
| 2 | NIDADAVOLU | CHITIKENA LAKSHMI | 4613506 | 1 | 105943.97 | 23 |
| 3 | NIDADAVOLU | NIDDANI VENKATA LAKSHMI | 4624641 | 1 | 53136.5 | 11.5 |
| 4 | NIDADAVOLU | MATTA TRIMURTHULU | 7412181 | 1 | 377189.24 | 81.5 |
| 5 | NIDADAVOLU | KATTREDDI NAGA RAMA BALA SATYANARAYANA | 7418075 | 1 | 181563.12 | 39 |
| 6 | NIDADAVOLU | VELICHETI VENKATA MURALI KUMAR | 7421368 | 1 | 240470.99 | 52 |
| 7 | NIDADAVOLU | KOPELLA NAGENDRA VARA PRASAD | 7460378 | 4 | 734709.13 | 157.9 |
| 8 | NIDADAVOLU | YELLAMELLI JOSHIBABU | 7473888 | 1 | 28461.88 | 6.5 |
| 9 | NIDADAVOLU | DARAPUREDDY CHANDRARAO | 7479914 | 1 | 313705.95 | 67.6 |
| 10 | NIDADAVOLU | TANGUTURI ARUNA | 7482636 | 1 | 143544.87 | 31 |
| 11 | NIDADAVOLU | KARINKI SAI KISHORE | 7491186 | 1 | 78325.85 | 17 |
| 12 | NIDADAVOLU | YELLAMILLI SUVARNA KRANTHI KUMAR | 7534345 | 1 | 409886.96 | 89.2 |
| 13 | NIDADAVOLU | BADDA SANDHYA RANI | 7540215 | 1 | 16795.23 | 4 |
| 14 | NIDADAVOLU | MOHAMMAD NAZAREEN | 7581053 | 2 | 476734.18 | 114.1 |
| 15 | NIDADAVOLU | GEDDAM JAGADISH | 7585896 | 1 | 292713.47 | 63.1 |
| 16 | NIDADAVOLU | TALARI GOPIKRISHNA | 7631919 | 1 | 160054.25 | 35.2 |
| 17 | NIDADAVOLU | MEESALA TRIVENI | 7638411 | 1 | 36528.91 | 7.9 |
| 18 | NIDADAVOLU | PATHAGOLUSULA SUDARSAN PRASAD | 7639463 | 1 | 78184.66 | 17 |
| 19 | NIDADAVOLU | PULLURI VEERA BABU | 7656896 | 2 | 50101.1 | 10.8 |
| 20 | NIDADAVOLU | DEVABHAKTUNI DINESH | 7674840 | 2 | 182321.39 | 39.6 |
| 21 | ELURU | BOPPANA VENKATANAGALAKSHMI | 7310233 | 2 | 544950.17 | 124.2 |
| 22 | ELURU | PAMARTHI SATYANARAYANA | 7347458 | 1 | 83954.81 | 19.2 |
| 23 | ELURU | RAYALA KAMALAKAR | 7347876 | 2 | 122186.85 | 28 |
| 24 | ELURU | SENAPATHU NAGESH | 7348219 | 2 | 871891.53 | 199.6 |
| 25 | ELURU | SIDDALA VEERENDRA SWAMY | 7348462 | 1 | 130137.14 | 31.1 |
| 26 | ELURU | DOKKA MUNIAH | 7349679 | 1 | 67562 | 16.4 |
| 27 | ELURU | PYLA RAMANA BABU | 7350452 | 2 | 1223585.53 | 300.9 |
| 28 | ELURU | KODETI RAMBABU | 7352807 | 2 | 264822.79 | 60 |
| 29 | ELURU | NEKURI ANIL KUMAR | 7352851 | 1 | 141603.41 | 32.5 |
| 30 | ELURU | CHETTE RAVI PRASAD | 7363262 | 1 | 381216.85 | 85.7 |
| 31 | ELURU | ALURI VENKATA SATYA SIVA NARAYANA PRASAD | 7372414 | 3 | 820825.23 | 192.6 |
| 32 | ELURU | YELLAPU BHANU CHANDRA A | 7380473 | 1 | 330455.66 | 75.8 |
| 33 | ELURU | EDPUGANTI PREAM SAI KIRAN | 7390270 | 1 | 621895.77 | 157 |
| 34 | ELURU | TENTU KOTESWARA RAO | 7395530 | 1 | 124751.94 | 28 |
| 35 | ELURU | NEKURI NAVEEN KUMAR | 7399874 | 1 | 90410.63 | 20.5 |
| 36 | ELURU | DUDE SATISH | 7401345 | 1 | 98606.32 | 22 |
| 37 | ELURU | BANDARU SRINIVAS | 7406445 | 1 | 69952.32 | 15.9 |
| 38 | ELURU | POTHIREDDY RAMESH BABU | 7409210 | 1 | 34265.17 | 8.3 |
| 39 | ELURU | AGGALA AMMAJI | 7411178 | 2 | 176893.36 | 43.1 |
| 40 | ELURU | KAVALAKUNTLA ASHOK KUMAR | 7415225 | 1 | 33811.7 | 7.7 |
| 41 | ELURU | SURA ANJANA VYSHNAVI | 7419239 | 1 | 67619.47 | 15.3 |
| 42 | ELURU | INAGALLA RAMOJI | 7425484 | 1 | 152961.61 | 33.9 |
| 43 | ELURU | VANGAPANDU INDRANI | 7427935 | 2 | 426017.99 | 97.5 |
| 44 | ELURU | K S C N RAVI KANTH | 7436998 | 1 | 71571.77 | 16.3 |
| 45 | ELURU | CHINTA BHASKARA RAO | 7455398 | 1 | 202975.01 | 48 |
| 46 | ELURU | VANNEKUTI BABJI | 7459843 | 1 | 55276.15 | 12.7 |
| 47 | ELURU | KORADA SATISH | 7461924 | 2 | 203726.28 | 48.2 |
| 48 | ELURU | RAVANAM DURGA PRASAD | 7466044 | 3 | 558758.49 | 132.2 |
| 49 | ELURU | KOLUSU VENKATA SAI KRISHNA | 7473707 | 1 | 139293.98 | 31.6 |
| 50 | ELURU | BONDILI DEEKSHITHA SINGH | 7473792 | 1 | 1035974.1 | 229.5 |
| 51 | ELURU | PANDI NAGAMANI | 7474101 | 1 | 31140.04 | 7.3 |
| 52 | ELURU | CHODAVARAPU SRINIVASU | 7506624 | 1 | 893561.17 | 196.7 |
| 53 | ELURU | LINGAMPALLI KRANTHI KUMAR | 7522243 | 1 | 272004.17 | 61.5 |
| 54 | ELURU | CHINTHAPARTHI RAVI BABU | 7556847 | 3 | 1896082.97 | 416.5 |
| 55 | ELURU | RAVI SHANKAR KOMARTHI | 7565800 | 1 | 468858.68 | 121.6 |
| 56 | ELURU | BAYYARAPU RAJA RATNAM KUMAR | 7573127 | 1 | 62183.37 | 14.3 |
| 57 | ELURU | RAJULAPATI DURGABABU | 7576651 | 1 | 172036.38 | 40.7 |
| 58 | ELURU | GALLA RAJA KUMAR | 7581251 | 4 | 947156.46 | 211.7 |
| 59 | ELURU | SHAIK JAMEEL HUSSAIN | 7585458 | 1 | 249111.29 | 56 |
| 60 | ELURU | YERRAMELLI PUNITH KUMAR | 7608719 | 1 | 15534.24 | 3.5 |
| 61 | ELURU | MANIKONDA KANTHA RAO | 7622355 | 1 | 324900.77 | 73.1 |
| 62 | ELURU | KAKILETI TARAKA RAMA RAO | 7622538 | 1 | 36285.78 | 8.6 |
| 63 | ELURU | NELAPUDI VASAVI | 7626476 | 1 | 17527.76 | 4 |
| 64 | ELURU | KURAPATI RAMBABU | 7627775 | 1 | 62581.34 | 14.6 |
| 65 | ELURU | PINGALI MAHESH | 7641615 | 1 | 71967.57 | 17 |
| 66 | ELURU | CHUNCHALA RAMBABU | 7642183 | 2 | 89370.49 | 20.3 |
| 67 | ELURU | VELAGA NAGA PADMAJA | 7651524 | 1 | 1080941.39 | 255.8 |
| 68 | ELURU | ALLAM NAGA MALLESWARI | 7671406 | 1 | 11594.96 | 2.6 |
| 69 | ELURU | GANASALA DHANALAKSHMI | 7672684 | 1 | 220522.94 | 52.9 |
| 70 | ELURU | PATNALA SAI RAJESH | 7681396 | 1 | 41575.61 | 9.8 |
| 71 | ELURU | KOVVALI NAGARJUNA | 7685984 | 1 | 33903.45 | 8.1 |
| 72 | ELURU | DONEPUDI VARA KUMAR | 7688958 | 1 | 53660.96 | 12.1 |
| 73 | ELURU | SUGGISETTI NAGA SURYA SARIKA | 7690059 | 4 | 759661.7 | 170.8 |
| 74 | ELURU | KONDAPALLI GANGABABU | 7690424 | 1 | 91367.46 | 21 |
| 75 | ELURU | DAYYALA LAKSHMAN KUMAR | 7691232 | 3 | 260952.68 | 60.1 |
| 76 | ELURU | RAYAVARAPU KUSUMA KUMARI | 7691874 | 1 | 916473.77 | 206.4 |
| 77 | ELURU | TOORUBATLA DINESH | 7692992 | 1 | 49783.25 | 11.5 |
| 78 | ELURU | SAILA KOTESWARA RAO | 7693175 | 1 | 230761.05 | 52.1 |
| 79 | ELURU | CHEPENI VENKATESH | 7693681 | 2 | 733012.26 | 166.4 |
| 80 | ELURU | VELAMATI NAGENDRABHUPATHI | 7695883 | 2 | 378735.5 | 88.4 |
| 81 | ELURU | KOPPAKA PRASANNA KUMAR | 7696403 | 1 | 55129.71 | 12.4 |
| 82 | ELURU | MUNGARA DURGAPRASAD | 7696902 | 1 | 333770.64 | 74.9 |
| 83 | ELURU | ARUMBAKA ABRAHAM RAJESH | 7697843 | 1 | 1025500.28 | 241 |
| 84 | ELURU | RAJANI SURESH | 7699286 | 1 | 285363.38 | 63.2 |
| 85 | ELURU | JUTTIKA ESWAR PRADEEP KUMAR | 7700452 | 2 | 425832.56 | 94.1 |
| 86 | ELURU | ALLURI PADMA SRI | 7701415 | 1 | 976131.98 | 220 |
| 87 | ELURU | SHEIK SAMEER | 7702270 | 1 | 39598.72 | 9 |
| 88 | ELURU | KOPPAKA ARUNA BHAVANI | 7702356 | 1 | 145338.22 | 33 |
| 89 | ELURU | CHINTALAPUDI RANGAMMA | 7703311 | 1 | 71114.5 | 16.1 |
| 90 | ELURU | SRIKAKOLAPU VIJAYALAKSHMI | 7703982 | 1 | 388365.21 | 85.8 |
| 91 | ELURU | ALLAM NAGA MANOHAR | 7706465 | 1 | 92737.94 | 21 |
| 92 | ELURU | MADUPALLI MOHANA VENKATA SAI SITARAMANJANEYULU | 7706471 | 1 | 255735.4 | 58 |
| 93 | TADEPALLIGUDEM | GUNA NEETHIRAJU | 4318349 | 2 | 47549.1 | 10.4 |
| 94 | TADEPALLIGUDEM | JANAPAREDDY MAHESH | 7351550 | 3 | 352218.26 | 75.9 |
| 95 | TADEPALLIGUDEM | MARLAPUDI NAGARAJU | 7352647 | 1 | 152973.91 | 35 |
| 96 | TADEPALLIGUDEM | NETHALA RAJABABU BABU | 7355906 | 1 | 98676.42 | 21.5 |
| 97 | TADEPALLIGUDEM | YARRA GANGDHARA RAO | 7374420 | 1 | 505645.31 | 108.6 |
| 98 | TADEPALLIGUDEM | EDUPALLI KRISHNARAJU | 7378703 | 2 | 216665.25 | 46.7 |
| 99 | TADEPALLIGUDEM | PILLAMU MARY GLORIA | 7393471 | 1 | 834976.69 | 183.2 |
| 100 | TADEPALLIGUDEM | SIRIGINEEDI DANAYYA VARA PRASAD | 7399915 | 1 | 327451.39 | 70.4 |
| 101 | TADEPALLIGUDEM | MADDALA SAI SRINIVAS | 7409948 | 1 | 28442.91 | 6.5 |
| 102 | TADEPALLIGUDEM | VANDANAPU SURESH | 7413635 | 1 | 151172.84 | 33.2 |
| 103 | TADEPALLIGUDEM | GADI VARALAKSHMI | 7433709 | 1 | 159682.49 | 34.5 |
| 104 | TADEPALLIGUDEM | TALLURI SRINIVASARAO | 7438201 | 1 | 69312.5 | 15 |
| 105 | TADEPALLIGUDEM | MEKA ADINARAYANA | 7469592 | 1 | 33655.52 | 7.3 |
| 106 | TADEPALLIGUDEM | MADDALA SATISH | 7532550 | 1 | 98869.6 | 21.5 |
| 107 | TADEPALLIGUDEM | YARRAMSETTI AYYAPPASWAMY | 7552395 | 1 | 53970.19 | 13 |
| 108 | TADEPALLIGUDEM | PECHETTI HEMANTH SRINIVAS | 7555590 | 1 | 225151.77 | 49.5 |
| 109 | TADEPALLIGUDEM | GOBBILLA SIVA KUMAR | 7555654 | 1 | 615646.77 | 134 |
| 110 | TADEPALLIGUDEM | YARRAMSETTI MALLESWARARAO | 7576583 | 1 | 309654.66 | 70.6 |
| 111 | TADEPALLIGUDEM | PARIMI DHANALAKSHMI | 7580253 | 1 | 1439089.6 | 314.5 |
| 112 | TADEPALLIGUDEM | NUNNA VENKATA SRINIVAS | 7623522 | 1 | 20926.75 | 4.5 |
| 113 | TADEPALLIGUDEM | MADDIPATLA VENKATA RAMANI | 7653097 | 1 | 470510.03 | 101.5 |
| 114 | TADEPALLIGUDEM | MADDIPATI RAVI TEJA | 7660093 | 1 | 74820.67 | 16.1 |
| 115 | TADEPALLIGUDEM | DASAM VENKATA SRINIVAS | 7667013 | 1 | 37158.07 | 8 |
| 116 | TADEPALLIGUDEM | PAPOLU VENKATESWARARAO | 7677160 | 1 | 107773.84 | 23.2 |
| 117 | TADEPALLIGUDEM | DATHI DANA KRISHNA | 7678054 | 1 | 226128.67 | 48.6 |
| 118 | TADEPALLIGUDEM | YENNI KUMARA SWAMI | 7679626 | 1 | 134953.34 | 29 |
| 119 | TADEPALLIGUDEM | VAKACHARLA SAI RANJITH | 7682258 | 2 | 124080.92 | 26.9 |
| 120 | TADEPALLIGUDEM | VARNAKAVI ARUNA | 7683929 | 1 | 66452.18 | 15 |
| 121 | TADEPALLIGUDEM | NERUSU PENTAYYA | 7685684 | 1 | 354356.42 | 76.6 |
| 122 | TADEPALLIGUDEM | ELIBANDI KONDARAJU | 7687973 | 1 | 46349.3 | 10 |
| 123 | TADEPALLIGUDEM | MATLAGUNTA PRAVEEN KUMAR | 7690394 | 1 | 124468.58 | 27 |
| 124 | TADEPALLIGUDEM | BAYYA PRUDHVI KUMAR | 7693303 | 1 | 395250 | 85.8 |
| 125 | TADEPALLIGUDEM | AINAPARTHY SATYAVATHI | 7697133 | 1 | 161182.86 | 35.4 |
| 126 | TADEPALLIGUDEM | DULAM TATAJI | 7702125 | 1 | 171500.11 | 37 |
| 127 | TADEPALLIGUDEM | MOHAMMED IRFAN | 7705268 | 1 | 144236.67 | 31.4 |
| 128 | AKIVIDU | AMUDALAPALLI VEERA VENKATA SATYANARAYANA | 4595793 | 2 | 295679.8 | 63.8 |
| 129 | AKIVIDU | SAGIRAJU ANUSHA | 4608495 | 1 | 198926.47 | 43.1 |
| 130 | AKIVIDU | NUKALA SATYAVATHI | 4612988 | 1 | 94444.25 | 20.5 |
| 131 | AKIVIDU | GANTAA VENKATA NAGA SIVAPRASAD | 7358539 | 1 | 14850.18 | 3.2 |
| 132 | AKIVIDU | BANDARU SRINUVASU | 7359653 | 1 | 525656.22 | 119.7 |
| 133 | AKIVIDU | NANGEDDI SAI TEJA | 7401150 | 1 | 109976.72 | 24 |
| 134 | AKIVIDU | KOPPULA SRINIVAS | 7409570 | 1 | 25175.69 | 5.4 |
| 135 | AKIVIDU | MUDDE SUNIL KUMAR | 7410486 | 3 | 287709.06 | 62.7 |
| 136 | AKIVIDU | MALLULA KIRAN | 7430432 | 1 | 274932.63 | 59.3 |
| 137 | AKIVIDU | AAKULA CHENGALARAO | 7431500 | 3 | 414098.37 | 89.3 |
| 138 | AKIVIDU | KOTIKALAPUDI VENUGOPALA KRISHNA | 7435010 | 1 | 256648.02 | 55.3 |
| 139 | AKIVIDU | SARIVIGOPPA VENKATA SURESH | 7436989 | 1 | 483190.32 | 105.1 |
| 140 | AKIVIDU | MUSINANI VENKATA PEDDI SANNIBABU | 7442314 | 1 | 169784.09 | 37 |
| 141 | AKIVIDU | MOTUPALLI SATISH | 7453643 | 1 | 46024.42 | 10 |
| 142 | AKIVIDU | YALAMANCHILI RAJESH | 7513090 | 1 | 283773.72 | 61.3 |
| 143 | AKIVIDU | KOLUKULURI SATHISH | 7520101 | 1 | 20995.62 | 4.5 |
| 144 | AKIVIDU | BAIRI SIVA SATYANARAYANA RAO | 7543719 | 1 | 116537.47 | 25.3 |
| 145 | AKIVIDU | KUSUMA SRINU | 7545977 | 1 | 258261.59 | 55.8 |
| 146 | AKIVIDU | NANDYALA BHOGESWARA RAO | 7576528 | 1 | 216062.58 | 47 |
| 147 | AKIVIDU | KESIREDDY DHANA RAJU | 7579583 | 1 | 394357.1 | 85.3 |
| 148 | AKIVIDU | KAMATHAM BHASKARA RAO | 7614394 | 1 | 66828.54 | 14.5 |
| 149 | AKIVIDU | KUSULAPATI KANTAMMA | 7648577 | 1 | 61191.12 | 13.3 |
| 150 | AKIVIDU | TIRUMAREDDI JAGADEESH | 7689517 | 2 | 271695.95 | 58.7 |
| 151 | AKIVIDU | JAKKAMPUDI SATYA SAI SIVA TEJA | 7691080 | 1 | 575455.43 | 125.3 |
| 152 | TANUKU | GUDURI NAGENDRA | 7483857 | 1 | 60673.02 | 13 |
| 153 | TANUKU | TAPPETLA RAMESH KUMAR | 7494130 | 2 | 355771.76 | 77.3 |
| 154 | TANUKU | JALLI KUMARI | 7514851 | 1 | 89113.25 | 19.2 |
| 155 | TANUKU | GOLTHI HEMALAKSHMI | 7515008 | 1 | 113843.91 | 24.5 |
| 156 | TANUKU | UNDRAJAVARAPU RAVINDRA NATH MURTHY | 7533067 | 1 | 138800.14 | 30 |
| 157 | TANUKU | PECHETTI DURGA BHAVANI | 7536498 | 1 | 113668.6 | 24.5 |
| 158 | TANUKU | ALLA KAMALA | 7542923 | 2 | 245964.29 | 53 |
| 159 | TANUKU | MEDITHE DHANALAKSHMI | 7548301 | 1 | 133949.89 | 29.9 |
| 160 | TANUKU | PATHIVADA BALA KRISHNA | 7552978 | 1 | 272971.85 | 58.8 |
| 161 | TANUKU | AKKINENI SRINIVASARAO | 7556197 | 2 | 351716.4 | 76.1 |
| 162 | TANUKU | PENUMALA RAJESH KUMAR | 7567632 | 1 | 164102.29 | 35.5 |
| 163 | TANUKU | BONTHA MERCY | 7581614 | 1 | 16297.1 | 3.5 |
| 164 | TANUKU | CHEBROLU SRINIVASA RAO | 7585215 | 1 | 102373 | 22.3 |
| 165 | TANUKU | KHANDAPU HARI KRISHNA | 7594718 | 1 | 364606.27 | 79 |
| 166 | TANUKU | YAMAVARAPU PRASAD | 7601962 | 1 | 71261.02 | 15.5 |
| 167 | TANUKU | MUPPIDI RAJENDRA BABU | 7620732 | 1 | 36150.9 | 7.8 |
| 168 | TANUKU | BANGARU YUGANDHAR | 7631849 | 1 | 94706.55 | 20.5 |
| 169 | TANUKU | HOTHA VENKATA SURYA SUBRAHMANYAM | 7643566 | 1 | 61115.37 | 13.1 |
| 170 | TANUKU | DIRSUMALLI SIREESHA | 7659638 | 1 | 225487.14 | 49.3 |
| 171 | TANUKU | YEDLAPALLI RAMBABU | 7672797 | 1 | 43126.87 | 9.3 |
| 172 | TANUKU | ELUBUDI MANGA | 7679976 | 1 | 227934.26 | 49 |
| 173 | TANUKU | PEETANI MURALI KRISHNA | 7685051 | 1 | 120590.49 | 26 |
| 174 | TANUKU | NEELAPU RAMAKRISHNA | 7686023 | 1 | 109766.32 | 23.9 |
| 175 | TANUKU | LAKKOJU SAI DHANA CHANDRASEKHAR | 7690625 | 1 | 238689.84 | 51.8 |
| 176 | TANUKU | SUVVALA APPARAO | 7692177 | 1 | 376595.67 | 81.9 |
| 177 | TANUKU | TUMPUDI ANIL KUMAR | 7693490 | 1 | 93619.95 | 20.3 |
| 178 | TANUKU | KAKARLA CHANDRASEKHAR | 7694778 | 2 | 478348.15 | 104.1 |
| 179 | TANUKU | MUTYALA ASEERVAD | 7701123 | 1 | 40943.1 | 8.8 |
| 180 | TANUKU | GANDHAM TRIMURTHULU | 7703435 | 1 | 421326.51 | 91.1 |
| 181 | TANUKU | RAYUDU DHANA PRASAD | 7703497 | 1 | 46410.28 | 10 |
| 182 | TANUKU | KARUTURI VENKATA SUBBARAO | 7704582 | 1 | 522321.68 | 113 |
| 183 | TANUKU | KONDEPUDI VIJAY KUMAR | 7704948 | 1 | 37128.95 | 8 |
| 184 | DEVARAPALLI | KETA DURGA PRASAD | 4501453 | 1 | 236827.13 | 51 |
| 185 | DEVARAPALLI | JAGAPATHI NAGENDRA | 7533490 | 1 | 31039.51 | 6.7 |
| 186 | DEVARAPALLI | DUGGINA SATYAVATHI | 7543339 | 1 | 34314.09 | 7.5 |
| 187 | DEVARAPALLI | VIRAVALLI SRAVANI | 7552718 | 1 | 188268.88 | 42.5 |
| 188 | DEVARAPALLI | GOGU RAVIKUMAR | 7569116 | 2 | 192779.34 | 46.6 |
| 189 | DEVARAPALLI | KOTHINTI PRABHAKARARAO | 7571788 | 1 | 571230.63 | 124 |
| 190 | DEVARAPALLI | KODAMANCHILI RAMU | 7579196 | 1 | 217141.55 | 49 |
| 191 | DEVARAPALLI | GUNDUMENU MAHESH | 7579834 | 1 | 71102.22 | 15.5 |
| 192 | DEVARAPALLI | PARIMI SAI KUMAR CHOWDARY | 7588359 | 1 | 58295.86 | 12.6 |
| 193 | DEVARAPALLI | BIMUDU SATYA DURGAPRASAD | 7589649 | 1 | 248241.66 | 54 |
| 194 | DEVARAPALLI | KATRU NARENDRANADH | 7595937 | 1 | 35590.26 | 7.7 |
| 195 | DEVARAPALLI | MANUBOLU DAVID RAJU | 7602026 | 1 | 535620.83 | 117 |
| 196 | DEVARAPALLI | GOTETI NAGENDRABABU | 7612143 | 1 | 120290.13 | 26 |
| 197 | DEVARAPALLI | RAMA KRISHNA CHAPPIDI | 7618520 | 4 | 357218.87 | 77.55 |
| 198 | DEVARAPALLI | GELLA AJAY | 7620995 | 1 | 123755.59 | 26.9 |
| 199 | DEVARAPALLI | KADIMI SIRISHA | 7656624 | 1 | 28787.1 | 6.5 |
| 200 | DEVARAPALLI | BUDUPULA RAJU | 7678252 | 1 | 46630.12 | 10 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

**Authorised Officer**
**CSB Bank**

West Godavari | 12 November 2023

నామినేషన్ల దాఖలు ప్రక్రియ ఈనెల 3వ తేదీ నుంచి ప్రారంభం కాగా,10వ తేదీన ముగిసింది. ఈనెల 13న నామినేషన్ల పత్రాల పరిశీలన చేపట్టనుండగా ఈనెల 15వరకు ఉప సంహరణకు గడువు విధించారు. నామినేషన్ల పరిశీలన,నామినేషన్ల ఉపసంహరణ,తర్వాత అభ్యర్థులు ఎంతమంది బరిలో ఉన్నారో తేల నుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 119నియోజకవర్గాలకు 94 రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులుకలిపి2,644 నామినేషన్లు దాఖలుచేశారు. బిఆర్ఎస్ తరపునముఖ్యమంత్రి కెసిఆర్ 42 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారాలు పూర్తి చేశారు. బహిరంగ సభలన్నింటిలోనూ పాల్గొన్నారు. దీపావళిపండుగ తర్వాత రెండో విడత ప్రచారానికి షెడ్యూల్ కూడా విడుదల చేశారు. ఇందులో మరో 42 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం చేయనున్నారు. అదీగాక బిఆర్ఎస్ అభ్యర్థుల మద్దతుగా మంత్రులు కెటిఆర్,హరీశ్‌రావు చెరొక50 స్థానాల్లో ప్రచారంచేశారు. ఇదిలావుండగా, కాంగ్రెస్ కూడా ప్రచారహోరు చేపట్టింది. రాష్ట్రంలో సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ,రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ ఎన్నికలప్రచారం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలప్రచారాలు ఉండటంతోకాంగ్రెస్ అగ్రనేతలు అక్కడికి వెళ్లి వస్తున్నారు. 15వ తేదీనుంచి 28వరకు కాంగ్రెస్‌అగ్రనేతలు రాష్ట్రంలోనే మకాంవేయనున్నారు. బిజెపి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంచేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా రంగంలోకి దిగారు. తాజాగా హైదరాబాద్‌లో బిజెపి బీసీ ఆత్మగౌరవ సభకు హాజరై బిజెపి అధికారంలోకి వస్తే బీసీని సిఎం చేస్తామని హామీఇచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ శనివారంనాడు పరేడ్‌గ్రౌండ్స్‌లో మాదిగల ఉపకులాల విశ్వరూపబహిరంగసభకు హాజరైప్రసంగించారు. ఎస్సీలలో ఏబీసీడి వర్గీకరణకుమద్దతు పలికారు. ఇదే సమయంలో కేంద్రహోమ్ మంత్రి అమిత్‌షా, బిజెపిజాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా, పలువురు కేంద్రమంత్రులు,పలురాష్ట్రాల ముఖ్యమంత్రులుతెలంగాణ రాష్ట్రానికివచ్చి బిజెపిఅభ్యర్థులకుమద్దతుగా ఎన్నికలప్రచారం చేస్తున్నారు.

# జోరందుకున్న ఎన్నికల ప్రచార హోరు

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్‌కు మరో 18రోజులే గడువు ఉంది. కీలకమైన నామినేషన్ల దాఖలు ఘట్టం ముగియడంతో ఎన్నికల ప్రచారహోరు మరింత జోరందుకోనుంది. ఏకాదశి సందర్భంగా గురువారం ప్రధాన పార్టీలకు చెందిన చాలామంది అభ్యర్థులు (1133 మంది) నామినేషన్ వేయగా మిగిలిన వారందరూ చివరిరోజు భారీగా (శుక్రవారం ఒక్కరోజే 2327మంది) నామినేషన్ పత్రాలు దాఖలుచేశారు. మొత్తం ఇప్పటివరకు 4355 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో ఉద్దండులైన వారు నామినేషన్లు వేయకపోవడం ఈసారి ఎన్నికల్లో చెప్పుకోదగ్గ విశేషం. మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత కె.జానారెడ్డి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ,మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, గీతారెడ్డి, నాగం జనార్ధనరెడ్డి,చిన్నారెడ్డి,మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఎన్నికల బరి నుంచి స్వచ్ఛందంగా తప్పుకున్నారు. ఈసారి ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల అధ్యక్షులు, సారథులు పోటీ చేస్తున్న స్థానాలివే...బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తన సొంత నియోజకవర్గమైన గజ్వేల్‌తోపాటు కామారెడ్డి నుంచి టీపీసీసీ చీఫ్ ఎ. రేవంత్ రెడ్డి కొడంగల్‌తో పాటు కామారెడ్డిలో కేసీఆర్‌ను ఢీకొంటున్నారు. బీఎస్పీచీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సిర్పూర్ నుంచి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచి, సిపిఎం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాలేరు నుంచి బరిలో ఉండగా, బీజేపీ సీనియర్ నేత ఈటల రాజేందర్ కేసీఆర్ పోటీలో ఉన్న గజ్వేల్‌తో పాటు హుజూరాబాద్ నుంచి రంగంలో ఉన్నారు. కాంగ్రెస్,బిజెపి, బిఎస్పీ పార్టీలలో చివరి వరకు బీఫాంల విషయంలో స్పష్టత లేక కార్యకర్తలు,నేతల్లో గందరగోళం నెలకొంది. నామినేషన్ల చివరిరోజు చిత్రవిచిత్రాలు జరిగాయి. టికెట్లు ప్రకటించిన పలువురు అభ్యర్థులకు బి ఫామ్‌లు దక్కలేదు. టిక్కెట్లు దక్కినప్పటికి మరికొందరు అభ్యర్థులు బరిలో నుంచి తప్పుకున్నారు. సొంతపార్టీ టిక్కెట్టు దక్కని వారు అప్పటికప్పుడు ఇతర పార్టీల నుంచి బి ఫామ్‌లు తీసుకొని పోటీలో నిలబడటం ఇంకోవిశేషం. టిక్కెట్లు దక్కుతాయనే భరోసా ఉన్నప్పటికీ రాకపోవడంతో పలువురు అభ్యర్థులు కంటతడి పెట్టారు. కాంగ్రెస్ సీనియర్ నేతపార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు జి.చిన్నారెడ్డికి టికెట్ ప్రకటించి తూడి మేఘారెడ్డికి బీ ఫాం అందజేశారు. అలాగే, వనపర్తి బీజేపీ టికెట్ ఆర్టీసీ నేత అశ్వత్థామ రెడ్డికి ప్రకటించారు. కానీ చివరి క్షణంలో ఆయనను తప్పించి అనుగ్నారెడ్డికి ఇచ్చారు. అలంపూర్ బీజేపీ టికెట్‌ను తొలుత మేరమ్మకు ప్రకటించి ఆ తరువాత రాజగోపాల్‌కు బీ ఫాం ఇచ్చారు. బెల్లంపల్లి టికెట్‌ను మాజీఎమ్మెల్యే శ్రీదేవికి కేటాయించారు. బీజేపీ అధిష్టానం మనసు మార్చు



కుని కొయ్యల ఏమాజీకి బీఫాం ఇచ్చారు. తర్వాత ఆ వెంటనే మళ్లీ శ్రీదేవినే పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. వేములవాడ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా తొలుత ఈటల రాజేందర్ వర్గానికి చెందిన తులఉమను ప్రకటించారు. కానీ,నామినేషన్ల దాఖలుకు చివరి రోజయిన మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు తనయుడు వికాస్ రావుకు బీఫాం అందించి ఖంగు తినిపించారు. అదే విధంగా సూర్యాపేట కాంగ్రెస్ టికెట్ దక్కుతుందని పటేల్ రమేశ్‌రెడ్డి ఆశించారు. కానీ, అధిష్టానం మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి కేటాయించడంతో రమేశ్‌రెడ్డితో పాటుమొత్తం కుటుంబ సభ్యులు కూడా బోరున విలపించింది. పటాన్‌చెరు కాంగ్రెస్ టికెట్‌ను నీలం మధుకు ప్రకటించారు. కానీ, అక్కడ బీ ఫాం మాత్రం కాట శ్రీనివాసగౌడ్‌కు ఇచ్చారు. దీంతో నీలం మధు అప్పటికప్పుడు బీఎస్పీలో చేరి నామినేషన్ వేయడం విశేషం. మరోవైపు ఇందుకు భిన్నంగా టికెట్లు దక్కించుకుని స్వచ్ఛందంగా ఇతర నేతలకు బీ ఫాంలు ఇప్పించి సంచలనం సృష్టించారు. కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎంపీసురేశ్‌షెట్కార్‌కు నారాయణ్‌ఖేడ్ టికెట్ ప్రకటించగా, ఆయన మాత్రం తనకు టికెట్ వద్దు బాబోయ్ అంటూ మరోనేత పట్లోళ్ల సంజీవరెడ్డికి బీఫాం ఇప్పించి త్యాగంచేశారు. అదేవిధంగా ఇంకో త్యాగధనుడు కూడా ఉన్నారు. చాంద్రాయణగుట్ట బీజేపీ టికెట్ ఊరడి సత్యనారాయణకు ఇవ్వగా పలుకారణాలవల్ల ఆయన తప్పుకుని కె.మహేందర్‌కు టికెట్ ఇప్పించారు. సంగారెడ్డి టికెట్‌ను ముందుగా బీజేపీ నుంచి రాజేశ్వర్ దేశ్‌పాండేకు ప్రకటించారు. కానీ, బీ ఫాం మాత్రం పులిమామిడి రాజుకు కేటాయించారు. తనకు సీటు ఇచ్చి బీఫాం ఇవ్వకపోవడంతో పార్టీ అధిష్టానంపై దేశ్‌పాండే ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఫోన్ చేసి కన్నీరు పెట్టుకున్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కొడంగల్‌తోపాటు కామారెడ్డిలో పోటీ చేస్తున్నారు. ఈ మేరకు కామారెడ్డిలో నామినేషన్ల ఆఖరు రోజు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, పార్టీ నేతలతో కలిసి విఆర్వో కార్యాలయానికి వెళ్లి నామినేషన్‌పత్రాలు అందజేశారు. పిసిసి అధ్యక్షుడి నామినేషన్ సందర్భంగా కామారెడ్డిలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీర్యాలీ నిర్వహించారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నామినేషన్ వేశారు. ఎంపీ నామా నాగేశ్వరరావుతో కలిసి విఆర్వో కార్యాలయానికి వెళ్లి నామినేషన్ పత్రాలు సమర్పించారు. మెదక్‌జిల్లా నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. నర్సాపూర్‌లో రోడ్‌షోలో పాల్గొన్న మంత్రి అభివృద్ధి కొనసాగాలంటే కారుకు ఓటేయాలని కోరారు. యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న గొంగిడి సునీత... ఆలేరులో బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దాస్యం వినయ్‌భాస్కర్... వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా నామపత్రాలు దాఖలు చేశారు. గద్వాలలో బిఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి,కాంగ్రెస్ అభ్యర్థి సరిత నామినేషన్లు వేశారు. రంగారెడ్డిజిల్లా మహేశ్వరం అభ్యర్థి మంత్రిసబితాఇంద్రారెడ్డి నామినేషన్ సందర్భంగా భారీర్యాలీ నిర్వహించారు. ఖర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన సబిత,తీగల కృష్ణారెడ్డితో కలిసి ర్యాలీగా వెళ్లారు. ఈ క్రమంలో ట్రాఫిక్‌లో చిక్కుకున్న మంత్రిప్రచారరథం దిగి వాహనాలను మళ్లించారు. నామినేషన్ గడువు ముగుస్తుండటంతో ఆమె వ్యక్తిగత సిబ్బంది దాఖలుచేశారు. సూర్యాపేటజిల్లా హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్‌నేతఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా మందుల సామేలు,కామారెడ్డి జిల్లా బాన్సువాడలో కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి నామినేషన్ వేశారు. నల్లగొండ జిల్లా చండూరులో మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థికోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నామినేషన్‌వేశారు. సనత్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థికోట నీలిమ నామినేషన్ సందర్భంగా మోండా మార్కెట్‌నుంచి సికింద్రాబాద్ మున్సిపల్ కార్యాలయంవరకు కాంగ్రెస్‌శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. కొత్తగూడెం కాంగ్రెస్ టికెట్ దక్కకపోవటంతో ఆ పార్టీనేత జలగం వెంకట్‌రావుఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్‌నుంచి నామినేషన్ వేస్తున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి నామినేషన్ సందర్భంగా పట్టణంలో ఆపార్టీ కార్యకర్తలు భారీర్యాలీ నిర్వహించారు. శుక్రవారంనాడు బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ సిఎం కెసిఆర్ ఉదయంగజ్వేల్‌లో, మధ్యాహ్నం కామారెడ్డిలో నామినేషన్లు దాఖలు చేశారు. గజ్వేల్‌లో రెండుసెట్ల నామినేషన్లనుఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. కామారెడ్డిలో ఆర్డీవో కార్యాలయంలో కెసిఆర్ నామినేషన్ వేశారు. గురువారం ఉదయం సిరిసిల్లా జిల్లాకువ వెళ్లి సిరిసిల్ల అభ్యర్థిగా రాష్ట్రమంత్రి కెటిఆర్ నామినేషన్ దాఖలు చేశారు. సనత్‌నగర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జిహెచ్ఎంసీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఎల్బీనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి జీహెచ్ఎంసీ ఈస్ట్‌జోన్ కార్యాలయంలో నామినేషన్ దాఖలుచేశారు. సిద్ధిపేట బిఆర్ఎస్ అభ్యర్థిమంత్రి హరీశ్‌రావు నామినేషన్‌వేశారు. విద్యుత్‌శాఖ మంత్రిజగదీశ్‌రెడ్డిసూర్యాపేటలో నామినేషన్ వేశారు. నిర్మల్‌లో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నామినేషన్‌వేశారు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో దుబ్బాక కత్తిపోటుకుగురై ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ వేశారు. మహబూబ్‌నగర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. మరోవైపు మంత్రి హరీశ్‌రావు సిద్ధిపేటలో నామినేషన్ దాఖలు చేశారు. ●

# సీట్ల కీచులాట!

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికలలో గెలుపు–ఓటమి సహజమే అయినా కొన్ని గెలుపులు, కొన్ని ఓటములు కొత్త వివాదాలను సృష్టిస్తుంటాయి. ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ అనే తూకం వేయడంలో ఈ వివాదాలే ప్రధానపాత్ర పోషిస్తుంటాయి. మహారాష్ట్రలో గతవారం జరిగిన గ్రామపంచాయతి ఎన్నికలను చూస్తే అదే అభిప్రాయం కలుగుతుంది. ఎవరు గెలిచారు, ఎవరు ఓడారు అనేది పక్కన పెట్టి ఎవరికెన్ని సీట్లు వచ్చాయనే విషయంపై అక్కడ తగాదా నడుస్తోంది. అధికారులు చెప్పే మాటలను కూడా పట్టించుకోకుండా ఆయా పార్టీలు సవాళ్లు విసురుకోవడం ఆశ్చర్యం కలిగించే అంశం. సాధారణంగా ఏ పార్టీ బలం ఎంత? అని ప్రశ్నించుకున్నప్పుడు ఆ పార్టీలకు వచ్చిన సీట్లనే ప్రమాణంగా తీసుకొంటారు. ఓట్ల శాతం కంటె సీట్ల సంఖ్యకే ప్రాధాన్యమిస్తారు. ఒక్కొక్కసారి ఓట్ల శాతం అధికంగా కనిపించినా సీట్లు తక్కువగా వస్తాయి. ఓట్లశాతం తక్కువగా ఉన్నా సీట్లు అధికంగా రావడం కూడా ఒక్కొక్కసారి కనిపిస్తుంది. కానీ రెండుపార్టీలు ఒకే విధంగా ఒకే రకమైన ఓట్లు, సీట్లు పేర్కొనడంతో మహారాష్ట్రలో ఇప్పుడదో వివాదంగా మారింది. గతవారం జరిగిన గ్రామపంచాయతి ఎన్నికలలో బిజెపి నాయకత్వంలోని 'మహా యుతి కూటమి' కాంగ్రెస్ నాయకత్వంలోని 'మహావికాస్ అఘడి' (ఎంవిఎ) ప్రధానంగా తలపడ్డాయి. మొత్తం 2359 గ్రామపంచాయతి సీట్లలో ఎంవైఎకు 1,138 రాగా, ఎంవిఎకు 1,312 సీట్లు వచ్చినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అంటే మహా యుతికూటమి కంటె ఎంవిఎకు 174 సీట్లు ఎక్కువగా వచ్చాయన్న మాట. ఈ లెక్కల ప్రకారం కాంగ్రెస్ నాయకత్వంలోని ఎంవైఎదే మెజారిటీ అని చెప్పాలి. కానీ ఎక్కువ స్థానాలు లభించిన పార్టీగా కాంగ్రెస్ కంటె బిజెపి ముందు ఉండడంతో విజయం తమదే అని ఆ కూటమి ప్రకటించుకొంటోంది. బిజెపికి 743 సీట్లు రాగా కాంగ్రెస్‌కు 721 మాత్రమే వచ్చాయి. అయితే కూటమిగా కాంగ్రెస్ నాయకత్వంలోని ఎంవిఎకు వచ్చిన సీట్లే ఎక్కువ. దానితో ఇదొక కొత్త వివాదంగా మారింది. ముఖ్యమంత్రి షిండే నాయకత్వంలోని మహా యుతి కూటమిలో బిజెపి, శివసేన (షిండే వర్గం), ఎన్‌సిపి (అజిత్ పవార్‌వర్గం), శివసేన (యు బిటి) ప్రధానంగా ఉన్నాయి. షిండే నాయకత్వంలోని కూటమిలో బిజెపికి 743 సీట్లు రాగా, శివసేనకు 240 సీట్లు, అజిత్ ఎన్‌సిపికి 371 సీట్లు లభించాయి. కానీ బిజెపి గ్రూపు కాంగ్రెస్ గ్రూపులోని వివిధ పార్టీలకు చాలా తక్కువగా ఓట్లు వచ్చాయని చెబుతోంది. ప్రభుత్వం వారి చేతుల్లో ఉండడంతో వారు



ఏక్‌నాథ్ షిండే


చెప్పిందే ఫైనల్‌గా భావించాలని కూడా ఆ నాయకులు భావించడం గమనించవలసిన అంశం. వారి లెక్కల ప్రకారం శివసేనకు 102 సీట్లు, కాంగ్రెస్‌కు 167 సీట్లు, పవార్ ఎన్‌సిపికి 178 సీట్లు మాత్రమే వచ్చినట్లు తెలుస్తోంది. కానీ ఈ లెక్కలను కాంగ్రెస్ పూర్తిగా తిరస్కరిస్తోంది. ఈ ఎన్నికల ఫలితాలు చూస్తుంటే రెండు కూటములు కూడా తమకే ఆధిక్యమని ఎవరికి తోచినట్లు వారు ప్రకటించడం కనిపిస్తుంది. 15 నెలల క్రితం ఉద్ధవ్‌థాకరే నాయకత్వంలోని శివసేన–కాంగ్రెస్ కూటమి ప్రభుత్వాన్ని రెండుగా చీల్చినప్పుడు కొందరు ప్రాబల్యంగల ఎమ్మెల్యేలు షిండే వైపు రావడంతో థాకరే నాయకత్వంలోని శివసేన ఆ మేరకు బలహీనపడిందనే చెప్పాలి. ఆ చీలిక తర్వాత జరిగిన స్థానిక ఎన్నికలు ఇవే కావడంతో రెండు గ్రూపులు కూడా తమ సర్వశక్తులు సమీకరించి ఎన్నికల్లో తలపడ్డాయి. షిండే గ్రూపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలనే డిమాండ్ కూడా ఎక్కువే ఉంది. ఆ విషయం సుప్రీం కోర్టుకు ఎక్కింది కూడా. దీనిపై సుప్రీంకోర్టు స్పీకర్ నిర్ణయానికి వదిలివేస్తూ, త్వరగా తగిన నిర్ణయం తీసుకోవాలంటూ సూచన చేసింది. కానీ స్పీకర్ ఇంత వరకు నిర్ణయం తీసుకొనకపోవడంతో అది కూడా వివాదంగా మారింది. ఏ క్షణంలోనైనా స్పీకర్ నిర్ణయం తీసుకొని షిండే గ్రూపు ఎమ్మెల్యేలపై వేటు వేస్తే ప్రభుత్వం పడిపోవడం ఖాయం. ఆ ప్రమాదం లేకుండా ఉండేందుకే అజిత్‌పవార్ నాయకత్వంలోని ఎన్‌సిపి గ్రూపును బిజెపి ఆకర్షించినట్లుగా కనిపిస్తుంది. అజిత్ గ్రూపు ఎంవైఎ కూటమిలోకి వచ్చినా గ్రామపంచాయతి ఎన్నికల్లో తగిన ప్రభావం చూపలేకపోయింది. కానీ ముఖ్యమంత్రి నాయకత్వంలోని శివసేన గ్రూపునకు కేవలం 102 సీట్లు మాత్రమే వచ్చాయి. కానీ అజిత్ శివసేనకు 371 సీట్లు రావడంతో తమ ఆధిక్యతను ఆ గ్రూపు బాహాటంగానే ప్రదర్శిస్తోంది. షిండే గ్రూపుపై అనర్హతవేటు పడితే అజిత్ శివసేన ఆ స్థానంలోకి రావచ్చని భావిస్తున్నారు. బిజెపి తర్వాత అజిత్ ఎన్‌సిపికే ఎక్కువ సీట్లు లభించినందున ముఖ్యమంత్రి అవకాశం కూడా ఆయనకే రావచ్చని తెలుస్తోంది. ఈ గ్రామపంచాయతి ఎన్నికలతో ఏ పార్టీ బలం ఏమిటో అందరికి అర్థమైంది గనుక త్వరలోనే పెను రాజకీయ మార్పులు సంభవించవచ్చని కూడా పరిశీలకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ ఎలాంటి ప్రచారం చేసినా ఆధిక్యత తమదేననీ, పంచాయతి ఎన్నికలలో వచ్చిన ఫలితాలే త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కనిపిస్తాయనీ బిజెపి నేతలు అంటున్నారు. బిజెపి తప్పుడు లెక్కలు ప్రచారం చేస్తూ ప్రజలను మోసగిస్తున్నదనీ, ఆధిక్యత తమదేననీ పిసిసి చీఫ్ నానాపటోల్ చెబుతున్నారు. ఫలితాలు వివాదాస్పదమైతే ప్రజలు సందిగ్ధానికి గురవుతారు గనుక, ఎన్నికల అధికారులు తక్షణమే స్పందించి అసలు గణాంకాలు వెల్లడి చేయవలసి ఉంది. ఎంవిఎ, ఎంవైఎ మధ్య ఉన్నపోరు అందరికి తెలిసినదే అయినా, ఈ విధమైన తగాదా మాత్రం అభిలషణీయం కాదని గ్రహించాలి. ●

# కొంత ఊరట!

ఇజ్రాయెల్

**గన్ని మోహన్**

పశ్చిమాసియాలో హమాస్–ఇజ్రాయెల్ మధ్య సాగుతున్న పోరు ప్రాంతీయ యుద్ధంగా పరిణమించకుండా ఆపలేమా? అమెరికాసహా పలు అగ్రరాజ్యాలు ప్రస్తుతం అహరహం ఈఅంశం మీదనే దృష్టిని కేంద్రీకరించాయి. అయితే ఈ యుద్ధాన్ని ఆపగలిగిన 'కీ' ఇప్పుడు హమాస్ వద్ద లేదు. నెతన్యాహు వద్దనే ఉంది. ఇప్పుడు వెనక్కి తగ్గితే, తమ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనే ఒక్క ఆలోచనతోనే ఆయన ఈ యుద్ధాన్ని కొనసాగిస్తున్నట్లుగా కనిపిస్తుంది. నెల రోజుల క్రితం గాజామిలిటెంట్ల 'హమాస్' యుద్ధాన్ని ప్రారంభించిన నాటిపరిస్థితి వేరు, ఇప్పటి తీవ్రరూపం దాల్చిన పరిస్థితి వేరు. హమాస్, ఇజ్రాయెల్ దళాలు పోరును తీవ్రం చేసిన సమయంలోనే అంటే మూడు వారాల కిందట అగ్రరాజ్యాలు పూనుకొనిమధ్యవర్తిత్వం వహించి ఉంటే ఇంతటి హింసాత్మక పరిస్థితులు ఏర్పడి ఉండేవికాదేమో అనిపిస్తుంది. అమెరికా, బ్రిటన్ చైనా, రష్యా తొలుత చోద్యం చూశాయి. తర్వాత రెండు వైపులా ఎగదోశాయి. ఇప్పుడు విచారించి ప్రయోజనం లేదని తెలియడంతో నష్టనివారణ చర్యల ఆలోచిస్తున్నాయి. అయితే ఇప్పటికైనా మించిపోయింది లేదనే చెప్పాలి. జరగవలసిన అపారనష్టం జరిగిపోయింది. ఉభయ ప్రాంతాల్లోను ఎక్కడ చూసినా రక్తపుటేరులే, శిథిల భవనాలే. అందుకే కాబోలు! అమెరికా గతవారం కాస్తముందుకువచ్చి రోజుకు నాలుగు గంటలపాటు కాల్పుల విరమణ పాటించేలా ఇజ్రాయెల్‌ను ఒప్పించింది. వైట్‌హైస్ ప్రతినిధి జాన్‌కిర్బి ఒకప్రకటన చేస్తూ రోజూ కొద్దిసేపు కాల్పులకు విరామం ఇవ్వడానికి నెతన్యాహు అంగీకరించారనీ,ఇది ఒక శుభసూచకమనీ అనడం గాజాప్రాంతీయులకు ఊరట కలిగించిందనే చెప్పాలి. అయితే ఈ ఒప్పందం అమలు జరుగుతుందా? అన్నది సందేహమే. ఎందుకంటే కిర్బి ఆ ప్రకటన చేసిన కొద్ది గంటలలోనే నెతన్యాహు ప్రతినిధి మరో ప్రకటన చేస్తూ తమసైన్యం నియంత్రణ పాటించాలంటే హమాస్ మిలిటెంట్లు ముందుగా బందీలందరిని విడుదల చేయాలని షరతు విధించారు. దీనిపై హమాస్ ప్రతిస్పందిస్తూ ఇజ్రాయెల్ వద్ద ఉన్న తమ బందీలను ముందుగా విడుదల చేయాలంటూ షరతు పెట్టారు. ఇప్పుడు విషయం బందీలవైపు వెళ్ల, కాల్పుల విరమణ పక్కకుమళ్లింది. ఈ పరిస్థితిలో పశ్చిమాసియాలో శాంతిగంటలు మోగుతాయా?అనే సందేహం కలుగుతోంది. ఉత్తర గాజాప్రాంతాన్ని ఇజ్రాయెల్ దళాలు ఇప్పటికే తమఅధీనంలోకి తీసుకొనడంతో,అక్కడఇంకా బతికి ఉన్నపౌరులు దక్షిణ గాజావైపు తరలిపోతున్నారు. నిజానికి అక్కడ కూడా సురక్షిత పరిస్థితి ఏమీ లేదు. ఉత్తరగాజాలో 80శాతం ఇళ్లు బాంబుదాడుల్లో



బెంజిమెన్ నెతన్యాహు

నేలమట్టమైతే, దక్షిణ గాజాలో 45శాతం దాకా ధ్వంసమయ్యాయి. ఐక్యరాజ్యసమితి హ్యూమానిటేరియన్ కార్యాలయం ఉత్తర గాజాను 'భూమిపై నరకం'గా అభివర్ణించిందంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉన్నదో అర్థమవుతుంది. 'విరామం' ఇచ్చిన సమయంలో పౌరులు దక్షిణ ప్రాంతానికి తరలిపోవచ్చనీ, బాంబుదాడులు ఆ సమయంలోజరగవనీ ఇజ్రాయెల్ అధికారులు ప్రకటించినప్పటికీ, అది సక్రమంగా అమలు జరగడం లేదనే యుఎన్ అధికారులు పేర్కొంటున్నారు. పౌరులు దక్షిణ గాజాకు ప్రాణాలు అరచేతపెట్టుకొని పరుగులిడుతుండగా గత ఐదురోజుల్లో మూడుసార్లు బాంబులు పడ్డాయనీ,'విరామ' సమయంలో కూడా కొన్నిడజన్ల మంది మరణించారనీ వారుఅంటున్నారు. ఇక శిధిలాల కింద ఎన్నివేల మందిఉన్నారో అంతుచిక్కడంలేదు. అమెరికా మధ్యవర్తిత్వంలో కుదిరిన ఈ ఒప్పందం సరిగా అమలవుతున్నదో లేదో పర్యవేక్షించేవారు లేరు. అమెరికా ఒకసారి అటు,మరోసారి ఇటు మాట్లాడుతూ ఇజ్రాయెల్‌ను నొప్పించకుండా తప్పించుకొంటోంది. ఇది అదనుగా ఇరుగు పొరుగు దేశాల్లో మరికొన్ని మిలిటెంట్ గ్రూప్‌లు రెచ్చిపోవడం తాజాగా గమనించవలసిన అంశం. లెబనాన్ కేంద్రంగా పనిచేస్తున్న మరో కీలక ఉగ్రసంస్థ హెజ్బుల్లా హమాస్ ఇజ్రాయెల్ సమరంలో తలదూర్చి కొత్త సమస్యలు సృష్టిస్తోంది. హమాస్‌కు మద్దతునిస్తున్నట్లుగా కనిపిస్తూ హెజ్బుల్లా రెచ్చిపోవడంతో ఇజ్రాయెల్ తన దళాలను లెబనాన్‌వైపు కూడా నడుపుతోంది. ఇరాన్ మద్దతుతో పనిచేస్తున్న హెజ్బుల్లా దళాలు ఇజ్రాయెల్‌లోకి కూడా ప్రవేశిస్తున్నాయి. సరిహద్దుల వద్ద జరిగిన పోరులో గత నాలుగు రోజుల్లో 60మంది మరణించినట్లు తెలుస్తోంది. అదేవిధంగా సిరియాలోని మరోమిలిటెంట్ సంస్థతో కూడా ఇజ్రాయెల్ దళాలు పోరాడుతున్నాయి. ఇలా యుద్ధాన్ని పెంచుకుంటూవెళ్తే అదిప్రాంతీయ యుద్ధంగాను, ఇంకా ముదిరితే ప్రపంచ యుద్ధంగా కూడా మారే ప్రమాదం కనిపిస్తోంది. రోజుకు నాలుగు గంటలు గాక, మూడు నాలుగు రోజులు వరుసగా కాల్పుల విమరణ పాటిస్తే పరిస్థితులు చాలావరకు అదుపులోకి వస్తాయని ఐక్యరాజ్యసమితి సూచిస్తోంది కానీ, దానిని పట్టించుకునే వారేలేరు. హమాస్‌మిలిటెంట్లు, దానిపై ఇజ్రాయెల్ ప్రతీకారచర్యల వద్ద పాలస్తీనాలోని మిగిలిన సాధారణ పౌరులు 'ఇంకా ఎందుకు ఇక్కడ ఉన్నామా?అని విచారిస్తున్నారు. దౌత్యపరంగా పాలస్తీనా, ఇజ్రాయెల్ అధినేతలు ముఖాముఖి చర్చలు జరపడం ఒక్కటే దీనికి సరైనపరిష్కారం. కానీ ఆ దిశగా జరుగుతున్నప్రయత్నాలేవీలేవు. పాలస్తీనా అథారిటీ అధీనంలోఉన్న వెస్ట్‌బ్యాంకులో గాజాను తిరిగివిలీనంచేసి మొత్తం ప్రాంతాన్ని అబ్బాస్‌పర్యవేక్షణలోకి తేవాలనే ప్రతిపాదనకూడా ఉంది. ఇజ్రాయెల్‌కు హమాస్‌పైనే ఆగ్రహం కానీ అబ్బాస్‌పై కాదు. అందువల్ల ఆ ప్రతిపాదనకార్యరూపంలోకి వస్తే యుద్ధవిరమణకు అవకాశం ఏర్పడుతుంది. కనీసం ఈదిశగానైనా నెతన్యాహు ఆలోచించి అందుకు ఒరూట్ మ్యాప్‌ను రూపొందిస్తే పాలస్తీనా, ఇజ్రాయెల్ మధ్యమళ్లీ శాంతియుత పరిస్థితులు ఏర్పడవచ్చు. ఏది ఏమైనా బంతి ప్రస్తుతం నెతన్యాహు చేతిలోనే ఉంది. ఆయన తలుచుకొంటే మిగిలిన పాలస్తీనీయులైన ప్రాణాలు దక్కించుకొంటారు. ●

# ఊపిరిని ఉరికంబమెక్కిస్తున్న వాయుకాలుష్యం



సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచం వివిధ రంగాల్లో ఎంతగానో అభివృద్ధి చెందింది. సాంకేతిక పరిజ్ఞానం కొంగ్రొత్త పుంతలు తొక్కింది. సమాచార వ్యవస్థ విస్తృతంగా వ్యాప్తి చెందింది. విద్య, వైద్య ఆరోగ్యసదుపాయాలు అందరికీ అందుబాటులోకి వచ్చినా,వాటిని అందుకునే స్తోమత అందరికీ లేని మాట వాస్తవం. ముఖ్యంగా ప్రైవేట్ వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా, గగన కుసుమంలా మారిందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. వైద్యరంగంలో ఎన్ని విప్లవాత్మక మార్పులొచ్చినా,వైద్యం శాఖోపశాఖలుగా విస్తరించినా, ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రుల సంఖ్య గణనీయంగా పెరిగినా, పెరిగిన ఆస్పత్రులతోపాటు రోగాలు కూడాపెరిగి, ఆస్పత్రులన్నీ రోగులతో కిటకిటలాడుతున్నాయి. ఆర్థిక స్తోమత లేని వారు అరకొర వైద్యంతో ఆయువును అనంతవాయువుల్లో కలిపేస్తున్నారు. అయితే రోగాల సంఖ్య పెరగడానికి కారణమేమిటి?రోగాలకు చికిత్స అందించడం ఒక ఎత్తయితే రోగాలకుమూలకారణం అన్వేషించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడం మరొక ఎత్తు. ప్రస్తుత రోగాలకు కారణమైన పరిస్థితులు అధ్యయనం చేసి, విశ్లేషిస్తే సకల సమస్యలకు వివిధ రోగాలకు మూలకారణం 'కాలుష్యం' అని అర్థమవుతుంది. ఇకనైనా మేల్కొనాలి. పర్యావరణ హితాన్ని కాంక్షించాలి. పర్యావరణానికి సకల జీవరాశుల మనుగడకు అత్యంత ప్రధానం. అలాంటి ప్రధానమైన పర్యావరణాన్ని మానవ దుష్కృత్యాలతో, స్వార్థ ప్రయోజనాల కోసం ప్రమాదంలో పడేయడం కూర్చున్న చెట్టు కొమ్మను నరుక్కోవడమే. కాలుష్యం పర్యావరణాన్ని ఛిద్రం చేస్తున్నది. కాలుష్య కారకాలవలన అనారోగ్య సమస్యలుఏర్పడుతున్నాయి. వాయు కాలుష్యం, జలకాలుష్యం జనజీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా వాయుకాలుష్యం వలన అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్ వంటి వాయువులు వాతావరణంలో పరిమితిని దాటి పెరుగుతున్నాయి. ఉష్ణోగ్రతల పెరుగుదలకు కార్బన్ డై ఆక్సైడ్ ప్రధాన కారణమవుతున్నది. బొగ్గు, సహజ వాయువు, చమురు వంటి శిలాజ ఇంధనాల వలన వివిధ జీవ వ్యర్థ పదార్థాల వలన సిమెంట్ పరిశ్రమ, విద్యుత్ ఉత్పత్తివలన, రవాణాకు వినియోగిస్తున్న వాహనాల నుండి వెలువడుతున్న హానికరమైన పదార్థాల వలన గాలి కాలుష్యం పెరిగిపోతున్నది. మిథేన్ నైట్రస్ ఆక్సైడ్, హైడ్రోక్లోరో ఫ్లోరో కార్బన్స్, హైడ్రోఫ్లోరో కార్బన్స్ వంటి గ్రీన్‌హౌస్‌వాయువుల వలన వాతావరణంలో తీవ్ర పరిణామాలు సంభవిస్తున్నాయి. రిఫ్రిజరేటర్లు ఎయిర్ కండిషనర్ల నుండి వెలువడే ఫ్లోరినేటెడ్ వాయువుల అత్యంత శక్తివంతమైన హరిత గృహవాయువులు. ఇవి వాయుకాలుష్యకారకాలు. మానవ జీవితంలో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. పరిశ్రమల నుండి, శిలాజ ఇంధనాల నుండి వెలువడుతున్న రసాయన కారకాలు వాయుకాలుష్యానికి కారణభూతమవుతున్నాయి. ఊపిరితిత్తులకు సంబంధించిన జబ్బులు, గుండె సంబంధిత సమస్యలు, చర్మవ్యాధులు, కేన్సర్ వంటి రోగాలు, వాయుకాలుష్యం వలన తలెత్తుతున్నాయి. ఆస్తమా, బ్రోంకైటీస్ వంటి వ్యాధులతో అనేక మంది బాధింపబడుతున్నారు. కేన్సర్ న్యుమోనియా వంటి వ్యాధులతో అనేక మంది నరకం చవిచూస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రపంచ జనాభాలో 99 శాతం మంది ప్రజలు వాయుకాలుష్య ప్రభావానికి గురవుతున్నారు. పరిసరాల వాయుకాలుష్యం వలన, గృహ సంబంధిత పరికరాల వలన వెలువడే హానికరమైన పదార్థాల వలన ప్రతియేటా ఆరున్నర మిలియన్ల మంది ప్రజలు అకాల మరణాలకు గురవుతున్నట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి. వర్తమానంలో ప్రజలు దుమ్ము ధూళి, వాహనాల నుండి వెలువడే కర్బన ఉద్గారాలు, జీవ వ్యర్థాలతో కలుషితమైన గాలిని పీల్చుకుని పలు అనారోగ్య సమస్యల బారినపడి, భవిష్యత్తును తలచుకుని భీతిల్లుతున్నారు. సహజ సిద్ధమైన జీవన విధానాన్ని వదలి, పలు రకాల ఇంధన వనరులను ఉపయోగిస్తూ ప్రపంచాన్ని ముందుకు తీసుకుపోతున్నామని భ్రమించిన మనకు ప్రస్తుత కాలుష్యపరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. కాలుష్యానికి కేరాఫ్‌అడ్రస్‌గా మారినపెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాధారిత వాహనాలు వెలువరించే కలుషితాల వలన మనం పీల్చేగాలి స్వచ్ఛత కోల్పోయి విషతుల్యంగా మా



రింది. కనీసం దశాబ్దకాలం ముందైనా ప్రపంచం మేల్కొని ఉంటే ప్రస్తుతం నెలకొంటున్న అవాంఛనీయ వాయుకాలుష్య పరిణామాలకు ఆస్కారం ఉండేది కాదు. పర్యావరణ సంబంధిత సమస్యలే కాకుండా తరిగిపోతున్న సాంప్రదాయ ఇంధన నిక్షేపాలనుకాపాడుకుని ఉండేవారం. ఏ దేశమైనా అభివృద్ధి బాటలో పయనించాలన్నా, అందరికీ ఉపాధి అవకాశాలు కావాలన్నా మనకు ఆయా దేశాల్లో పారిశ్రామిక,సాంకేతిక,రవాణా వ్యవసాయ సేవారంగాల్లో విప్లవాత్మక మార్పులు రావాలి. ప్రతీరంగాన్ని ముందుకు నడిపించడానికి ఇంధనం అవసరం. ఇంధన వనరులపైనే మన అవసరాలన్నీ ఆధారపడి ఉన్నాయి. ఈ అవసరాలను గుర్తించే మన శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు జరిపి మనకు విభిన్నరకాలైన ఇంధన వనరులను వినియోగంలోకి తెచ్చారు. వారి పరిశోధనల పర్యవసానమే అన్నిరంగాలు ముందంజలో దూసుకుపోతున్నాయి. రవాణా రంగం రకరకాలుగా మార్పులు చెంది ప్రజలకు చేరవయింది. ఒకటేమిటి సర్వవ్యవస్థలు ఇంధనం మీదనే నడుస్తున్నాయి. అయితే ఇలాంటి ఇంధనాల వాడకంవలన మనం పీల్చేగాలి విషతుల్యమై, నరకాన్ని చవిచూపిస్తున్నది. దీపావళి పండుగ సమయంలో మనం ఆనందంగా కాల్చేక్రాకర్స్ ప్రభావం మనఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపిస్తుంది. దీపావళి ఆనందం ఆ ఒక్క రోజుకే పరిమితమైనా క్రాకర్స్ కాల్చడం వలన ఏర్పడి వాయు కాలుష్య ప్రభావం చాలా రోజులవరకు ఉంటుంది. ప్రాణాధారిత వాయువు క్రాకర్స్ పొగలతో ప్రాణాంతకంగా మారుతుంది. క్రాకర్స్ వినియోగం అనంతరం వాటి అవశేషాల వలన ఏర్పడే విషప్రభావం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. టాపాసులు కాల్చడం వలనవాయుకాలుష్యం, శబ్ధకాలుష్యం విపరీతమైన ప్రభావానికి గురిచేస్తున్నది. బాణాసంచా కాల్చడంవలన గాలి నాణ్యత తగ్గిపోవడం గమనించాలి. శ్వాసకోశ వ్యాధులకు ఊతమిస్తున్న టపాసులు,క్రాకర్స్‌ల విషయంలో ప్రభుత్వాలు విధించే నియమ నిబంధనలు పాటించడం వలనకాలుష్యాన్ని కొంతవరకు తగ్గించవచ్చు. డబ్ల్యుహెచ్ఓ అంచనాల ప్రకారం భారతదేశంలో యేటా1.2మిలియన్ల మంది ప్రజలు మృత్యువాతపడుతున్నారు. 2022వ సంవత్సరపు గణాంకాల ప్రకారం భారతదేశం అత్యంతకాలుష్యం గల ప్రపంచ నగరాల్లో 8వస్థానం ఆక్రమించింది. అంతకుముందు సంవత్సరంతో పోల్చి చూస్తే భారతీయ నగరాల్లో కాలుష్యం కొంతమేర మెరుగైనట్లు ఫలితాలు సూచిస్తున్నా, వాయుకాలుష్య ప్రభావం గణనీయంగా తగ్గించవలసిన అవసరం ఏర్పడింది. ప్రపంచం లోని 131దేశాల్లో వాయుకాలుష్యానికి సంబంధించిన సర్వే నిర్వహించగా, గాలి నాణ్యతా ప్రమాణం లోపించడంవలన సుమారు 20లక్షల మంది మరణించినట్లు తెలుస్తున్నది. పాకిస్థాన్‌లోని లాహోర్ వాయుకాలుష్యంలో మొదటిస్థానం, చైనాలోని హోటన్ నగరం రెండవస్థానం ఆక్రమించాయి. ప్రపంచంలోని 100అత్యంత కాలుష్యనగరాల్లో 65 నగరాలు భారతదేశానికి సంబంధించినవి కావడం ఆందోళన కలిగిస్తున్నది. ప్రస్తుతం ఢిల్లీనగరాన్ని చుట్టుముట్టిన వాయుకాలుష్యం వలన ప్రజలు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. ఢిల్లీలో వాయుకాలుష్యం తీవ్రరూపం దాల్చడానికి హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో వ్యవసాయ వ్యర్థాలను విరివిగా దగ్ధంచేయడమే ప్రధాన కారణం. కర్బనఉద్గారాల వలనఏర్పడిన ఈ పరిస్థితులు చక్కబడాలంటే మేఘమథనమే సరైన చర్యగా ఢిల్లీప్రభుత్వం భావించింది. ఇందుకోసం కాన్పూర్ ఐఐటిబృందం ఢిల్లీలో తలెత్తిన కాలుష్య సమస్య నియంత్రణ కోసం కృషి చేస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లోని వివిధ నగరాలకుచెందిన ప్రజలు కూడా గాలిలో నాణ్యత లేకపోవడంవలన వాయుకాలుష్యానికి గురై అనేకఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఊపిరి పీల్చుకోవడంలో నానా ఇబ్బందులుపడుతూ, శ్వాసకోశ సంబంధమైన రోగాలతో సతమతమవుతూ, వాయుకాలుష్యంతో శాపగ్రస్తుల్లా జీవితం గడుపుతున్న జనజీవితాలకు స్వాంతన లభించేదెప్పుడు?మిజోరం రాజధాని ఐజ్వాల్ అత్యంత స్వచ్ఛమైన వాయువుతో కాలుష్యరహిత నగరంగా పేరొందింది. భారతదేశంలో ఢిల్లీగ్రేటర్ నోయిడా,ఫరీదాబాద్‌లు తీవ్రమైనవాయుకాలుష్య పీడితనగరాలుగా పరిగ ణించబడగా, కర్ణాటకలోని కొన్ని నగరాలు వాయుకాలుష్యానికి దూరంగా ఉన్నాయి. మనం ఇప్పటి వరకు పరిశుభ్రమైన తాగునీరు ను కొనుక్కోవడం చూశాం. అయితే ఇదే తరహాలో మనం పీల్చేగాలిని కూడా కొనే రోజులు దాపురిస్తున్నాయి. ఇప్పటికే కొన్నిదేశాల్లో స్వచ్ఛమైన గాలిని సీసాల్లో నింపి విక్రయిస్తున్న విషయం వాస్తవం. ఇలాంటి పరిస్థితులకు ఆదిలోనే అడ్డుకట్టవేయాలి. వాయుకాలుష్యాన్ని అరికట్టే విషయంలో ప్రణాళికబద్ధంగా పనిచేయాలి. సాంప్రదాయ బద్ధంగా ఉపయోగించే బాణాసంచాకు బదులుగా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలి. కౌన్సిల్ ఆఫ్ సైంటి ఫిక్ అండఇండస్ట్రియల్ రీసెర్చ్ వారి సూచనలతో గ్రీన్ క్రాకర్స్‌ను వినియోగించడం ద్వారా వాయు కాలుష్యాన్ని కొంతవరకు నిలువరించవచ్చు. ●

# గాజాలో ఇజ్రాయెల్ దాడులు ఉధృతం

## మరో ఇద్దరు హమాస్ కీలక కమాండర్లు హతం



**జెరూసలేం, నవంబరు 11:** గాజాలో దాడులను కొనసాగిస్తోన్న ఇజ్రాయెల్ సైన్యం తాజాగా మరో ఉగ్రవాదుల స్థావరంపై దాడి చేసింది. ఈ దాడుల్లో గతనెల 7న ఇజ్రాయెల్‌పై దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు హతమయ్యారు. హమాస్‌ను తుదముట్టించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ సైన్యం గాజాలో భీకర దాడులకు పాల్పడుతోంది. ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7 నాటి దాడుల్లో పాల్గొన్న హమాస్ నక్బా యూనిట్‌లోని ఉగ్రవాదుల్ని ఇజ్రాయెల్ రక్షణ దళం హతమార్చింది. మృతి చెందిన వారిలో నక్బా యూనిట్ కమాండర్ అహ్మద్ మూసా, పశ్చిమ జబాలియాలోని ఉగ్రవాదుల బృందానికి కమాండర్‌గా వ్యవహరిస్తున్న ఒమర్ అల్హంది ఉన్నట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. ఇజ్రాయెల్ నిఘా విభాగం దిశానిర్దేశంతో ఈ దాడులు చేసినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్‌పై దాడికి సిద్ధమవుతోన్న 19 మంది ఉగ్రవాదులపై శుక్రవారం రాత్రి ఐడిఎఫ్‌కు చెందిన 252వ డివిజన్ సైనిక బృందం దాడి చేసింది. అలాగే, సముద్ర తీరంలో 20 రాకెట్ లాంచర్లున్న కంటైనర్‌ను తమ 401వ ఆర్మోర్డ్ బ్రిగేడ్ కంబాట్ యూనిట్ గుర్తించి, ధ్వంసం చేసినట్లు ఐడిఎఫ్ పేర్కొంది.

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం కారణంగా గాజా స్ట్రిప్‌లో ఆరోగ్యవ్యవస్థ కుప్పకూలుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తంచేసింది. అక్కడి 36 ఆస్పత్రులు నిరుపయోగంగా మారాయని వెల్లడించింది. ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అథనామ్ ఐరాస భద్రతా మండలిలో మాట్లాడుతూ గాజాలో పరిస్థితుల్ని వివరించారు. 'క్షతగాత్రులు, రోగులతో ఆస్పత్రుల కారిడార్లు నిండిపోతున్నాయి. శవాగారాల్లోకి మృతదేహాలు వస్తూనేఉన్నాయి. అనస్థీషియా లేకుండా శస్త్రచికిత్సలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. నిరాశ్రయులైన వేలాది మంది ఆస్పత్రుల్లో ఆశ్రయం పొందుతున్నారు. అక్కడి ఆరోగ్య వ్యవస్థ మొత్తం కుప్పకూలిపోతోంది. ప్రస్తుతం ఏదో ఒకవిధంగా గాజాలోని ప్రజల ప్రాణాలు కాపాడేందుకు అవసరమైన సాయాన్ని కొనసాగిస్తున్నాయి' అని టెడ్రోస్ తెలిపారు.

**గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అంధకారమయం**

గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అల్ షిఫా వద్ద ఇజ్రాయెల్ హమాస్ మధ్య భీకర పోరు సాగుతోంది. దీంతో ఆస్పత్రిలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయి రోగులు అవస్థలు పడుతున్నారు. ఉత్తర గాజాలో భీకరంగా భూతల దాడులు సాగిస్తున్న ఇజ్రాయెల్ దళాలు.. ఈ ప్రాంతంలోని అతిపెద్ద అల్ షిఫా ఆస్పత్రిని చుట్టుముట్టాయి. హాస్పిటల్‌వద్ద హమాస్ ఉగ్రవాదులతో ఐడిఎఫ్ తీవ్రంగా పోరాడుతోంది. బాంబులతో విరుచుకుపడుతోంది. దీంతో అల్‌షిఫాఆస్పత్రి అంధకారంలో చిక్కుకుపోయిందని వైద్యులు వెల్లడించారు. ఇంధనంలేక చివరిజనరేటర్ కూడా నిలిచిపోవడంతో ఓ పసికందు సహా ఐదుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఈ ఆస్పత్రివద్ద వేలమంది పౌరులున్నారు. హమాస్ ప్రధాన కమాండ్‌సెంటర్ ఈ ఆస్పత్రి కింద ఉందని, దానిని గుర్తించామని ఇజ్రాయెల్ సైన్యం ఇటీవల వెల్లడించింది. ఇక్కడ సామాన్య పౌరులను హమాస్ మానవ కవచాలుగా వాడుకుంటోందని ఆరోపించింది. ఈ క్రమంలోనే ఆస్పత్రివద్ద దాడులను మరింత పెంచింది. 'ప్రస్తుతం ఇక్కడ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మెడికల్ పరికరాలు కూడా అందుబాటులో లేవు. రోగులు, ముఖ్యంగా ఇంటెన్సివ్ కేర్‌లోఉన్నవారు ఒక్కొక్కరుగా ప్రాణాలు విడుస్తున్నారు.'అని అల్ షిఫాఆస్పత్రి డైరెక్టర్ మహ్మద్ అబు సెల్మియా ఫోన్‌లోచెప్పినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇంధనం లేకపోవడంతో చివరి జనరేటర్ కూడా పనిచేయడం ఆగిపోయింది. దీంతో ఐసియులో ఉన్న ఐదుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారని అబ్బాస్ తెలిపారు.

# మా కుటుంబంలో 68 మందిని కోల్పోయా

## పాలస్తీనా శరణార్థి ఆవేదన

**మసాచుసెట్స్, నవంబరు 11 :** హమాస్ నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు గాజాలో ఇజ్రాయెల్ దళాలు జరుపుతున్న భీకర దాడుల్లో వేలాది మంది పాలస్తీయులు ప్రాణాలు కోల్పోవడం ప్రపంచవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. ఈ దాడుల్లో తాను 68 మంది కుటుంబ సభ్యులను కోల్పోయానని అగ్రరాజ్యంలో శరణార్థిగా ఉన్న ఓ పాలస్తీనా మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. గాజలో కాల్పుల విరమణ జరిగేలా చూడాలని మసాచుసెట్‌ససెనేటర్ ఎలిజబెత్ వారెన్ ముందు విలపించారు. మసాచుసెట్స్ సెనెటర్ ఎలిజబెత్ ఇటీవల బొస్టన్‌లోని ఓ రెస్టారంట్‌కు వెళ్లారు. అక్కడ సెనెటర్‌ను గుర్తించిన ఓ మహిళ ఆమె వద్దకు వెళ్లి తాను పాలస్తీనా శరణార్థినంటూ పరిచయం చేసుకున్నారు. ఆ తర్వాత గాజాలో నెలకొన్న పరిస్థితి గురించి ఎలిజబెత్‌కు వివరించే ప్రయత్నం చేశారు. నేను గాజా నుంచి వచ్చిన శరణార్థిని మీ ప్రాంతంలోనే ఉంటున్నా. గత మూడు వారాలుగా జరుగుతున్న ఇజ్రాయెల్-హమాస్ పోరులో మా కుటుంబానికి చెందిన 68 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ యుద్ధం ఆగేవరకు ఇంకా ఎంత మంది చనిపోతారో తెలియదు. కాల్పుల విరమణ కోసం మీరు పిలుపు నివ్వడానికి ఇంకా మా కుటుంబంలో ఎన్ని ప్రాణాలు పోవాలి? అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాస్టన్‌లో పాలస్తీనా సంతతివారు అధికంగా ఉన్నారు. ఇటీవల కూడా సెనెటర్ ఎలిజబెత్ హాజరైన ఓ కార్యక్రమం వద్ద పాలస్తీనాకు మద్దతుగా కొందరు నిరసన వ్యక్తం చేశారు. గాజాలో కాల్పుల విరమణ జరిగేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. గాజాలో ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో సామాన్యపౌరులు మరణించడంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మానవతా దృక్పథంతో గాజాలో కాల్పుల విరమణకు నిర్ణయం తీసుకోవాలని ఇజ్రాయెల్‌ను పలు దేశాలు అభ్యర్థిస్తున్నాయి. అయితే, ఇజ్రాయెల్ మాత్రం కాల్పుల విరమణ ప్రసక్తే లేదని తేల్చి చెబుతోంది. హమాస్ వదనద ఉన్న బందీలను విడిచిపెట్టేదాకా ఈ దాడులు ఆగబోవని ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే ఉత్తర గాజాలో అడుగుపెట్టిన ఇజ్రాయెల్ దళాలు.. బీకరంగా భూతలదాడులు చేస్తున్నాయి. హమాస్ సొరంగాలను లక్షయంగా దాడులకు పాల్పడుతున్నాయి.

# సిసోడియాకు ఆరు గంటల బెయిలు

## భార్యను చూసి తిరిగి జైలుకు వెళ్లిన ఆప్ నేత

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి ఎనిమిది నెలలుగా తీహార్ జైల్లో వున్న ఆప్ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా శనివారం ఆరు గంటల బెయిలుపై విడుదలయ్యారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన సతీమణి సీమను చూసేందుకు అనుమతించాలని సిసోడియా దాఖలు చేసిన పిటిషన్‌ను పరిగణలోకి తీసుకున్న ఢిల్లీ సిటీ కోర్టు ఆయనకు ఆరు గంటల పాటు ఇంటికి వెళ్లేందుకు తన భార్యను చూసేందుకు ప్రత్యేకంగా అనుమతిని ఇచ్చింది. పోలీసు బందోబస్తుతో సిసోడియాను ఆయన ఇంటికి తీసుకువెళ్లి ఆరు గంటల తరువాత తిరిగి తీహార్ జైలుకు తరలించాలని కోర్టు ఆదేశించింది. దీంతో తీహార్ జైలు అధికారులు శనివారం ఉదయం పది గంటల సమయంలో సిసోడియాను జైలు నుంచి బందోబస్తుతో ఆయన ఇంటికి తరలించారు. అనంతరం ఆయన తన భార్య సీమను పరామర్శించి ఆరోగ్యం గురించి వాకబు చేశారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంట్లో వున్న తరువాత తిరిగి జైలు అధికారులతో కలిసి జైలుకు వెళ్లారు. గత ఫిబ్రవరి నెల నుంచి సిసోడియా తీహార్ జైల్లో రిమాండు ఖైదీగా వుండడం తెలిసిందే. సిసోడియా జైలుకు వెళ్లాక ఆయనభార్య ఆ రోగ్యం క్షీణించింది. గతంలో తన భార్యనుచూసేందుకు కోర్టు అవకాశం ఇచ్చినా సమయం కుదరక పోవడంతో వీలుకాలేదు.

# ఢిల్లీలో భూకంపం

**న్యూఢిల్లీ, నవంబరు 11:** ఢిల్లీలో మరోసారి భూమి కంపించింది. శనివారం ఢిల్లీలో 2.6 తీవ్రతతో మధ్యాహ్నం 3.36 గంటలకు భూకంపం సంభవించింది. నార్త్ డిస్ట్రిక్ట్‌లో భూమికి 10 కిలోమీటర్ల దిగువన భూకంప కేంద్రం ఉందని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. ప్రాణ, ఆస్తినష్టం జరిగినట్లు ఎలాంటి నివేదికలు అందలేదు. ఇటీవల కాలంలో దేశరాజధాని ఢిల్లీలో పలుమార్లు భూమి కంపించింది.

హిమాయాలు, ముఖ్యంగా నేపాల్ ప్రాంతంలో భూకంపం సంభవించినప్పుడల్లా ఢిల్లీలో ప్రకంపనలు ఏర్పడ్డాయి. కొద్ది రోజుల క్రితం నేపాల్‌లోని పశ్చిమ ప్రాంతంలో 5.6 తీవ్రతతో భూకంపం వచ్చింది. ఆ సమయంలో ఢిల్లీతో పాటు ఉత్తర భారతదేశంలో ప్రకంపనలు వచ్చాయి.

# బ్రహ్మకుమారీస్ ఆశ్రమంలో ఉరివేసుకుని చనిపోయిన అక్కాచెల్లెళ్లు

**లక్నో,నవంబరు 11:** ఆగ్రాలోని జగ్నేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రహ్మకుమారీస్ ఆశ్రమంలో ఇద్దరు సోదరీమణులు శుక్రవారం అర్ధరాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్యకు ముందు అక్కాచెల్లెళ్లు ఆశ్రమంలోని వాట్సాప్ గ్రూప్‌లో సూసైడ్ నోట్‌లు పంపారు. తమ ఆత్మహత్యకు నలుగురు ఉద్యోగులను బాధ్యులను చేశారు. మెసేజ్ చూసి కుటుంబ సభ్యులు ఆశ్రమానికి చేరుకున్నారు. అప్పటికే అక్కాచెల్లెళ్లిద్దరి మృతదేహాలు సీలింగ్ ఫ్యాన్‌ల హుక్స్‌కు వేలాడుతూ కనిపించాయి. జగ్నేర్ నివాసితులైన ఏక్తా, శిఖా చాలాకాలంగా బ్రహ్మకుమారి ఆశ్రమంలో ఉంటున్నారు. నాలుగేళ్ల క్రితం జగ్నేర్‌లోని బసాయి రోడ్డులో బ్రహ్మకుమారి ఆశ్రమం నెలకొల్పిన తర్వాత అక్కడే నివాసం ఉంటున్నారు. అయితే, రాత్రి 11.18 గంటలకు రూపవాస్‌కు చెందిన బ్రహ్మకుమారి ఆశ్రమం తన సోదరీమణులు వాట్సాప్‌లో సూసైడ్ నోట్ పంపినట్లు ఏక్తా, శిఖాల సోదరుడు సోను పోలీసులకు తెలిపారు. ఏక్తా, శిక్షా పంపిన సూసైడ్ నోట్‌తో భయపడిన కుటుంబసభ్యులు ఆశ్రమానికి పరుగులు తీశారు. అక్కాచెల్లెళ్లిద్దరూ ఉరివేసుకుని ఉండటం చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు.

# 14 గంటల్లో 800 భూ ప్రకంపనలు!

## ద్వీపదేశం ఐస్‌ల్యాండ్‌లో ఎమర్జెన్సీ ప్రకటన



**ఐస్‌ల్యాండ్, నవంబరు 11:** మన ప్రపంచ చరిత్రలో ఎన్నో విపత్తులు సంభవించాయి. భారీ భూకంపాలు, ప్రళయాలువంటివి చాలా చోటుచేసుకున్నాయి. కానీ, కేవలం 14 గంటల వ్యవధిలోనే 800 భూకంపాలు సంభవించడాన్ని ఎప్పుడైనాచూశారా? ఈ విపత్కర పరిణామం ఐరోపాకు చెందిన ద్వీప దేశం ఐస్‌లాండ్‌లో వెలుగుచూసింది. ఉదయం నుంచి సాయంత్రంవరకు వరుస భూప్రకంపనల కారణంగా ఆ ప్రాంతం వణికిపోయింది. ఈ దెబ్బకు ఎంతో ఆస్తినష్టం జరిగింది. దీంతో.. మరో దారి లేక ఆదేశం అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. తొలుత శుక్రవారం తెల్లవారు జామున ఐస్‌లాండ్‌లో భూమి కంపించింది. ఇక అప్పటి నుంచి ఈ ప్రకంపనాల పర్వం కొనసాగింది. శుక్రవారం సాయంత్రం రాజధాని నగరం రెక్జావిక్‌కు 40 కిలోమీటర్ల దూరంలో రెండు బలమైన ప్రకంపనలు సంభించాయి. రిక్టర్ స్కేల్‌పై ఈ భూకంపాల తీవ్రత 5.2గా నమోదైంది. ఈ దెబ్బకు రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాంతో.. అధికారులు ఆ ప్రాంతంలో రాకపోకల్ని నిలిపివేశారు. ఈ నేపథ్యంలోనే.. 'జాతీయ పోలీసు చీఫ్ పౌర రక్షణ కోసం అత్యవసర పరిస్థితిని ప్రకటించారు' అని సివిల్ ప్రొటెక్షన్ అండ్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఒక ప్రకటనలో తెలిపింది. అంతేకాదు.. మరింత పెద్ద భూకంపాలు సంభవించే ప్రమాదం ఉందని, ఫలితంగా భారీవిస్ఫోటనానికి దారి తీయొచ్చని కూడా హెచ్చరించింది.

రానున్న రోజుల్లో అగ్నిపర్వత విస్ఫోటం సంభవించే ప్రమాదం ఉందని ఐస్‌లాండ్ వాతావరణ విభాగం కూడా అంచనా వేసింది. దాదాపు ఐదు కిలోమీటర్ల లోతులో శిలాద్రవం భూగర్భంలో పేరుకుపోయిందని, అది ఉపరితలం వైపు కదలడం ప్రారంభిస్తే, అగ్నిపర్వత విస్ఫోటనానికి దారితోయొచ్చని పేర్కొంది. అయితే.. శిలాద్రవం పైకి చేరడానికి రోజుల సమయం పడుతుందని, కాబట్టి ఆలోపే తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చని సూచించింది. మరోవైపు.. గ్రిండావిక్ ప్రాంతంలోనూ భూకంపం రావడంతో.. అక్కడ నివసిస్తున్న 4 వేల మంది ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. పరిస్థితులు గంభీరంగా ఉన్నప్పటికీ.. ప్రజల ప్రాణాల్ని రక్షించాలన్న ఉద్దేశంతో అధికారులు తరలింపు కార్యక్రమం చేపట్టారు.

ఇదిలా ఉండగా.. ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో ఉన్న ఈ ఐస్‌లాండ్‌లో భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటాలు చోటుచేసుకోవడం సాధారణమే. అక్కడ 33 క్రియాశీలక అగ్నిపర్వత వ్యవస్థలున్నాయి. 2010లో ఈ ద్వీపానికి దక్షిణాన ఉన్న ఐజాఫ్జల్లాజోకుల్‌లో అగ్నిపర్వతం వద్ద భారీ విస్ఫోటనం సంభవించడంతో.. 1,00,000 విమానాల్ని రద్దు చేశారు. దాంతో 10 మిలియన్‌ల మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. అక్టోబరు నెల ఇప్పటి దాకా (40 రోజులు) ఈ ద్వీప దేశంలో 24 వేల భూకంపాలు నమోదయ్యాయంటే.. అక్కడి పరిస్థితులేమిటో మీరే అర్థం చేసుకోండి. అయితే.. 14 గంటల వ్యవధిలో ఇలా 800 సార్లు భూప్రకంపనలు సంభవించడం మాత్రం ఇదే తొలిసారి.

# 51 ఘాట్‌లలో 24 లక్షల దీపాలు

## ప్రపంచ రికార్డుకు సిద్ధమైన అయోధ్య



**అయోధ్య, నవంబరు 11:** లక్షలాదిదీపాల వెలుగులో ఈ సాయంత్రం అయోధ్య నగరి ధగధగలాడనుంది. సరయూనదీ తీరంలో 24 లక్షల దివ్వెలతో అంగరంగవైభవంగా 'దీపోత్సవ్'ను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని అత్యధిక దీపాలు వెలిగించి ప్రపంచ రికార్డు నమోదు చేసేందకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యనగరం సిద్ధమైంది. ఏటా సరయూ నదీ తీరాన దీపావళికి ఒకరోజుముందే నిర్వహించే 'దీపోత్సవ్' కార్యక్ర మాన్ని శనివారం సాయంత్రం నిర్వహించనున్నారు. సరయూ తీరం లోని 51ఘాట్‌లలో ఒకేసారి 24 లక్షల దీపాలను వెలిగించనున్నారు. ఈ సాయంత్రం 6.30గంటలకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ నదీతీరంలో సరయూ హారతి నిర్వహించనున్నారు. ఆ తర్వాత నది ఒడ్డున 'దీపోత్సవ్' కార్యక్రమాన్ని సీఎం ప్రారంభిస్తారు. దాదాపు 25 వేలమంది వాలంటీర్లు24 లక్షల దీపాలను వెలిగించనున్నారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ప్రతినిధుల బృందం హాజరై డ్రోన్ కెమెరాతో దీపాలను లెక్కించనుందని అధికారులు వెల్లడించారు. అయోధ్య రామమందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతు న్నవేళ.. ఈఏడాది ఈ దీపోత్సవ్ మరింత ప్రత్యేకత సంతరిం చుకుంది. 50దేశాలకు చెందిన రాయబారులు, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్ర మానికి హాజరుకానున్నారు. దీపోత్సవ్‌కు ముందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దీపోత్సవం అనంతరం ప్రత్యేక లేజర్‌షో ఏర్పాటు చేశారు. 2017లో యూపీలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏటా అయోధ్యలో ఈదీపోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

# తెలంగాణ బరిలో 4798 మంది అభ్యర్థులు

## మొత్తం 5716 నామినేషన్లు, పలువురు అదనపు సెట్లు దాఖలు

### కెసిఆర్ బరిలో ఉన్న గజ్వేల్‌లో 145 మంది, కామారెడ్డిలో 92 మంది పోటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,నవంబరు11:** రాష్ట్రంలో నామినేషన్ల దాఖలు ఘట్టం ముగిసింది. దీంతో ఇప్పటి వరకు 4798 మందిలో బరిలో దిగినట్లు రికార్డులో తేలింది. పలువురు అదనపు సెట్లు దాఖలు చేయడంతో మొత్తం 5716 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఈనెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల పత్రాలను స్వీకరించారు. మధ్యలో ఆదివారం రోజు నామినేషన్లు స్వీకరించలేదు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పోటీ చేస్తున్న గజ్వేల్‌లో 145 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సిఎం పోటీ చేస్తున్న కామారెడ్డిలో 92 మంది పోటీ చేస్తున్నారు. మంత్రి కెటిఆర్ పోటీ చేస్తున్న సిరిసిల్లలో 36 మంది బరిలో ఉండగా, మంత్రి హరీశ్‌రావు పోటీ చేస్తున్న 62 మంది బరిలో ఉన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పోటీ చేస్తున్న కొడంగల్‌లో 23 మంది పోటీ చేస్తున్నారు. మొత్తం రాష్ట్రంలో అత్యల్పంగా నారాయణపేటలో 13 మంది పోటీ చేస్తున్నారు. ఏకాదశి సందర్భంగా గురువారం ప్రధాన పార్టీలకు చెందిన చాలా మంది అభ్యర్థులు (1133 మంది) నామినేషన్ వేయగా మిగిలిన వారందరూ చివరి రోజు భారీగా (శుక్రవారం ఒక్కరోజే 2327మంది) నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈనెల 13న నామినేషన్ల పత్రాల పరిశీలన చేపట్టనుండగా... ఈనెల 15 వరకు ఉపసంహరణకు గడువు విధించారు. నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ, తర్వాత అభ్యర్థులు ఎంత మంది బరిలో ఉన్నారో తేలనుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు 94 రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 2,644 నామినేషన్లు దాఖలు చేశారు.

# రాజస్థాన్‌లో నాలుగేళ్ల చిన్నారిపై ఎస్సై అత్యాచారం




**జైపూర్, నవంబరు 11:** రాజస్థాన్‌లో సభ్య సమాజం తలదించుకునే ఘటన చోటు చేసుకుంది. న్యాయం కోసం వచ్చిన వారికి రక్షణ కల్పించాల్సిన పోలీస్ అధికారే నీచానికి పాల్పడ్డాడు. చట్టాన్ని కాపాడాల్సిన వ్యక్తే వక్ర బుద్ధి చూపించాడు. నాలుగేళ్ల బాలికపై ఓ పోలీస్ అఘాయిత్యానికి పాల్పడిన అమానుషం వెలుగు చూసింది. దౌసా జిల్లాలోని లాల్‌సోట్ మండలం రాహువస్ పోలీస్ స్టేషన్‌లో భూపేంద్రసింగ్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్నాడు. తన ఇంటి సమీపంలో నివసిస్తున్న నాలుగేళ్ల బాలికను మాయ మాటలు చెప్పి గదిలోకి తీసుకెళ్లాడు. అక్కడ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టాడు. అనంతరం బాలిక ప్రవర్తనలో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు ఆమెను నిలదీయగా జరిగిన విషయాన్ని వివరించింది. దీంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు, స్థానికులంతా రాహువస్ పోలీస్ స్టేషన్ ఎదుట పెద్దఎత్తున గుమిగూడి ఎస్సైకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిందితుడిని పోలీస్ స్టేషన్ వద్దే చితకబాదారు.

ఈ ఘటనపై ఎస్పీ రామచంద్ర సింగ్ మాట్లాడుతూ నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. బిజెపి రాజ్యసభ ఎంపి కిరోడి లాల్ మీనా కూడా సంఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లాల్‌సోట్ బాలికపై పోలీస్ అత్యాచారం ఘటనపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందన్నారు. అశోక్ గహ్లోత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగా పోలీసులు నిరంకుశంగా మారుతున్నారని విమర్శించారు.

# కల్తీ మద్యం తాగి 19 మంది మృతి

**చండీగఢ్, నవంబరు 11 :** హరియాణాలో కల్తీ మద్యం ఏరులై పారుతోంది. కల్తీ మద్యం సేవించి తాజాగా 19 మంది మృతి చెందడంతో రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది.ఈ ఘటనకు ప్రధాన నిందితులుగా గుర్తిస్తూ 7 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. కల్తీ మద్యం సేవించి తాజాగా 19 మందిమృతి చెందడం రాష్ట్ర రాజకీ యాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనకు ప్రధాన నిందితులుగా గుర్తిస్తూ 7 మందిని పోలీ సులు అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం .. యమునానగర్‌లోని మండేరి,పంజేటో కా మజ్రా,ఫ్రూస్ గడ్, సరస్ గ్రామాలు, పొరుగున ఉన్న అంబాలా జిల్లా గ్రామాల్లోని పలు షాపులకు కల్తీ మద్యం సరఫరా చేశారు. అది తాగిన 19 మంది తీవ్ర అస్వస్థకుగురయ్యారు. వారిని సమీపం లోని ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు.

# గాజాపై దాడులు ఆపాలన్న మెక్రాన్.. తీవ్రంగా స్పందించిన ఇజ్రాయెల్

**పారిస్,నవంబరు 11 :** గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడిని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఖండించారు. దీనిని ఇజ్రాయెల్ సీరియస్‌గా తీసుకుంది. ప్రపంచ దేశాలు ఖండించాల్సింది తమ చర్యల్ని కాదని బదులిచ్చింది. ఇజ్రాయెల్-హమాస్ పోరుతో గాజాలోని సామాన్య ప్రజల బతుకు ఛిద్రమవుతోంది. దీనిపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. గాజాపై ఇజ్రాయెల్‌చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ పిలుపు నిచ్చారు. ఓ అంతర్జాతీయ వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విధంగా స్పందించారు. దీనిపై ఇజ్రాయెల్ నుంచి ఘాటు స్పందన వచ్చింది. 'ఈ దాడుల ఏమాత్రం సమర్థనీయం కాదు. కాల్పుల విరమణ ఇజ్రాయెల్ ప్రయోజనం చేకూర్చుస్తుంది. ఉగ్రవాద చర్యలను ఫ్రాన్స్ ఏమాత్రం సహించదు. ఇజ్రాయెల్‌కు తనను తాను రక్షించుకునే హక్కు ఉంది. అదే సమయంలో ఆ దేశం గాజాలో బాంబు దాడులను అపాలని మేం కోరుతూ ఉన్నాం' అని మేక్రాన్ అన్నారు. కాల్పుల విరమణ కోసం యూఎస్, బ్రిటన్ కూడా తమతో కలసి వస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. గాజాలోని పరిస్థితులపై పారిస్‌లో మానవతా సదస్సు జరిగిన నేపథ్యంలో మేక్రాన్ నుంచి ఈ స్పందన వచ్చింది. అయితే మేక్రాన్ ఇచ్చి పిలుపుపై ఇజ్రాయెల్ తీనరవంగా బదులిచ్చింది.

ప్రపంచ దేశాలు ఇజ్రాయెల్‌ను కాదు. హమాస్ చర్యల్ని ఖండించాలి. హమాస్‌ఈ రోజు గాజాలో పాల్పడిన నేరాలు.. రేపు పారిస్, న్యూయార్క్‌లోనూ జరగొచ్చు అని ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉంటే. ఇజ్రాయెల్ భీకర దాడులతో ఎంతోమంది పాలస్తనీయులు ప్రాణాలు కోల్పోయారని, అక్కడి ప్రజలను రక్షించడానికి, మానవతా సాయం అందించడానికి మరిన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ అన్నారు. భారత్-అమెరికా రక్షణ, విదేశాంగ మంత్రుల ఐదో విడత 2+2 చర్చలు శుక్రవారం ఢిల్లీలో జరిగాయి. ఈ క్రమంలో బ్లింకెన్ స్పందించారు. ఈ చర్చల అనంతరం ఇరు దేశాల మంత్రులు సంయుక్త ప్రకటన విడుదలచేశారు. 'ఉగ్రవాదం పోరు విషయంలో ఇజ్రాయెల్‌కు బాసటగా నిలుస్తున్నాం. పౌనేలపే రక్షించే విషయంలో అంతర్జాతీయ మానవతా చట్టానికి కట్టుబడాలి. బందీలను వెంటనే విడుదల చేయాల్షి అని ప్రకటనలో పేర్కొన్నారు.

# దాల్ సరస్సులో అగ్నిప్రమాదం.. ఐదు హౌస్ బోట్‌లు దగ్ధం

**శ్రీనగర్, నవంబరు 11 :** ప్రముఖ ప్రాంతం దాల్ సరస్సులో అగ్నిప్రమాదం చోటుచేసుకొంది. ఓహౌస్ బోట్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి.ఈ ఘటన సరస్సులోని ఐదు హౌస్‌బోట్‌లు కాలి బూడిదయ్యాయి. ఘాట్ నంబరు 9 వదనద నిలిపి ఉన్న హౌస్‌బోట్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఓ బోట్‌లో మంటలు వేగంగా వ్యాప్తి చెంది. పక్కనే ఉన్న మరికొన్ని పడవలకు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో ఐదు హౌస్‌బోట్‌లు పూర్తిగా దగ్ధ కాగా.. పలు పడవలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో పడవలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఆస్తి నష్టం రూ.కోట్లలోనే ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే, ఈ ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. విద్యుద్ఘాతం కారణంగానే మంటలు చెలరేగి ఉండొచ్చని అధికారుల భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# పేదలు, మహిళలను ఆదుకునేలా ప్రభుత్వం కళ్లు తెరిపిస్తాం

**- టిడ్కో ఇళ్ల లబ్ధిదారులతో ఎమ్మెల్యే నిమ్మల బిక్షాటన. - రెండు రోజులుగా వార్డులో పాదయాత్ర, రాత్రులు బస - 15న కదలి రండి అంటూ వినూత్న నిరసన.**




పాలకొల్లు, నవంబర్ 11 ప్రభాతవార్త : పాలకొల్లులో టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు అండగా తోడుగా పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మరో వినూత్న నిరసన కార్యక్రమాన్ని జరిపారు. ఇంటి అద్దెలు, బ్యాంకు బకాయిలు కట్టుకోలేని పేదలు,మహిళల కోసం బిక్షాటన చేశారు. పాలకొల్లు పట్టణ మెయిన్ రోడ్ లో శనివారం సంఖ్యలో లబ్ధిదారులైన మహిళలు, టిడిపి శ్రేణులు లతో కలిసి డిబ్బిలు చేత పట్టుకొని దుకాణాల వద్దకు వెళ్లి సాయం చేయమంటూ కోరారు. దుకాణదారులతోపాటు రహదారి వెంబడి చిన్నపాటి వ్యాపారులు తమకు తోచిన సహాయం చేసి నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. మంచి స్పందన కనిపించింది.జగన్ ప్రభుత్వం ఇళ్ల పేరుతో పేదలు, మహిళలను మోసం చేసిందంటూ ప్రభుత్వం కళ్లు తెరిచేలా ఈనెల 15వ తేదీన తలపెట్టిన పాలకొల్లు చూదుఅనే వంటావార్పు, బహిరంగ సభ నిరసన కార్యక్రమానికి లబ్ధిదారులు తరలిరావాలని రెండు రోజులుగా వార్డుల్లో పాదయాత్ర చేస్తూఎమ్మెల్యే రామానాయుడు కోరుతున్నారు. పదో వార్డులో నడిరోడ్డుపై శుక్రవారం రాత్రి బసచేసిన ఆయన శనివారం ఉదయం అక్కడే కాల కృత్యాలు తీర్చుకొని శనివారం ఉదయం మళ్లీ అక్కడి నుంచి ప్రారంభించిన పాదయాత్ర 19 వ వార్డు వరకు సాగింది. రాత్రి 18 వ వార్డు టిడ్కో ఇంటి లబ్ధిదారుల ఇళ్ల వద్ద నడిరోడ్డు పైనే బసచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లులో టిడ్కో ఇళ్ల లబ్ధిదారులైన పేదలు మహిళలు, ఇంటి అద్దెలు, బ్యాంకు వాయిదాలు చెల్లించలేక భిక్షాటన చేసుకునే గతి జగన్ ప్రభుత్వం కల్పించిందని ఆరోపించారు. టిడ్కో గృహాల పేరుతో మోసపోయిన దగా పడిన పేదలకు మహిళలకు న్యాయం జరిగేలా ఈనెల 15 పెద్ద ఎత్తున పాలకొల్లు చూడు అనే వినూత్న నిరసనలో వంట వార్పు, బహిరంగ సభ పెద్ద ఎత్తున లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి నిర్వహిస్తున్నామన్నారు. నా ఇల్లు నా సొంతం ప్రజా ఉద్యమం ద్వారా జగన్ ప్రభుత్వం దిగి వస్తుందన్నారు. టిడిపి ప్రభుత్వంలో 90 శాతం పూర్తయిన ఇళ్ళను ఈ నాలుగున్నర సంవత్సరాలలో పూర్తి చేయకపోవడంతో పేదలు, మహిళలు ఇల్లు ఉన్నా అద్దె రూపంలో రెండు నుంచి మూడు లక్షల వరకు భారం పడిందన్నారు.జగన్ ఇళ్లను ఉచితంగా ఇస్తామని చెప్పి మాట తప్పారని, పేదలు మహిళలకు ఇంటిని తాకట్టు పెట్టి రుణగ్రస్తులను చేయడం వల్ల బ్యాంకు వాయిదాలు చెల్లించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.టిడ్కో ఇళ్లను లబ్ధిదారులు అందరికీ రుణభారం లేకుండా ఉచితంగా ఇవ్వాలని, ఇళ్ల స్థలాలను నివాస ప్రాంతాల్లోనే ఇవ్వాలని ఎమ్మెల్యే రామానాయుడు డిమాండ్ చేశారు.

# కాల్చకుండా పేలిన దీపావళి బాణాసంచ

# సంచి నిండితే వేలే

## - ఇద్దరు ముగ్గురు పిల్లలు ఉంటే దీపావళి భారమే

ప్రభాతవార్త నరసాపురం : దీపావళి పండుగ అంటేనే తండ్రులు భయపడతారు. పిల్లలను వెంటబెట్టుకుని బాణాసంచా కొనడానికి వెళ్ళామా నిండా మునిగిపోతాం. కాకర పువ్వొత్తులు మతా బాలే అనుకుంటే ధరలు సీమ పటాసు కాయలు వలే పేలాయి .చిచ్చుగుడ్లు అవుట్లు తారాజువ్వలు ధరలు జువ్వలగే పైకి ఎగిరిపోయాయి అన్ని రకాలు చిన్నవి రెండు మూడు బాక్సులు కొంటే 5 వేల నుండి పదివేల వరకు బిల్లు అవుతుంది వెయ్యికి 2000 కి ఏదో టిఫిన్ కొన్నట్లుగానే చిన్న పొట్లం వచ్చినట్లే బాణాసంచా వచ్చింది. ఏడాదికోసారి కాబట్టి నాన్న కొంటావా చస్తావా అని పిల్లలు మారం చేయక తప్పదు. పిల్లల బాధ తట్టుకోలేక తల్లిదండ్రులు తలవంచగా తప్పదు దీపావళి మందు గుండు సామాగ్రి కొనాలంటే అదిరిపోతున్నారు .కొన్ని పట్టణాల్లో 20 నుండి 30 శాతం డిస్కొంట్ ఇస్తున్నట్లు బోర్డులు




పెట్టారు కానీ అసలు ధరలు కన్నా ఎక్కువ కలుపుకొని ఈ విధంగా డిస్కొంట్ లో ఇస్తారని మరికొంతమంది వ్యాపారులు చెబుతున్నారు . ఈ లోగా జేబు చిల్లు పడడం ఆగడం లేదు దీపావళికి మందు గుండు సామాగ్రి కాల్చకూడదని పర్యావరణహితులు ఎంత చెబుతున్నా పండుగ రోజున దహనం ఆగడం లేదు. నరకాసురుడి వధ సత్యభామ వీరోచిత పోరాటం ఎలా ఉన్నా ఇప్పుడు మాత్రం క్రాకర్స్ ధరలు అదిరిపోతున్నాయి. కొత్త అల్లుళ్ల పరిస్థితి మరీ ఇరకాటం గా ఉంది. గట్టిగా కొనకపోతే బావమరిది మరదలు తో ఇబ్బంది కొనాలంటే కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి .మామగారిచ్చే బహుమానం ఎలా ఉన్నా టపాసులూ ముందే గుండెల్లో పేలుతున్నాయని అదిరిపోతున్నారు.


# వెల్ఫేర్ అసిస్టెంట్ కుటుంబానికి అండగా నిలిచిన వైసిపి నాయకులు



భీమవరం నవంబర్ 11ప్రభాతవార్త : భీమవరం మండలం ఎల్విఎన్ పురం గ్రామంలో కర్ఫ్వార అసిస్టెంట్ గా పనిచేస్తున్న చక్రం కుమార్ సాయి సుహాస్ ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి వైసిపి నాయకులు వచ్చారు లక్షల 50 వేల రూపాయలు సేకరించి స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫ్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ రైతుల మీదుగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉందని అన్నారు భవిష్యత్తులో కూడా సుహాస్ కుటుంబానికి తమ సహకారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మి ఎంపీపీ సంఘం రాజు డిసెంబర్ సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ మొదలగువారి కార్యక్రమంలో పాల్గొన్నారు

# మళ్లీ రంగంలోకి దిగిన పర్వతనేని

## - పార్టీ నుండి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు సమాచారం



నూజివీడు/చాట్రాయి, నవంబర్ 11, ప్రభాతవార్త : నూజివీడు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీలో గ్రూపు తగాదాలు యధావిధిగా కొనసాగుతున్నాయి. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా ముద్రబోయిన వెంకటేశ్వరరావు కొనసాగుతుండగా నియోజకవర్గంలో ప్రతి మండలంలోనూ గ్రూపులు పెరిగిపోయాయి. సుమారు పది మాసాల క్రితం తెలుగుదేశం పార్టీలో జోష్ నింపేందుకు పర్వతనేని గంగాధర్ నూజివీడు నియోజకవర్గం లో పర్యటించి దానధర్మాలు చేసుకుంటూ వచ్చారు. పేదలను ఆదుకునే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు ప్రకటించి నూజివీడు నియోజకవర్గంలో అన్ని మండలాలలో పర్యటించి ప్రజాదరణ పొందారు. దీంతో నూజివీడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో గ్రూపులు పెరిగిపోతూ వచ్చాయి. ముద్రబోయిన వెంకటేశ్వరరావుని ఒక వర్గం బలపరుస్తుండగామరో వర్గం పర్వతానికి జై కొడుతూ వచ్చారు. నియోజకవర్గం లో జరుగుతున్న గ్రూపు తాగాదాలను గమనించిన పర్వతనేని గత మూడు మాసాలుగా స్తబ్దతగా ఉన్నారు. అయితే గత వారం రోజుల నుండి పర్వతనేని గంగాధర్ తిరిగి రంగంలోకి దిగి మండలాల్లో అనేక గ్రామాల్లో పర్యటన సాగిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధినాయకత్వమే గంగాధర్ ను మండలాల్లో పర్యటించాల్సిందిగా ఆదేశించిన ఆదేశించినట్లు సమాచారం. పార్టీ ఆదేశాల మేరకే తిరిగి రంగ ప్రవేశం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్టు తెలుస్తోంది. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు తన వంతు ఆర్థిక సహాయం అందిస్తూ దూసుకు వెళ్తున్నారు. తెలుగుదేశం పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినప్పటికీ కలిసి పని చేయాలని లక్ష్యంతో ఉన్నట్లు ఆయన వివరించారు. నూజివీడు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి తెలుగుదేశం జెండా రెపరెపలాడే విధంగా చేయడమే ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. నియోజకవర్గంలో ఉన్న గ్రూపులన్నిటినీ ఏకం చేసి పార్టీని ప్రగతి పదంలో నడిపించేందుకు అధినాయకత్వం కూడా నడుంబిగించిందని త్వరలోనే గ్రూపులు సమసిపోయి ఏకతాటిపై పయనించే పరిస్థితి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రూపులకు తావు లేకుండా పార్టీని విజయపథంలో నడిపేందుకు కృషి చేయాలని అధినాయకత్వం భావిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఏది ఏమైనా నూజివీడు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీలో అంతర్గత విభేదాలను గ్రూపులను ఏకం చేస్తే తప్ప పార్టీ విజయం సాధించే పరిస్థితి అయితే కనపడటం లేదు.

# ఇజ్రాయిల్ దాడులు అమానుషం



ప్రభాతవార్త నరసాపురం : పాలసీనపై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పాలసీనుపై ఇజ్రాయిల్ దాడులు ఖండించండి యుద్ధం వద్దు శాంతి ముద్దు అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలి ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నిదానాలు చేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ ఇజ్రాయిల్ పై అమాస్ దాడులను ఖండిస్తూ అమాస్ దాడులను అదునుగాసూసుకొని అమాయకమైన పాలసీన ప్రజలపై దాడులు చేస్తూ మహిళలు చిన్నారులు ప్రాణాలను బలిగొనడం అన్యాయం అన్నారు లక్షలాదిమంది ప్రజలను శరణార్థులుగా చేస్తూ ఆహారము మంచినీళ్లు అందక అర్ధనాథాలతో అమాయక ప్రజలు అన్యాయం చేసే హక్కు ఏ దేశానికి లేదన్నారు ప్రపంచ దేశాలన్నీ పాలసీన ప్రజలకు సంఘీభావం తెలిపి వారి న్యాయమైన దేశ భూభాగాన్ని ఇజ్రాయిల్ దేశం అన్యాక్రాంతం చేసిన దాన్ని పాలసీనులకు అప్పచెప్పాలన్నారు పాలసీమలపై దాడి అంతర్జాతీయంగా రాజకీయ ప్రయోజనాలను కూడా దాగి ఉన్నాయి అన్నారు అమెరికా అధ్యక్షుడు బెడన్ కు రానున్న ఎన్నికల్లో వ్యతిరేక పవనాలు ఇజ్రాయిల్ దేశం అధ్యక్షుడు బెంజిమెన్ నతన్యలకు ఆ దేశంలో అవినీతి రాజకీయాల్లో కూరుకుపోయి అధికారం పోతుందనే కుంటు సాకుతో దాడులను ప్రేరేపిస్తూ వారి రాజకీయ ప్రయోజనాలకు అమాయకమైన పాలసీన ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టి దాడులు చేయటం అన్యాయమన్నారు దీనిని భారత ప్రధాని తీవ్రంగా ఖండించాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొన్నాడ రాము నోములు కొండ బూడిద జోగేశ్వరవు పొగాకు నారాయణ రావు యం డి అజీజ్ అప్పలనాయుడు తిరుమని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# దేశం జనసేన ఐక్యతను ప్రజలకు వివరించాలి

## - జనసేన నాయకర్



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ఓటు నమోదుల పట్ల అప్రమత్తంగా ఉండి కొత్త ఓట్లను దగ్గర ఉండి నమోదు చేయించి ఆ ఓటర్లను ప్రభావితం చెయ్యాలి అని వివరించారు టీడీపీ నాయకులను, కార్యకర్తలను కలుపుకుని రాబోయే రోజుల్లో అధికార దిశగా ముందుకు సాగాలి అని అన్నారు. జనసేన – టీడీపీ పొత్తును ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లి ప్రజలను ప్రభావితం చేయాలి అని కోరారు. ఈ సమావేశానికి నరసాపురం పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో చినిమిల్లి సత్యనారాయణ, వర్ధనపు ప్రసాద్, మాధంశెట్టి కోటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపీకృష్ణ, వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర, గంటా కృష్ణ, నిప్పులేటి తారకరామారావు, బొమ్మిడి సునీల్ ,కోపల్లి శ్రీనివాస్, ,బొమ్మిడి కృష్ణమూర్తి, పెమ్మాడి కిరణ్, వట్టిప్రోలు సతీష్, వాతాడి రవేష్, పోలిశెట్టి సాంబ, కొల్లాబత్తుల వెంకటేశ్వరారావు, బళ్ల హనుమంతు, అందే దొరబాబు, పులపర్తి రాంబాబు, కొట్టు రామాంజనేయులు, పేరుపాలెం వెంకన్న, తోట అరుణ, భారతి సురేష్, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, పిప్పళ్ళ సుప్రజ, వలవల సావిత్రి, లక్కు బాబి,ఉప్పులూరి రాంబాబు, పసుపులేటి అభి, గణేశ్న శ్రీరామ్ మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరించి నిబంధనలను పాటించేలా చర్యలు తీసుకోండి

## -ఏలూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఐజి, ఎస్పీలు




ప్రభాతవార్త–ఏలూరు : నగరంలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి వాహనదారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ఏలూరు రేంజ్ డీఐజీ జివిజి.అశోక్ కుమార్ ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం ఏలూరు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతితో కలిసి డిఐజి సందర్శించారు. ఈ సందర్భంగా డీఐజీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పలు కీలక రికార్డులును క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ఏలూరు పట్టణ కేంద్రంలో ఉన్న ట్రాఫిక్ పాయింట్స్ పై అరా తీసారు. ఈ సందర్భంగా డిఐజి అశోక్ మాట్లాడుతూ వాహనాలు గుర్తించిందేకు అవసరమైన సీసీ కెమెరాలను ముఖ్యమైన కూడళ్ళలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు అతిక్రమించే వారిని గుర్తించి జరిమానాలు విధించడంతో పాటు చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో మద్యం సేవించి వాహనాలు నడేపే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా సిబ్బంది వివరాలు అడిగి వారి యొక్క విధి విధానాలపై అరా తీసారు. ఏలూరు పట్టణంలో ట్రాఫిక్ పోయింట్ పెంచి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా వున్న చోట బారికేడ్లు ఏర్పాటు చేసి వేగం నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చిరిక బోర్డులను ఏర్పాటు చేసి సురక్షితమైన ప్రయాణానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని డిఐజి ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో, సరైన వాహన పత్రాలు లేక పట్టుబడిన వాహనాలను కోర్టు ఆదేశాలు మేరకు వీలైనంత వేగంగా ఆయా వాహనాలను డిస్పోజీల్ చేయాలనీ సూచించారు. ఈ తనిఖీల్లో ఏలూరు రేంజ్ డీఐజీతో పాటుగా ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరి ప్రశాంతి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వర ప్రసాద్, ఏలూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# 803 మద్యం సీసాలు స్వాధీనం

చాట్రాయి, నవంబర్ 11, ప్రభాతవార్త చాట్రాయి మండలం, కృష్ణారావు పాలెం చెక్పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు భాగంగా 803 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు నూజివీడు ఎస్సీబీ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ చెప్పారు. ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి యొక్క ఆదేశాలపై ఏలూరు జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పి ఎన్ సూరి చంద్రరావు ఆధ్వర్యంలో ఎస్. ఇ.బి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ కృష్ణ ధన రాజుకు రాబడిన సమాచారం మేరకు తనిఖీ చేసి పట్టుకున్నట్లు ఆయన వివరించారు. ఈ టీంలోఎస్ఐ అల్లురయ్య, హెడ్ కానిస్టేబుల్ కే.వి.వి సత్యనారాయణ, ఎక్సైజ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మరియు సింగ్ లతో కలిసి చాట్రాయి మండలం కృష్ణారావు పాలెం చెక్ పోస్ట్ వద్ద నూజివీడుకు చెందిన పామర్తి గోపాలకృష్ణ అనే అతని వద్ద సుమారు 100 మద్యము బాటిల్ లను స్వాధీనం చేసుకుని అతనిని విచారించగా అతను ఇచ్చిన సమాచారం మేరకు తెలంగాణ రాష్ట్రము మరియు యానాం కు చెందిన 97 ఫుల్ బాటిల్ లు మరియు



706 క్వార్టర్ బాటిల్ మొత్తం 803 మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకుని అతనిపై నూజివీడు ఎస్. ఇ.బి పోలీస్ స్టేషన్ లో కేసును నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.





నరసాపురం మున్సిపల్ కమిషనర్ పట్టణంలో ఏర్పాటు చేసిన బాణా సంచా దుకాణాలను తనిఖీ చేశారు ఈ మేరకు తగు ఆదేశాలు జారీ చేశారు. జాగ్రత్తలు పాటించాలని ఎలాంటి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభాతవార్త నరసాపురం

# లక్కవరంలో జిల్లా బాలబాలికల ఖోఖో జట్ల ఎంపిక



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : గుంటూరు జిల్లా నరసరావుపేటీలో ఈ నెల 26 నుంచి 28వ తేది వరకు జరిగే 33వ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బాలబాలికల ఖోఖో జట్ల ఎంపిక శనివారం మండలంలోని లక్కవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. 18 పాఠశ్యాలల నుంచి సుమారు 150మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఉత్తమ క్రీడా నైపుణ్యం కనబర్చిన బాలురు 15, బాలికలు 15మందిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కే.పరమానందం, జిల్లా ఖోఖో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఇ.సాంబశివరావు, ఎంస్వీ రంగారావు, జిల్లాలోని 20 మంది పీడీలు, పీఈటీలు పాల్గొన్నారని లక్కవరం హైస్కూలు పీడీ ఎం.ప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో నిబంధనలు పూర్తిగా ఎత్తివేయాలి

వేలేరుపాడు, నవంబర్–11, ప్రభాత వార్త: జర్నలిస్టుల ఇళ్ల స్థలాల మంజూరులో నిబంధనలు పూర్తిగా ఎత్తివేయాలని సిపిఐ మండల కార్యదర్శి బాడిస రాము రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం హర్షణీయం అన్నారు. అందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. అయితే ఇందులో ఉన్న నిబంధనలను పూర్తిగా ప్రభుత్వం సవరించి, ఆంక్షలు అన్నింటినీ ఎత్తి వేయాలని డిమాండ్ చేసారు. అక్రిడేషన్ ఉన్న విలేకరులకు మాత్రమే ఇళ్ల స్థలాలు ప్రభుత్వం ఇస్తున్నదని మన పాత్రికేయ సోదరులు ఆందోళన చెందుతున్నారని, జీతభత్యాలు లేక, విధి నిర్వహణకే అంకితమై ఉన్నవారికి, పదేళ్లకు పైగా పనిచేస్తున్న వారికి, ఎంతో కొద్ది శాతం మంది మాత్రమే చిన్న చిన్న ఇళ్లలోనే జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఎటువంటి నిబంధన లేకుండా





ప్రభుత్వం వారికి వెంటనే ఇవ్వాలని అన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి విలేకరులకు మైదాన ప్రాంతంలో వారు కోరుకున్న చోట ఇవ్వాలని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో విధించిన ఆంక్షలు పూర్తిగా ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు

## సీసీ రోడ్డును పరిశీలించిన వైసీపీ నాయకుడు విద్యాసాగర్


జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక సహకారంతో గత 30 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రోడ్లు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని వైసీపీ సీనియర్ నాయకుడు మేడవరపు విద్యాసాగర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యాసాగర్ శనివారం స్థానిక జేపీ సెంటర్ నుంచి రావూరి జంక్షన్ వరకు రూ.70లక్షలతో నిర్మాణం జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కౌన్సిలర్లు దొంతు మాధవ్, ఎల్‌వీఆర్, నేకూరి కిషోర్, ఉగ్గం ప్రసాద్, చిప్పాడ వెంకన్న, గూడపాటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జీలుగుమిల్లిలో దొంగలు హల్ చల్



జీలుగుమిల్లి, నవంబర్–11, ప్రభాతవార్త:: మండల కేంద్రం జీలుగుమిల్లిలో శుక్రవారం రాత్రి దొంగలు హల్ చల్ చేశారు. స్థానికంగా ఉన్న బజాజ్, హీరో, డ్రింక్ షాపులకు ఉన్న షట్టర్లను బలవంతంగా పగలగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలను తెరిచి నగదును దొంగిలించినట్లు బాధితులు తెలిపారు. చోరీ జరిగిన తీరును జీలుగుమిల్లి పోలీసుల పరిశీలించారు.



# పత్రీజీ జన్మదినం సందర్భంగా ధ్యాన శిక్షణ

పెనుమంత్ర, నవంబర్–11,ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుమంత్ర గ్రామంలో భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు శ్రీమతి సాయిగీతచే నిర్మించిన జగద్గురువు డా.బ్రహ్మర్షి పితామహ పత్రీజీ పిరమిడ్ ధ్యాన మందిరం వద్ద రాజమండ్రి పట్టణానికి చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ బ్రహ్మ విద్వన్మణి శ్రీమతి కల్పనా మూర్తి ఆధ్వర్యంలో బ్రహ్మర్షి పితామహ పత్రీజీ జన్మదినోత్సవ వేడుకలు మరియు ధ్యాన శిక్షణ కార్యక్రమం భూపతిరాజు శ్రీనివాసరాజు సాయిగీత దంపతులు అద్భుతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమతి కల్పనామూర్తి మాట్లాడుతూ ప్రతిరోజు శ్రవణం, సేవ,పఠనంతో పాటుగా బోధన చేయాలని అన్నారు. ఆత్మశక్తితో ఎంతటి కష్టమైన పనినైనా ఎంతో సునాయాసంగా చేయగలమని అన్నారు. ప్రతిఒక్కరూ సకారత్మక ఆలోచనలు చేస్తూ ధ్యానంతో పాటు స్వాధ్యాయం, సజ్జనసాంగత్యం అభ్యాసం చేయాలన్నారు. చక్కని గీతాలాపనతో గంటసేపు అందరితో సామూహిక ధ్యానం చేయించారు. తదుపరి మూర్తి దంపతులతో కేక్ కట్ చేయించి పత్రీజీ




కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ కె.వి.డి.ప్రసాద్, పంజా రాంబాబు, మధు, సతీష్, ప్రసాద్,నాగ ధనలక్ష్మి, లక్ష్మి, మౌనిక, రమా,మంగ తాయారు,మంతెన లక్ష్మి,సత్యవతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దలను ఎదిరిస్తే బహిష్కరణే

లింగపాలెం ప్రభాతవార్త నవంబర్ 11.....గ్రామంలో గౌడ కులస్తుడైన ఈడ శ్రీనివాసరావు కుటుంబాని వెలివేసామని నలుగురు పెద్దలు గ్రామంలోని అందరికీ తెలియపర్చటం.ఈ విషయంపై ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ లో ఈడ.శ్రీనివాసరావు ఫిర్యాదు .... వెలివేసిన ఘటనలో గ్రామ పెత్తందారు ఒక వ్యక్తి ఉన్నాడని గ్రామంలో చర్చ న్యాయం జరగకపోతే మానవ హక్కుల సంస్థను ఆశ్రయిస్తానని విలేకరులకు తెలిపిన ఫిర్యాదుదారు ఈడ శ్రీనివాసరావు.

వార్త

**విలేకరులు కావలెను**

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577

## భక్తులతో కిటకిటలాడిన శ్రీవారి ఆలయం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం సుప్రభాత సేవ, తోమాల సేవ ఇత్యాధి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాలినడకన వచ్చే అయ్యప్పస్వామి, గోవింద స్వాములు వందలాది మంది స్వామివారిని దర్శించుకున్నారు. అష్టోత్తర పూజలు, ప్రత్యేక దర్శనం చేసుకుని, మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆర్డీవో కుంభా అద్దయ్య, వారి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకని, ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు, అర్చకులు నల్లూరి రవికుమారాచార్యులు, ఆలయ మర్యాదలతో వేద పండితుల ఆశీస్సులతో స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాలతో ఆర్డీవోను సన్మానించారు.

## వైకాపా విధానాలపై టిడిపి, జనసేన రచ్చబండ కార్యక్రమం



పెనుమంట్ర, నవంబర్–11, ప్రభాతవార్త: వైకాపా పాలన విధానాలపై తెలుగుదేశం, జనసేన పార్టీలు పార్టీ శనివారం ఆచంట మండలంలో వల్లూరు, భీమలాపురం గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా శనివారం జగన్మోహన్ రెడ్డి పాలనలో అవలంబిస్తున్న అక్రమ విధానాలపై టిడిపి పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ , జనసేన నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా, పేదల జీవితాలు మారాలన్న, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న జనసేన, టిడిపి లకు ప్రజలు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం ఆర్టీసీ బస్సులతో ప్రయాణీకులకు అవస్థలు





జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపోనకు చెందిన బస్సులు తరచూ మరమ్మతులకు గురై రోడ్డుపైనే నిలిచిపోవడంతో ప్రయాణీకులు అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలోనే శనివారం అశ్వారావుపేట రోడ్డులో ఆర్టీసీ బస్సు నిలిచిపోవడమే ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది.

## గ్రంథాలయం వారోత్సవాలు

పెనుమంత్ర, నవంబర్–11, ప్రభాతావార్త: మండలంలోని మార్టేరు రోటరీ మానవతా ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయం అధికారి పి, టీ శివ కుమార్ శనివారం తెలిపారు. నవంబర్–14వ తేదీ నుండి 20వ తేదీ వరకు స్థానిక గ్రంథాలయం లో బాలల దినోత్సవం సందర్భముగా విద్యార్థులకు వ్యాసరచన, పాటలు, జనరల్ నాలెడ్జి, వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 20వ తేదీ ముగింపు సమావేశం ఉంటుందని తెలిపారు.

## వరాలవెంకన్నను దర్శించుకున్న భక్తులు





అత్తిలి – నవంబర్ 11( ప్రభాత వార్త ): శనివారం సందర్భంగా అత్తిలి బాలాజీ వెంకటేశ్వర స్వామిని , ఈదూరు వరాల వేంకటేశ్వరస్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు .అత్తిలి స్వామి కి ఉదయం అభిషేకం , తోమాల సేవ పచ్చ కర్పూర నామంతోఅర్చనలు చేసారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో పూజాదికాలు జరిపారు .. ఈదూరు వరాల వేంకటేశ్వరస్వామి వారిని సుప్రభాత సేవ , తోమాల సేవతో అర్చనలు చేసారు. ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ వారు అన్న సమారాధన జరిపారు.

## ఇంజనీర్ విద్యార్థికి లయిన్స్ క్లబ్ ఆర్థిక సాయం..


ఉండి. నవంబర్11. ప్రభాతవార్త .విద్యలో రాణిస్తూ ఆర్థికంగా వెనుక బడిన విద్యార్థులకు లయిన్స్ క్లబ్ చేయూత ఇస్తుందని ఉండి లయిన్స్ క్లబ్ అధ్యక్షురాలు వేగేశ్న అనంత లక్ష్మి అన్నారు. శనివారం ఉండి పార్క్ వద్ద ఉండి కి చెందిన కొల్లి వరలక్ష్మికి పదిహేను వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ దాతలు లయిన్ కలిదిండి సీతారామరాజు, లయిన్ సత్తి బ్రహ్మారెడ్డి, లయిన్ బుద్ధరాజు సుబ్బరాజు ముందుకు వచ్చి సహకరించినందుకు ధన్యవాదములు తెలిపారు. క్లబ్ వైస్ ప్రెసిడెంట్, గాదిరాజు రంగరాజు, సత్తి బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ సేవలో భాగంగా అనేక సేవలుతో పాటు విద్యార్థులకు కూడా వివిధ సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. క్లబ్ అడ్మిస్ట్రేటర్, మాజీ అధ్యక్షులు రుద్రరాజు నరసరాజు, బుద్ధరాజు సుబ్బరాజు లు మాట్లాడుతూ, గతంలో ఎన్ ఆర్ పి అగ్రహారం కు చెందిన విద్యార్థికి ప్రతీ ఏటా 20వేలు చొప్పున నాలుగేళ్ల పాటు




80వేలు, కలిగొట్ల కు చెందిన విద్యార్థికి ఆర్థిక సహాయంచేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో కలిదిండి సీతారామరాజు భూపతి రాజు హరినాథ్ రాజు, బొండాడ సూర్య బ్రహ్మ నందం తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆకివీడు మండల నూతన కమిటీ నియామకం...


ఆకివీడు. నవంబర్ 11 . ప్రభాత వార్త.: ఆకివీడు మండలం చినకాపవరంలో ఆకివీడు మండల అధ్యక్షుడు అల్లాడి బాలాజీ ఆధ్వర్యంలోజనసేన ఆకివీడు మండల నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమ నీకి ముఖ్య అతిథి గా పిఎసి సభ్యులు కనకరాజు సూరి, ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చనమల్ల చంద్రశేఖర్ హాజరు అయ్యారు. అనంతరం ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుగ నాగరాజు నూతన కార్యవర్గం సభ్యులుచే ప్రమాణస్వీకారం చేయించారు. దీనిలో భాగంగా జనసేన పార్టీ విధి విధానాలకు కట్టుబడి ఉంటా మనీ, పార్టీ అధ్యక్షులు ఆదేశాలు తూచా తప్పక పాటిస్తా మని కార్యవర్గ సభ్యులు ప్రమాణం చేశారు. జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు మండలం నూతన కార్యవర్గ సభ్యులగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఆకివీడు మండలంలో జనసేన పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగించాలని, 2024లో జనసేన తెలుగుదేశం పార్టీ పొత్తులో భాగంగాపవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా చేసి ఉండి నియోజకవర్గం లో జనసేన పార్టీ జెండాను ఎగరవేయాలని



పిలుపునిచ్చారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా అల్లాడి బాలాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా దారపు రెడ్డి కన్నబాబు, ఉపాధ్యక్షులుగా తుమ్మగంటి లక్ష్మణరావు,కటారి నాగేశ్వరరావు, కోపల్లె హనుమా, ప్రధాన కార్యదర్శిగా గవర అనిల్,ఆముదాల సతీష్,షేక్ నదీమ్, వడ్డీ రాజశేఖర్,నక్క నరేష్ నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గవరలక్ష్మి, రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ సభ్యులు తోట వాసు, ఉండి నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ నంద్యాల శివ, బాబి, కాళ్ల మండల అధ్యక్షులు రామాంజనేయులు, పాలకోడేరు మండల అధ్యక్షులు నానాజీ,ఉండి నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యవర్గ సభ్యులు , జన సైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు బిక్షదాతలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీహరిహర సుత అయ్యప్పస్వామి వారి దేవస్థానంలో శనివారం 20వ రోజు బిక్షదాతలు జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన రావూరి కృష్ణ (సాయి సామిల్) అల్లూరి రామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులు, రావిపాటి రామకృష్ణ, యువరాణి, వారి కుమారుడు శ్రీసాయిహర్షిత పుట్టిన రోజు సందర్భంగా అయ్యప్పస్వామి వారి భక్తులకు బిక్షదాతలుగా వ్యవహరించారు. దాతలను ఆలయ కమిటి వారు సత్కరించారు.



## జంగారెడ్డిగూడెం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం శాఖ గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20వ తేది వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని గ్రంథాలయాధికారి పి.దుర్గారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 14న ఉదయం 9 గంటలకు ప్రారంభ సభ జరుగుతుందన్నారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్‌బాబు పాల్గొంటారని, మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన ఆగలక్ష్మి అధ్యక్షతన సభ నిర్వహిస్తున్నామన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు చదరంగం పోటీలు, 15న క్విజ్, 16న మధ్యాహ్నం 1 గంటకు మహిళా సాధికారిత అంశంపై చిత్రలేఖనం, 17న వ్యాసరచన, 18న వక్తృత్వం, 19న లెమన్ అండ్ స్పూన్ పోటీలు స్త్రీలకు, విద్యార్థినులకు, 20న బహుమతి ప్రదానోత్సవం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని లైబ్రేరియన్ పి.దుర్గారావు తెలిపారు.

# రాష్ట్రానికి సీఎం జగనన్నే ఎన్నుకోవాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఈ నాలుగున్నరేళ్ళల్లో గతంలో ఏనాడూ జరగనటువంటి అభివృద్ధి జరిగిందని, తిరిగి మనమంతా జగన్‌ను సీఎంగా ఎను&ఉనకోవాలని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. శనివానెరం స్థానిక 9వ సచివాలయం వద్ద వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈస ందర్భంగా పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల ఫ్లెక్స్ బోర్డును ఆమె ఆవిష్కరించారు. అనంతరం కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్ అధ్యక్షతన సభ జరిగింది. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్‌పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజలందరూ తిరిగి జగన్మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని కోరారు. సభలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మప్పిడి వీరాంజనేయులు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్, కౌన్సిలర్లు కంచర్ల



గీతాకుమారి, ఎల్‌వీఆర్, దొంతు మాధవరావు, వైసీపీ నాయకులు గూడపాటి రాధాకృష్ణ, కంచర్ల విష్ణు, చిప్పాడ వెంకన్న, బత్తిన చిన్న, షేక్ అమీర్, పెసరగంటి త్రిమూర్తులు, పాములపర్తి శ్రీనివాసరావు, నేతాజీ శ్రీను , సొసైటీ మాజీ ప్రెసిడెంట్ వందనపు వెంకటేశ్వరరావు, నేట్రు గణేష్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా పత్రీజీ జన్మదిన వేడుకలు

వీరవాసరం, ప్రభాతవార్త, నవంబర్ 11: వీరవాసరం మండల పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటా ధ్యానయజ్ఞంలో భాగంగా తోటవీధిలో పత్రీజీ జన్మదినోత్సవ వేడుకలు మరియు ఉచిత ధ్యానశిక్షణ కార్యక్రమంను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ కె.వి.డి.ప్రసాద్ పాల్గొని జ్ఞాన బోధ చేసారు. ఈ సందర్భంగా కె.వి.డి.ప్రసాద్ మాట్లాడుతూ ధ్యానం అంటే మన లోపలికి మన ప్రయాణమని, ధ్యానాన్ని ప్రతిరోజు అభ్యాసం చేయాలని, పత్రీజీ స్ఫూర్తితో జిల్లా లో ఎన్నో ధ్యానశిక్షణా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మండలంలో అన్నిగ్రామాల్లోను ధ్యానం విశిష్టతను, శాకాహారం ప్రాముఖ్యతను, పిరమిడ్ శక్తిని తెలియజేసామని, అత్యధిక పిరమిడ్ కలిగినది మన వీరవాసరమేనని అన్నారు. ఈ నెల 19వ తేదిన వీరవాసరం మండల పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ 18వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా మహాకరుణ–శాకాహార ర్యాలీ శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం నుండి ప్రారంభిస్తామని తెలిపారు. అందరితో సామూహిక ధ్యానం



చేయించారు. అనంతరం కె.వి.డి ప్రసాద్ గారి ని వీరవాసరం మండల పిరమిడ్ ధ్యానులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో–ఆర్డినేటర్ వర్రి విశ్వేశ్వరరావు, కృష్ణవేణి, సబ్బారపు వెంకటరావు, కమల, మీసాల శ్రీనివాసులు, సప్పా మీరాబి, సావిత్రి, పైడమ్మ, భార్గవి, నక్కెళ్ళ సీతమ్మ, నక్కెళ్ళలక్ష్మి, బి.రేణుక, నాళం సత్యవతి, ఆదిరెడ్డి గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పీస్ హెూం బాలికలకు బాణ సంచా పంపిణీ.

అత్తిలి– నవంబర్ 11( ప్రభాత వార్త): తణుకు రైల్వే స్టేషన్ రోడ్ వైపు గల సాల్వేషన్ ఆర్మీ పీస్ ఆఫ్ హెూమ్ నందు లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ డిప్యూటీ సెక్రటరీ వావిలాల సరళా దేవి ఆర్థిక పండుగ సందర్భంగా బాలికలకు బాణాసంచా, దేవి మాట్లాడుతూ బాణాసంచా, మిఠాయిలు ఈ చేస్తున్నామని తెలిపారు.బాణాసంచాకాల్చే సమయం అని అన్నారు, ఈకార్యక్రమంలో ఆర్మీ ప్రిన్సిపాల్ శాంతి ప్రసన్న, బూరుగుపల్లి వెంకట్రావు, బూరుగుపల్లి



సహాయం తో స్వర్ణ క్లబ్ ఆధ్వర్యంలో దీపావళి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈసందర్భంగా సరళా హెూం నందు 15 సంవత్సరాల నుండి పంపిణీ లో బాలికల ఆనందమే తనకు అసలైన దీపావళి స్వరాజ్యం, లైన్ లీడర్స్ కె ఎన్ పద్మావతి, వావిలాల లలిత తదితరులు పాల్గొన్నారు

# బాణాసంచా దుకాణాల పరిశీలన



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలో ఏర్పాటు చేసి, విక్రయిస్తున్న దీపావళి బాణాసంచా విక్రయ దుకాణాలను శనివారం సాయంత్రం ఏలూరు డీటీసీ డీఎస్పీ ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణానికి దుకాణానికి మధ్య మూడు మీటర్ల దూరం ఉండాలని, నిబంధనల ప్రకారం మందుగుండు సామాగ్రిని విక్రయించాలని దుకాణదారులకు సూచించారు. దుకాణ అనుమతి పత్రాలను, దుకాణాల వద్ద ఏర్పాటు చేసిన అగ్నిప్రమాద నియంత్రణ పరికరాలను పరిశీలించారు. తగు జాగ్రత్తలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీఎస్పీ ప్రభాకర్ వెంట జంగారెడ్డిగూడెం సీఐ రాజేష్ ఉన్నారు.

# వేల్పూరు లో భవిష్యత్ ష్యూరిటీ కార్యక్రమం



.అత్తిలి – నవంబర్ 11( ప్రభాత వార్త ):తణుకు మండలం వేల్పూరు గ్రామంలో ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ నాయకత్వంలో వచ్చేటటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు . వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పడుతున్న ఇబ్బందులు తెలియజేశారని అన్నారు. యువత భవిష్యత్తును కాపాడ్డానికి చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ రాబోయే రోజుల్లో యువగళం పేరుతో ఒక పథకాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు. యువతకు ఉద్యోగులు వచ్చేవరకు నిరుద్యోగులు అందరికీ 3000 రూపాయలు యువగళం నిధి పేరుట నిరుద్యోగ భృతి అందించడం జరుగుతుందని తెలియజేశారు. మహిళలు యువత అందరు కూడా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కొత్త ప్రభుత్వం రావాలని ఆకాంక్షిస్తున్నారని సందర్భంగా తెలియజేశారు. సీనియర్ నటులు చంద్రమోహన్ అకాలమరణం తెలుగు సినీ ప్రేక్షక లోకానికే కాకుండా ప్రతి ఒక్కరికి చాలా బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి నరేంద్ర ప్రసాద్, గుణ్ణం శ్రీదేవి, గుణ్ణం హరి వెంకట్ రాజారావు, రెడ్డి జయశ్రీ, పారిచర్ల బేబీ రాణి, చుందూరి సాయి శిరీష, చుందూరి జగదీశ్వరి, గుణ్ణం నవ్య తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం ఆజాద్ చిరస్మరణీయుడు



భీమవరం నవంబరు 11 ప్రభాతవార్త :దేశంలో విద్యా రంగం అభివృద్ధికి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా రెవిన్యూ అధికారి కె కృష్ణవేణి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధులు, భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా రెవిన్యూ అధికారి అంజలి ఘంటించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ మౌలానా అజాద్ సేవలు నిరుపమానమని తెలిపారు. స్వాతంత్ర సంగ్రామంలో జాతి కోసం విశేషంగా కృషి చేశారన్నారు. భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని ఆమె వివరించారు. ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ముస్లింల అభ్యున్నతి, దేశ ప్రజల ఐక్యతకు ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారత రత్న అవార్డు ప్రకటించిందన్నారు. మౌలానా ఆజాద్ పేరిట ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని హైదరాబాదులో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. వీరు స్వరాజ్య పోరాటంలో చాలా సార్లు జైలుకు వెళ్ళారని, హిందు - ముస్లింల ఐక్యత కొరకు చాలా పాటుపడిన గొప్ప మహనీయుడని ఆమె అన్నారు. " అల్ హిలాల్ " పత్రికను ప్రారంభించారని, " ఇండియా విన్స్ ఫ్రీడమ్ " అనే ప్రముఖ గ్రంథాన్ని రచించారని, ఒక విశ్వ విద్యాలయాన్ని స్థాపించారని ఆమె అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత దేశం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా రెవిన్యూ అధికారి కె .కృష్ణవేణి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా .డి.మహేశ్వర రావు, ఉభయ గోదావరి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఏవో యం శ్రీనివాస రావు, సూపర్డెంటు హెచ్ వి శేషు మూర్తి,ప్రధాన మంత్రి 15 సూత్రాల పథకం సభ్యులు,జిల్లా ప్రెసిడెంటు షేక్ రబ్బానీ, క్రిస్టియన్ మైనారిటీ సభ్యులు మరియు 15 సూత్రాలు పథకం సభ్యులు బిషప్ ప్రసాద రాజు,భీమవరం ముస్లిం మైనారిటీ వైస్ ప్రెసిడెంటు యస్ కె అన్సారీ, నాయకులు యండి సలీం, యండి నిజాముద్దీన్, షేక్ గౌస్, తదితర మైనారిటీ నాయకులు, కలెక్టరు కార్యాలయ వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళను హత్య చేసిన ముద్దాయి అరెస్టు



పోలవరం ప్రభాత వార్త.11 : పోలవరం గ్రామం బాపూజీ కాలనీ లో నివాసం ఉంటున్న -కొండ రెడ్డి కులమునకు చెందిన సంకురు బుజ్జమ్మ, వయస్సు 39 అను ఆమెను తో సహజీవనం నేపథ్యంలో ఆమెతో ఉంటున్న ఇదే మండలం పైడి పాక గ్రామానికి చెందిన దూదేకుల కులమునకు చెందిన షేక్ సుభాన్, వయస్సు 35 అనే అతను, మృతురాలు దగ్గరకు చేరనివ్వట్లేదు అనే ఈర్ష్య, ద్వేషం, అనుమానం తో శుక్రవారం ఉదయం పథకం ప్రకారం మృతురాలి ఇంటికి వెళ్ళి ఆమెతో గొడవ పెట్టుకుని, మృతురాలి కొడుకు ఇంట్లో లేని సమయం చూసి ముద్దాయి తనతో తెచ్చుకున్న స్టీల్ చాకుతో ఆమెపై విచక్షణ రహితంగా దాడిచేసి పొడిచి హతమార్చాడు అని మృతురాలి కొడుకు శంకర బాబు ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే స్పందించి జిల్లా ఎస్పీ శ్ డి మేరీ ప్రశాంతి ఉత్తర్వుల మేరకు ఏలూరు డిఎస్పీ ఈ. శ్రీనివాసులు దర్యాప్తు చేపట్టి సాక్ష్యాధారములు సేకరించి మృతురాలిని షేక్ సుభాన్ (35) హత్య చేసినట్లు ప్రాథమికంగా నిర్ధారించడమైనది. శనివారం ముద్దాయిని అరెస్ట్ చేసి అనంతరం జంగారెడ్డిగూడెం మేజిస్ట్రేటు కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసు దర్యాప్తులో పోలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ . కె. విజయ బాబు పోలవరం యెస్.ఐ. పవన్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చింతలపూడి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



చింతలపూడి ప్రభాతవార్త నవంబర్ 11... సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ డిమాండ్ ఈరోజు సిపిఐ రాష్ట్ర బృందం చింతలపూడి మండలంలో ఎండిపోయిన పొలాలను వర్షాభావం తక్కువ వల్ల పండిన ధాన్యాన్ని పరిశీలన చేయడం కోసం పాత చింతలపూడి సమ్మెట వారి గూడెం మల్లాయగూడెం గ్రామాల్లో పర్యటించారు ఈ సందర్భంగా సమ్మటివారిగూడెం గ్రామంలో రావలె రాజా ఉలవ రాఘవరావు వనమాల శ్రీను మల్లయ్య గూడెం గ్రామంలో వెల్ది రవీంద్ర టంగుటూరి రామ్మోహన్రావు మిర్యాల శ్రీనివాసరావు వీరి పొలాల్లో పర్యటించి మీరు పెట్టిన పెట్టుబడి ఎంత ఇప్పుడున్న పరిస్థితుల్లో వీరికి పండిన ధాన్యం ఎంత అనే వివరాలను సిపిఐ రాష్ట్ర బృందం అడిగి తెలుసుకుంది ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ చింతలపూడి మండలాన్ని తక్షణం కరువు మండలం గా ప్రకటించాలని ఎకరానికి పాతికవేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సర్వే నెంబర్ ఆధారంగా పంట నష్టపరిహారాన్ని వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు ఉమ్మడిగా సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి జమలయ్య మాట్లాడుతూ వాతావరణం పరిస్థితులు వల్ల ఎకరానికి 30 బస్తాలు ధాన్యం దిగుబడి వచ్చే దానికి ఇప్పుడు పండిన ధాన్యం ఐదారు బస్తాల కన్నా ఎక్కువగా పండిన పరిస్థితి లేదని పండిన ధాన్యాన్ని మొత్తం గ్రేడ్లతో సంబంధం లేకుండా ప్రభుత్వమే ఆర్బికే ద్వారా కొనుగోలు చేయాలని ఈ ధర కింటాకు మూడు వేల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిపిఐ జిల్లా కార్యదర్శి మనవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి అయి ఉంటే ఈరోజు చింతలపూడి మండలానికి ఇంత కరువ పరిస్థితి వచ్చేది కాదని తక్షణం చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి చింతలపూడి మండలం లో ఉన్న అన్ని చెరువులకు అనుసంధానం చేసి సాగునీరు త్రాగునీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు తక్షణం రైతాంగం పండించిన పంటలను ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలు త్వరగా ఏర్పాటు చేయాలని సర్వే నెంబర్ ఆధారంగా పంట నష్ట పరిహారం గుర్తించాలని కోరారు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పనులు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పుడున్న కరువు పరిస్థితుల్లో వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించి వారిని ఆదుకోవాలని చింతలపూడి నగర పంచాయతీ అయిన సందర్భంగా గత మూడు సంవత్సరాలుగా ఉపాధి హామీ కూలీలకు చింతలపూడి పట్టణంలో ఉపాధి ఆపేశారని ఇప్పుడున్న పరిస్థితుల్లో తక్షణం చింతలపూడి పట్టణంలో ఉపాధి కూలీలకు ఉపాధి పని కల్పించి రోజుకి 600 రూపాయలు వేతనం 200 రోజులు పని కల్పించాలన్నారు ముందుగా పాత చింతలపూడిలో ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలన చేశారు ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘంజిల్లా కార్యదర్శి దంతా కృష్ణ సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య సహాయ కార్యదర్శి తుర్లపాటి బాబు సిపిఐ మండల సమితి సభ్యులు ఎస్కే మస్తాన్ ఏపీ రైతు సంఘం నాయకులు తక్కెళ్ళ పాటి ప్రసాద్ తాడిగడప మాణిక్యాలరావు రావెళ్ల హనుమంతరావు ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ తోర్లపాటి రాజు తదితరులు పాల్గొన్నారు

## దీపావళి సందర్భంగా మందు గుండు సామాన్ల షాపులు వద్ద భద్రత ప్రమాణాలు పాటించాలి



లింగపాలెం ప్రభాతవార్త నవంబర్ 11....లింగపాలెం మండలం ధర్మాజీగూడెం పోలీస్ సబ్ఇన్స్పెక్టర్ చెన్నారావు దీపావళి సందర్భంగా లింగపాలెం మండల ప్రజలకు ముందస్తు శుభాకాంక్షలు తెలుపుతూ, భద్రత ప్రమాణాలు దృష్టిలో ఉంచుకొని పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి. దీపావళి పర్వదినాన టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. మండలంలో టపాసులు ఎక్కడైనా అక్రమంగా విక్రయిస్తున్నా, నిల్వ ఉంచినా డయల్ 100 గాని, స్థానిక పోలీసు స్టేషన్ లో గాని సమాచారం అందించాలి ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారులకు సూచన సూచించిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోని నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలి చిన్న పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదు

## గంజాయి కేసులో ముద్దాయి అరెస్ట్



జీలుగుమిల్లి-ప్రభాతవార్త : గంజాయి కేసులో ముద్దాయిని అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్ఐ చంద్రశేఖర్ శనివారం తెలిపారు. వివరాలు ప్రకారం గతంలో జరిగిన గంజాయి అక్రమ రవాణా లో మొగ్గ రామారావు-ఏ-03 అను వ్యక్తి కేసులో ఉన్నాడు. ముద్దాయి తప్పించుకొని తిరుగుతుండగా శనివారం మండలంలోని తాటియాకుల గూడెం కనకదుర్గమ్మ గుడి వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. ముద్దాయిది ఉమ్మడి విశాఖపట్నం జిల్లా రోలుగుంట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన వాడని తెలిపారు. అరెస్ట్ అయిన ముద్దాయి ప్రస్తుతం రాజమండ్రిలో నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు.

## మాజీ సర్పంచ్ కౌరు వెంకటేశ్వరావుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజిబాబు



వీరవాసరం, ప్రభాతవార్త, నవంబర్ 11: మండలంలోని నౌడూరు గ్రామ మాజీ సర్పంచ్ కౌరు వెంకటేశ్వరరావుని భీమవరం మాజీ శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు శనివారం పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన కౌరు వెంకటేశ్వరరావుని అంజిబాబు పరామర్శించారు. ఆరోగ్య సమస్యలను గురించి అడిగి ప్రస్తుత ఆరోగ్యస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కడలి మృత్యుంజయుడు, బొల్లంపల్లి ప్రసాదు, కౌరు భాస్కరరావు, కడలి నెహ్రూ, కవురు శివకృష్ణ, వీరవల్లి సురేష్, వీరవల్లి బాబ్జి, యాలబండి పుల్లయ్య, మేకా సుబ్బారావు, సంబలదీవి కనకం, కౌరు సత్యనారాయణ, కౌరు మధు తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ యంత్రాల మొదటి దశ పరిశీలన పూర్తి : కలెక్టర్ వెంకటేష్

ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీలను ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జిల్లాలో అక్టోబరు 16న మొదలైన ఈవిఎంల ఫస్ట్ లెవల్ చెకింగ్ శుక్రవారంతో పూర్తయిందన్నారు. ఏలూరు జిల్లాకు నూతనంగా కేటాయించబడిన బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ ల మొదటిస్థాయి తనిఖీ బెంగుళూరుకు చెందిన భారత్ ఎలక్ట్రానిక్ ఇంజనీర్లు తనిఖీ చేశారు. జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో అక్టోబరు 16వతేదీన ప్రారంభించబడి ఈనెల 10వ తేదీన మాక్ పోల్ నిర్వహించడం ద్వారా మొదటిస్థాయి తనిఖీ కార్యక్రమం ముగిసిందన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న 5545 బ్యాలెట్ యూనిట్లు తనిఖీ చేయగా 5494 పనిచేస్తున్నాయన్నారు. 4421 కంట్రోల్ యూనిట్లను తనిఖీ చేయగా 4406 పనిచేస్తున్నట్లు గుర్తించారన్నారు. 5297 వివిప్యాట్ లు తనిఖీ చేయగా 5254 పనిచేస్తున్నట్లు గుర్తించారన్నారు. మొదటిస్థాయి తనిఖీల అనంతరం 51 బియు, 15 సియు, 43 వివిప్యాట్లు పనిచేయని యంత్రాలను తిరిగి బెంగుళూరుకు పంపడం జరుగుతుందన్నారు. మొదటిస్థాయి తనిఖీ కార్యక్రమానికి డిఆర్డిఏ పిడి డా. ఆర్.విజయరాజు పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

## నూకాలమ్మ చీరకు వెండి వితరణ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం శ్రీనూకాలమ్మ వారి వెండి చీర నిమిత్తం శుక్రవారం బోడెం మోషేరాజు, వెంకటలక్ష్మి దంపతులు ఆరు తులాలు, కలుం సింగరాజు, ప్రమీల దంపతులు నాలుగు తులాలు, లంకె దుర్గారావు (విజయవాడ) వెండి గొలుసు, పింద్రా రామకృష్ణ (అలపాడు) వెండి గిన్నెను అందజేశారని ఆలయ కమిటి చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) తెలిపారు. ఆలయ కమిటి సభ్యులు, ఆలయ మేనేజర్ చిటికెల రాంబాబు పాల్గొన్నారు.

# దీపం పథకంతో 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం - తోట సీతారామలక్ష్మి



భీమవరం నవంబర్ 11 ప్రభాతవార్త : భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పథకాల లద్దీదారుల నమోదు కార్యక్రమాన్ని భీమవరం పట్టణం 20,24 వార్డులలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన భీమవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ 2024 ఎన్నికలలో తెదేపా జనసేన సంయుక్త పార్టీలు అధికారంలోకి వచ్చిన వెంటనే భవిష్యత్తు గ్యారెంటీలోని వాగ్దానాలను అమలు చేయడంతోపాటు రాష్ట్ర అభివృద్ధికి పురోగతికి సమన్వయంతో పరస్పర సహకారంతో సమిష్టి కృషితో అన్ని సంక్షేమ పథకాలను అమలుచేస్తూ దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని తెలిపారు. క్లస్టర్ ఇంచార్జ్ మాజీ వైస్ చైర్మన్ మెంటే గోపి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే మహిళలందరికీ జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేయవచ్చన్నారు. క్లస్టర్ ఇంచార్జ్ మాజీ కౌన్సిలర్ ఎద్దు యేసుపాదం మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వహయాంలో పేదల కోసం నిర్మించిన టిట్కో గృహాలను వైసిపి ప్రభుత్వం లబ్ధిదారులకు నేటి వరకు స్వాధీన పరచకపోవటం వల్ల పేదప్రజలందరూ వైసీపీ ప్రభుత్వంపై అగ్రహంతో ఉన్నారని రానున్న ఎన్నికలలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు యూనిట్ ఇన్చార్జీలు మాదాసు కనకదుర్గ పాపోలు ఏడుకొండలు టిడిపి నాయకులు నేదునూరి గంగాధర్ దొంగ వెంకటేశ్వరరావు బండి రాజేష్ మండవల్లి ఈశ్వర్ యూనిట్ మరియు బూత్ ఇన్చార్జీలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపండి

## -ఏలూరు టూ టౌన్ పీస్ ను తనిఖీ చేసిన డీఐజీ, ఎస్పీలు



ప్రభాతవార్త-ఏలూరు : అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపి శాంతిభద్రతలు పరిరక్షించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఏలూరు రేంజ్ డిఐజి జివిజి.అశోక్ కుమార్ అన్నారు. శనివారం ఏలూరులోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ను వార్షిక తనిఖీల్లో భాగంగా ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ డీఐజీకి టూ టౌన్ పోలీస్ సిబ్బంది గౌరవ వందనం చేశారు. ముందుగా టూ టౌన్ పోలీస్ స్టేషన్లు క్షుణ్ణంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ఫిర్యాదారులకు సిబ్బంది అందించే సేవలపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డ్స్ లను పరిశీలించి, పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ లో సీజ్ చేయబడిన వాహనాలు మొదలైన వాటి గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఐజీ అశోక్ మాట్లాడుతూ కీలక కేసులు గుర్తించి స్పీడ్ ట్రయల్ ద్వారా నిందితులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి, పేకాట, క్రికెట్ బెట్టింగ్ లపై ఉక్కు పాదం మోపాలని, కీలక కేసులను గుర్తించి వాటిని సాక్షాదారాలతో నిరూపించి నిందితులకు కఠిన శిక్ష పడే విధంగా కృషి చేయాలని సూచించారు. స్టేషన్ పరిధిలో గంజాయి రవాణా, క్రయ విక్రయాలు, పేకాట, క్రికెట్ బెట్టింగ్ లపై నిరంతర నిఘా కొనసాగించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గల వివిధ ప్రాంతాలలో మాదక ద్రవ్యాల వినియోగం, వాటి చెడు ప్రభావం, వాటిని వినియోగించిన వారికి విధించే శిక్షల గురించి ప్రజలు, విద్యార్థులకు అవగాహన కలిగించి వాటికి దూరంగ ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోగలరు. ఎన్డిపిఎల్ కేసులలో పెండింగ్ లో ఉన్న వారెంట్ లను ఎప్పటికప్పుడు అమలు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ లపై ప్రత్యేక దృష్టి సారించి వారి కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగించాలని స్పష్టం చేశారు. బీట్స్ బాగా పెంచి స్టేషన్ పరిధిలో జరిగే రెగ్యులర్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టి సారించి దొంగతనాలను పూర్తిస్థాయి నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. జూదం, అక్రమ మద్యం తయారీపై నిఘా ఉంచాలని, అసాంఘిక కార్యకలాపాలు, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించే ప్రసక్తేలేదని హెచ్చరించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ వారికి అవసరమైన సేవలందించి పోలీస్ శాఖపై మరింత నమ్మకం ఏర్పరిచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐజితో పాటు ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, ఏలూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్, ఎస్ఐ సాధిక్, శుభ శేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమంతో కూడిన అభివృద్ధిని అందిస్తున్న సీఎం జగన్ : జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే



ప్రభాతవార్త-ఏలూరు : మౌలిక వసతుల కల్పనకు సీఎం జగన్మోహన రెడ్డి కృషి చేస్తున్నారని, సంక్షేమంతో కూడిన అభివృద్ధి పాలన రాష్ట్రంలో అందిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు ఎమ్మెల్యే కొటారు అబ్బయ్య చౌదరి అన్నారు. పెదపాడు మండలం సత్యవోలులో జిల్లా వైసిపి బిసి సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు కుటుంబ సభ్యులు దానం చేసిన ఎకరం భూమిలో 43.6 లక్షలతో నిర్మించిన సచివాలయం, 21.8 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను శనివారం ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే కొటారు అబ్బయ్య చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఇచ్చిన హామీలే కాక ఇవ్వని హామీలను కూడా నెరవేర్చి సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను ప్రజలకు మరింత చేరువ చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుల మాటలు ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని రానున్న ఎన్నికల్లో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గెలుస్తున్నారని అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని పార్టీ జెండా ఆవిష్కరించి గ్రామంలో అందించిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి ఈ కార్యక్రమం నిర్వహించారు. పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ కెయస్ యస్.సుబ్బారావు, డ్వామా పీడీ రాము, డివిజనల్ డవలప్మెంట్ అధికారి ఎబివిపి.లక్ష్మి, దెందులూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అప్పన్న ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ల సతీష్ చౌదరి, సొసైటీ అధ్యక్షులు అక్కినేని రాజశేఖర్, మండల సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపి, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కత్తుల రవి, సర్పంచ్ రంభ ఉమ మహేశ్వరి, దెందులూరు జడ్పీటిసి నిట్టా లీలా నవకాంతం, స్థానిక వైసిపి నాయకులు వైకుంఠపు ధనుంజయ్, సొంగల ఉమ మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



ఆశ్వీయుజ శుక్ల త్రయోదశి మొదలు దీపావళి ఉత్సవం ప్రారంభం అవుతుంది. నరకాసుర వధానంతరం సత్యభామ సాధించిన విజయానికి లోకంలో చీకట్లు పోయి వెలుగులు ప్రారంభం కాబడ్డాయి. అజ్ఞానాందకారంలో మునిగిన ప్రపంచాన్ని వెలుగులతో నింపే సాంప్ర

# దివ్య వెలుగుల దీపావళి

దాయమే దీపావళి ఉత్సవం లేదా పండుగగా మనం జరుపుకుంటున్నాము. వళీ అనగా వరుస క్రమం. దీపావళి అనగా దీపముల వరుస. త్రయోదశి రోజున ఇంటి యజమాని దీర్ఘ ఆయుష్షుతో జీవించటానికి దక్షిణం వైపు ఆకాశం కనిపించే విధంగా మట్టి ప్రమిదలో ఆముదంతో మూడు వత్తులతో దీపం పెట్టాలి. యమధర్మరాజు అశీర్వాదంతో గృహయజమాని శతాయువు పొందుతాడు. దీపానికి క్రింద వరిపిండితో ముగ్గువేసి దీపం పెట్టి, ఆ నూనెలో ప్రకృతి ప్రసాదించిన ఒక చిన్న గవ్వ వేసి ఆ దీపం వెలుగులు ఆకాశం చూస్తున్నట్లు పెట్టాలి. ఈ త్రయోదశిని ధన త్రయోదశి అని కూడా పిలుస్తారు. స్వర్ణం ఇంటికి వస్తే లక్ష్మీదేవిని వస్తుందనే భావనతో ఎంతోకొంత బంగారం ఈ మధ్య కొనుగోలు చేస్తున్నారు. ఈ సంప్రదాయన్ని మీ అనుకూలంగా పాటించవచ్చును. రెండవరోజు చతుర్ధశి నాడు ఇల్లు శుభ్రం చేసుకుని రంగవల్లులు తీర్చిదిద్ది పనికిరాని, వాడిని సామాన్లను గృహం నుంచి వేరుచేసి, పిల్లల తలకు నువ్వుల నూనె వ్రాసి, దీవించి, తదుపరి అభ్యంగన స్నానం చేయించి, నూతన వస్త్రములు ధరింప చేసి పిండివంటలతో భోజనం పెట్టాలి. సాయంత్రం ద్వారబంధానికి ఎదురుగా రెండు క్రొత్త మట్టి ప్రమిదలతో కుడి ఎడమలుగా దీపం పెట్టాలి. జీవితంలో వచ్చే ఆనంద ఆగమనానికి సంకేతంగా టపాసులు కాల్చి దీపావళి పండుగను ఆహ్వానించాలి. అమావాస్య ఉదయమే సూర్యుడు ఉదయించకూడా గృహస్తులు నిద్రలేచి, అభ్యంగన స్నానం చేసి గ్రహరాజుకి నమస్కరించి మహాధనలక్ష్మి యని కలశతోగాని, లేక సంప్రదాయాన్ని అనుసరించిగాని లక్ష్మీనారాయణ ప్రతిమతో కుబేర ముగ్గులో స్థాపించి పూజాదికాలు చేసి శక్తికి తగినట్లుగా నైవేద్యం సమర్పించాలి.

**ఓం యక్షేశాయ విద్మహే వైశ్రవణాయ ధీమహీ!**
**తన్నో లక్ష్మీ ప్రచోదాత్ !!**

అనే మంత్రాన్ని 108 సార్లు జపం చేయాలి.

శ్రీ మహావిష్ణువు వామనావతారమెత్తి బలి చక్రవర్తిని పాతాళానికి పంపించాడు. అయినప్పటికి బలి శ్రీహరినే సదా ధ్యానించినందుకు విష్ణువు సంతోషించి బలి చక్రవర్తికి ఒక గొప్పవరం ప్రసాధించాడు. ఆ వరం కారణంగా ప్రతి సంవత్సరం దీపావళి రోజున బలి చక్రవర్తి పాతాళం నుంచి భూలోకానికి వచ్చి ఆ ఒక్క రోజు పరిపాలిస్తాడు. కనుక ఆహ్వానించినట్లువుతుంది. ఆ



విధంగా ధనలక్ష్మి ఐశ్వర్య ప్రదాతగా అనుగ్రహించి మనలను ఆశీర్వదిస్తుంది. ముందుగా తులసికోట వద్ద కార్తీకదామోదరాయనను అని దీపం పెట్టి అందరికీ అందుబాటులో వుండే ఊసిరిక దీపం పెట్టాలి. ఇది లక్ష్మీ నారాయణులకు అత్యంత ప్రీతతికరమైనది. ఇది కూడా మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన పని ఆ చిన్నారుల తీపి తింటున్నప్పుడు వారి మనసుపడే ఆనందమే ధనలక్ష్మి ఆశీర్వాదం. పూజలో కరివేరు లేక గన్నేరు తామర, సన్నజాజి, విరజాజి, చామంతులు, గులాబీలు, నీలిరంగు పుష్పాలు వాడవచ్చు. కనకాంబరం బంతి పూలను పూజలో వాడరాదు. అలంకరణలో వాడుకో వచ్చును. పూజను మంత్రపూర్వకంగా గాని, శ్లోక పూర్వకంగాగాని చేసుకోవచ్చును పూజ పూర్తి అయిన తరువాత యధాశక్తి పలు రకాల నైవేద్యాలు సమర్పించాలి. చక్కటి కర్పూర హారతిని సమర్పించి, ఆ కర్పూర హారతి ఇల్లంతా తిప్పాలి ప్రసాదాన్ని భక్తి శ్రద్ధలతో ఇంటిలోని వారంతా స్వీకరించి ధనలక్ష్మి అమ్మవారి కృపకు పాత్రులు కావాలి. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పిల్లలతో టపాసులు కాల్పించి ఇల్లంతా వెలుగులతో నింపాలి. కొన్ని ప్రాంతాలలో అర్ధరాత్రి సమయంలో మహాలక్ష్మికి పరమాన్నం నైవేద్యం సమర్పించే సాంప్రదాయం కూడా వుంది. ఇంటిలో అందరిలో ఆనందోత్సాహాలను నింపే పండుగ కాబట్టి ఉత్సాహంగా కలిసి మెలిసి చేసుకోవాలి టపాసులు కాల్చే క్షణంలో ప్రకృతిని ధ్వని కాలుష్యం, పొగ కాలుష్యం నుంచి కాపాడుకోవడం అందరి బాధ్యతగా గుర్తుంచుకోవాలి. అంతేకాకుండా ఇంటిలోని లేదా మన చుట్టు పక్కల ఉండే ముసలివారి లేదా రోగుల పరిస్థితిని కూడా గమనించుకోవాలి. మనం జరుపుకునే పండుగ ఇతరులకు నరకప్రాయం కారాదు. సర్వత్ర సమతౌల్యం పాటిస్తూ పండుగ జరుపుకుంటే సర్వభూత క్షేమన్ని కాంక్షిస్తూ పండుగ జరుపుకుంటే తప్పక మన ఇంటిలో సర్వ సౌభాగ్యాలు వెల్లువిరుస్తా యనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆనందోత్సాహాలతో దీపావళి జరుపుకుని మరునాటి నుండే రాబోయే కార్తీక మాస ఉత్సవాలకు సిద్ధం కావాలి.

**కేదారేశ్వర వ్రతం :** ఈ మాసమందు ఆచరించు ముఖ్యమైన వ్రతము కేదారేశ్వర వ్రతము. కృతయుగమున శంకరుని భార్యఐన దాక్షాయణి తన తండ్రి మహా యజ్ఞము చేయుచున్నట్లు తెలుసుకున్న ఆమె, తండ్రి నుంచి ఆహ్వాన రాకపోయిన పుట్టింటి యజ్ఞ మునకు వెళ్లి తండ్రి అవామానించుటచే అచటనే దగ్గమై పర్వతరాజు గర్భమున పార్వతిగా జన్మించినది. ఆ సమయమున శివుని తిరిగి వివాహమాడి, ఆమె శంకరానుగ్రహము కొరకై కేదారవ్రతం ఆచరించెను. తరువాత దుష్యంత మహారాజు శకుంతలను వివాహమాడి కూడా ముని శాపమున ఆమె తన భార్యయన్న విషయమే మరచిపోయి 'నీవు నా భార్యవు కాదని' తిరస్కరింప ఆమె తనయందారోపింపబడిన నిందతొలగుటకును, నిజమును ప్రభువు గుర్తించుటకును ఈ కేదారవ్రతం ఆచరించిన ఆమె కోరికలు ఫలించినవి నాటి నుండి నేటి వరకు నా వ్రతము సకల వర్ణములవారును జేసి ఔహిక భోగమునుండి తుదకు శివసాన్ని ధ్యము పొందుచుండిరి. అమావాస్య నాటి దీపాల వెలుగులలో చీకటిని పోగొట్టి మనలో విక్షిప్తమైన అజ్ఞాన మనే నరకాసురుడిని తొలగించి యోగ దీపావళిగా చేసి, యోగజ్ఞాన దీపాలను వెలిగించి ఈ కలియుగంలో సత్యయుగాన్ని స్థాపిద్దాం మరియు కేదారేశ్వర వ్రతమును ఆచరించి సద్గతులను పొందుదాం.

- డాక్టర్ దేవులపల్లి పద్మజ

# నరకాసురుని వధ




**ఆశ్వయుజ బహుళ చతుర్దశి నరక చతుర్ధశిగా ప్రసిద్ధి పొందింది.** నరకాసురుడునే రాక్షసుడు చెలరేగి సాధు జనాలను పీడిస్తూ దేవ, మర్త్య లోకాలలో సంక్షోభాన్ని కలిగిస్తుంటాడు. కృతయుగంలో హిరణ్యాక్షుని వధించిన వరాహ స్వామికి, భూదేవికి అసుర సంధ్యా సమయంలో జన్మిస్తాడు నరకడు. అతడు లోక కంటకుడైనా మహావిష్ణువు వధించరాదని, తల్లియైన తన చేతిలోనే మరణించేలా వరం పొందుతుంది భూదేవి. మహావిష్ణువు ద్వాపర యుగంలో శ్రీకృష్ణ భగవానునిగా అవతరించి నప్పుడు భూదేవి సత్యభామగా జన్మిస్తుంది. అప్పటికి నరకాసురుడు లోక కంటకుడై చేస్తున్న ఆధర్మకృత్యాలను అరికట్టడానికి సత్యభామా సమేతంగా తరలి వెళ్తాడు శ్రీకృష్ణుడు. వారి మధ్య జరిగిన భీకర సంగ్రామంలో భూదేవి అంశ అయిన సత్యభామ శరాఘాతాలకు మరణిస్తాడు నరకుడు. తన పుత్రుని పేరైనా కలకాలం నిలిచి ఉండేలా చేయమని సత్యభామ ప్రార్థించడంతో ఆ రోజు నరక చతుర్థశిగా పలువబడుతుందని వరం ప్రసాదిస్తాడు శ్రీకృష్ణుడు. నరకుని చెరనుండి సాధుజనులు, 'పదహారువేలమంది రాజకన్యలు విడిపించబడ్డారు, ధర్మం సుప్రతిష్ఠమైంది. నరకాసుని పీడ విరగడైందన్న సంతోషంతో ఆ మరుసటి రోజు ప్రజలు సంబరాలు జరుపుకుంటారు. ఈ సంబరాలు జరుపుకునే రోజు అమవాస్య కావడంతో, చీకటిని పారద్రోలుతూ ప్రజల దీపాలతో తోరణాలు వెలిగించి, బాణాసంచా కాల్చి వేడుక చేసుకున్నారు. కాలక్రమంలో అదే దీపావళి పర్వదినంగా మారింది. ❑

కొన్ని పండగల్లో చిన్నారులదే సందడంతా! ఇక దీపావళి అంటే చెపేదిఏముంది? వారం రోజుల ముందు నుంచే పిల్లలు టపాసులు కాల్చి హడావుడి చేస్తుంటారు. ఈ సంతోషాలు మనకి చేదు జ్ఞాపకాలుగా మిగలకూడదంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందే..

- దీపాలు, కొవ్వొత్తులు, విద్యుత్తు లైట్లతో ఇంటిని అందంగా అలంకరిస్తాం. వీటితో పొంచి ఉండే ప్రమాదం గురించి పిల్లలకి

# టపాసులతో జాగ్రత్త



తగిన జాగ్రత్తలు చెప్పాకే వాళ్లని బయటకు వదలాలి. అలాగే చిన్నారులకు వదులుగా ఉండే కాటన్ దుస్తుల్లే వేయండి. జుట్టుని వదిలేయకుండా జడ అల్లేయండి. అప్పుడే ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.

- టపాసులు కాల్చడం సరదాగానే ఉంటుంది. కానీ కాలుష్యం మాటేంటి. శబ్ద, వాయు కాలుష్యాన్ని నివారించే దిశగా ఈతరాన్ని సిద్ధం చేద్దాం. విలున్నంతవరకూ కాలుష్య రహిత దీపావళిని చేసుకొనేలా ప్రోత్సహిద్దాం. పెంపుడు జంతువులకీ, పెద్దవాళ్లకి ఇబ్బంది కలగ కుండా తక్కువ శబ్దం చేసేవి, పొగ వెదజల్లని టపాసులనే ఎంచుకొమ్మని పిల్లలకి నచ్చ చెప్పాలి. వారు మీ పర్యవేక్షణలోనే టపాసులు వెలిగించేలా కనిపెట్టుకుని ఉండండి. చిన్న చిన్న గాయాలైతే ఉపశమనం కోసం బర్నాల్ వంటివాటిని అందుబాటులో ఉంచుకోవడం చాలా అవసరం.
- నాలుగు టపాసులు కాల్చడం.. ఆ రసాయనాలు అంటిన చేతులతోనే స్వీట్లు తినడం చేస్తుంటారు పిల్లలు. తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకున్నాకే తినేలా వాళ్లని సిద్ధం చేయాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే పండగ ఆనందం రెట్టింపు అవ్వదూ! ❑

# దీపావళికి స్వీట్లు..



దీపావళి సందర్భంగా ఇళ్లల్లో చేసిన స్వీట్లు.. 'న్ను తినవా..?' అంటూ ఊరిస్తున్నాయి. కనీసం నన్ను టేస్ట్ చేయవా అని రెచ్చగొడుతున్నాయి. ఓవైపు నోరూరించే స్వీట్లు.. తిందామంటే డయాబెటిస్. మరెలా..?

- డయాబెటిస్ సమస్య వెన్నాడు తున్నా.. తీపి ముట్టుకోకుండా ఈ పండుగను హ్యాపీగా జరుపుకోవచ్చు. పండుగ రేపే.
- చాక్లెట్ తినాలనిపిస్తే.. డార్క్ చాక్లెట్ తినండి. ఇందులో చక్కెర కంటెంట్ తక్కువగా ఉంటుంది.
- స్వీట్స్ తో పాటు సాయంత్రం కాగానే ఇంట్లో స్పైసీ స్నాక్స్ కూడా ఊరిస్తూ ఉంటాయి. ఊహూ.. వాటి ముఖం కూడా చూడొద్దు. వాటి బదులు వాల్ నట్స్, ఎండిన వత్తనాలు, పండ్లతో మీ కడుపు నింపుకోండి. మీరు తినే భాగ్యం ఆ స్నాక్స్ లేదనుకుని వదిలేయండి.
- మీరు ఏది తిన్నా.. ఎంత తిన్నా.. ఉదయం (వీలైతే సాయంత్రం కూడా ( నడకకు వెళ్లడం మాత్రం మానొద్దు. రోజుకు కనీసం 30 నిమిషాలపాటు వ్యాయామం చేయడం మరిచిపోవద్దు. ఇవిపాటిస్తూ పండుగను హ్యాపీగా జరుపుకోండి. ❑



# ఇల్లంతా వెలుగుల సందడి !

**ఇల్లూ.. వాకిలీ వెలుగులతో నిండిపోతూ దీపా వళి చూడముచ్చటగా ఉంటుంది కదా!** కానీ ఆ అలంకరణకే మనం చాలా కష్టపాల్సి ఉంటుంది. పండగ శ్రమలా ఉండొద్దు. ఇల్లూ కళకళలాడాలా? అయితే ఈ చిట్కాలు ప్రయత్నించేండి.

1. ఫర్నీచర్ ఒక చోట నుంచి మరో పక్కకి మార్చేయండి. ఆపై కిటికీలకు కాస్త ముదురు రంగు కర్టెన్లు వేశారంటే చాలు. కొత్త కళ వచ్చేస్తుంది. ఇక సోఫాల్లోని దిండ్లకు కాంతిమతమైన రంగుల కవర్లు వేశారంటే లుక్కే మారిపోతుంది. 2. మూలల్లో పచ్చని కుండీలు ఉంచి, చుట్టూ పూలనూ సర్దితే చాలు. అక్కడక్కడా దీపాలు పెట్టండి చూడముచ్చటగా ఉంటుంది. 3.గోడలకి రంగు రంగుల చున్నీలను ఎగుడు దిగుడుగానో.. భిన్న ఆకారాల్లోనో వేలాడదీసినా కొత్తగా ఉంటుంది. లేదంటే హాలు గోడంతా భిన్న రంగుల పూలను అంటించుకుంటూఏ వెళ్లండి. అదీ కొత్తగానే ఉంటుంది. 4. ముగ్గు కోసమంటూ నానా తిప్పలు పడొద్దు. రెడీమేడ్ ముగ్గు స్టిక్కర్లనో, పూలనే ముగ్గులా అమర్చో దీపాలను ఉంచినా చక్కగా ఉంటుంది. ఇక మెట్లకు ఇరు వైపులా దీపాలను ఉంచి చుట్టూ పూల రెక్కలను వేయండి. ప్రత్యేకంగా కనిపిస్తాయి. 5. ఎక్కువ స్థలం లేకపోతే హాలు మధ్యలో చిన్న టేబుల్ వేయండి. ఒక రాగి పాత్రలో నీళ్లు పోసి పూలరెక్కలు, నీటిలో తేలే క్యాండిళ్లను వెలిగించి ఉంచండి. అక్కడక్కడా సెంటెడ్ క్యాండిళ్లను వెలిగిస్తే ఇల్లంతా పరిమళాలతో నిండిపోతుంది. తాజాగానూ అనిపిస్తుంది.

# అందాల ఉప్పాడ పట్టు..



పండగైనా, ప్రత్యేక సందర్భం ఇంకేదైనా.. పట్టు చీర కట్టందే పడతి మనసు మురవదు. సంప్రదాయంగా కనిపిస్తూ, ఆధునికంగా ఆకర్షించగలిగేవి ఉప్పాడ సిల్క్ చీరలే. వీటిల్లో విభిన్నమైన డిజైన్లతో..









# పూల కొత్త వెలుగులు

దీపాలంటే ఎప్పుడూ మట్టితో చేసినవేనా! ఈసారి కాస్త కొత్తగా ప్రయత్నించండి. ఇత్తడితో చేసిన పూల దివ్వెలు, జెడ్, క్రిస్టల్స్, చెక్కతో చేసిన దీపాలు మార్కెట్లో సందడి చేస్తున్నాయి ఓసారి ప్రయత్నించి చూడంఇ. ఇంటికి కొత్త భోభన తీసుకురండి.













# పండగ వేళ ఆ సమస్యలు లేకుండా..

పండగల సమయంలో ముఖ్యంగా పిండి వంటల్ని ఆస్వాదించే విషయంలో అస్సలు రాజీపడరు కొంతమంది . తమకు నచ్చిన స్వీట్స్, డీప్ ఫ్రై చేసిన వంటకాల్ని మనసారా ఆస్వాదిస్తుందాం. ఇవి తినేటప్పుడు బాగానే ఉంటాయి. కానీ.. ఆ తరువాత అజీర్తి , కడుపుబ్బరం.. వంటి మసస్యలు మొదలవుతాయి. అందుకే ఈ



**సమయంలో నచ్చినవి మితంగా తీసుకుంటూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఈ క్రమంలో పండగ సీజన్లో ఇలాంటి అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలంటే ఏం చేయాలో చూద్దాం రండి.**

సాధారణంగా భోజనం ముందు నీళ్లు తాగకూడదంటారు. కానీ ప్రత్యేక సందర్భాల్లో ఎక్కువ తినేస్తామేమో అనే భయం ఉంటే ఏదైనా తినే ముందు కొన్ని నీళ్లు తాగడం వల్ల ఎక్కువ తినకుండా జాగ్రత్తపడచ్చు. శరీరాన్నీ హైడ్రేటెడ్గా ఉంచుకోవచ్చు. అంటున్నరు నిపుణులు. అలాగే రోజంతా మధ్యమద్యలో నీళ్లు తాగుతూ ఉండడం మాత్రం మర్చిపోవద్దు. ఈ క్రమంలో కాఫీ, శీతలపానీయాలు, కాక్టెయిల్స్, వంటి వాటికి దూరంగా ఉండాలి.

- పండగ సందర్భంగా– స్పెషల్స్ లేకపోతే ఎలా అని అవీ ఇవీ బయటి నుంచి తెచ్చుకోవడం కాకుండా ఇంట్లోనే తయారుచేసుకోవాలి. అప్పుడే ఆరోగ్యంగా ఉండగలుగుతాం.
- అన్నిటికన్నా ముఖ్యం వంటకాలు ఎంత బాగున్నా సరే మితంగానే తినాలి.
- పండగరోజు తీసుకున్న ఆహారం వల్ల మన శరీరంలో చేరిన విషతుల్యాలను మరుసటి రోజు తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి. అలాకాకుండా పండగ రోజు కొన్ని పదార్థాలు మిగిలిపోయాయి కదా అవి తీసుకుందాం అనుకుంటే.. అజీర్తి కడుపుబ్బరం.. వంటి సమస్యలు తప్పవు! ఒకవేళ ఈ సమస్యలు బాధిస్తుంటే గుల్కండ్ తీసుకోవాలి.
- అలాగే పండగైనా సరే రోజూ చేసే వ్యాయామాలు చేయడం మాత్రం మర్చిపోవద్దు. ❑

# విటమిన్ సి లోపాన్ని..



**మనం రోజు తీసుకునే ఆహారంలో తక్కిన పోషకాలతో పాటు విటమిన్ సి చాలా అవసరం.** ఇది చర్మం, రక్తనాళాలు, ఎముకలను ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడుతుంది. కానీ తీసుకునే భోజనంలో విటమిన్ సి లోపించడం వల్ల కొన్ని రకాల సమస్యలు తలెత్తుతాయి. వాటి సంకేతాలు ఏ విధంగా ఉంటాయో చూద్దాం..

- శరీరం అలసట, పాలిపోయిన చర్మం, శ్వాస ఆడకపోవటం, ఐరన్ లోపం, కీళ్లనొప్పులు వంటి సమస్యలు విటమిన్ సి లోపం కారణంగా జరుగుతుంటాయి.
- కండరాలు బలహీనంగా, శారీరక బలం తగ్గటం శరీరంలో విటమిన్ సి లోపం ఉండటానికి సూచన. దంత సమస్యలు, చిగుళ్ల వాపు, రక్తస్రావం వంటివికూడా కొన్ని సార్లు కనిపిస్తుంటాయి. దానికీ ఇదే కారణం.
- శరీరంలో కావాల్సిన విటమిన్ సి లేకపోతే గాయాలు నయం కావడానికి చాలా సమయం పడుతుంది. చర్మం పొడి బారటం, గరుకుగా మారటం, జుట్టు చివర్లు చిట్లిపోవడం, గోళ్లు పెరగకపోవటం వంటివి జరుగుతాయి. ❑

**వాణిజ్యం**

# ముహూరత్ ట్రేడింగ్‌కు మూడు స్టాక్స్

**ముంబై, నవంబరు 11:** సంవత్ 2079లో భారత స్టాక్ మార్కెట్లు గ్లోబల్ మార్కెట్లను అధిగమించి మెరుగైన పనితీరున కనబరిచాయి. ఇదే ధోరణి సంవత్ 2080లో కూడా కొనసాగాలని ఇన్వెస్టర్లు కోరుకుంటున్నారు. ఈ క్రమంలో భారతీయుల సెంటిమెంట్లకు అనుగుణంగా ఎన్ఎస్ఇ, బిఎస్ఇ నవంబరు 12 అంటే ఆదివారం రోజున ఒక గంట పాటు ప్రత్యేకంగా ముహూరత్ ట్రేడింగ్ నిర్వహిస్తుంది. ఈ సమయంలో షేర్ల క్రయవిక్రయాలు చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధి లభిస్తుందని హిందువులు ప్రధానంగా నమ్ముతారు. అందుకే ఈ సమయంలో ఎంతో కొంత మొత్తంతో తమ పెట్టుబడు లను ప్రారంభిస్తుంటారు. కొత్త సంవత్సరానికి ఏ కంపెనీ లను తమ పెట్టుబడి కోసం ఎంచుకోవాలో తెలియక చాలా మంది సతమతమవుతున్నారు. ఈ క్రమంలో జియోజిత్ ఫైనాన్షియల్‌సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సతీష్ మీనన్ మధ్యస్థ, దీర్ఘకాలిక పెట్టుబడిదారులను దృష్టిలో పెట్టుకుని రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లను కొనుగోలుకు అనుకూలమైనవిగా పేర్కొన్నారు. రిలయన్స్ విషయానికి వస్తే జియో ప్లాట్‌ఫారమ్‌లకు పెరుగుతున్న చందాదారులు, డేటా ట్రాఫిక్, వ్యయ సామర్థ్యాలు, దేశవ్యాప్తంగా 5జి సేవలు, జియో ఎయిర్ ఫైబర్, పెరిగిన గ్యాస్ ఉత్పత్తి సానుకూల అంశాలుగాఉన్నాయి. దీంతో ఒక యేడాదిలో షేరుకు రూ.2,641ని టార్గెట్ ధరగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. జిఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌లో సీనియర్ విపి-రీసెర్చ్ అయిన నిఖిల్ కపూర్ కూడా రిల్‌ని సిఫార్సు చేస్తూ రూ.2,900 టార్గెట్ ధరగా పేర్కొన్నారు. బ్రోకరేజ్ తన రెండవ పేరుగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకును ఎంచుకుంది. ప్రస్తుతం నికర వడ్డీ మార్జిన్ దిగజారినప్పటికీ సమీప కాలంలో క్రమంగా రికవరీ బాటపడుతుందని అంచనా వేస్తున్నట్లు మీనన్ పేర్కొన్నారు. గృహ రుణాలను అందించే వ్యాపారాన్ని హెచ్‌డిఎఫ్‌సిలో విలీనం మధ్యస్థ, దీర్ఘకాలికంగా ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. దీంతో హెచ్‌డిఎఫ్‌సి షేరుకు రూ.1,964ను టార్గెట్ ధరగా పేర్కొన్నారు. ఇక చివరగా జెఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌లో సీనియర్ విపి-రీసెర్చ్ అయిన నిఖిల్ కపూర్ ఎల్అండ్‌టి షేర్లపై సానుకూలతను వ్యక్తం చేశారు. దేశీయ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, మధ్యప్రాచ్యం నుంచి ఆర్డర్ ఇన్‌ఫ్లో స్థిరమైన ఊపందుకోవడం వల్ల ప్రయోజనాలను అందిస్తుందని అంచనావేశారు. దీంతో కంపెనీ షేర్లకు రానున్నయేడాదిలో రూ.3,430 టార్గెట్‌ధరగా పేర్కొన్నారు.



# కోల్ ఇండియాకు లాభాల పంట

**ముంబై, నవంబరు 11:** ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రభుత్వ రంగ ఇంధన దిగ్గజం కోల్ ఇండియా పటిష్ట ఫలితాలు సాధించింది. జులై-సెప్టెంబరు రెండవ త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభం 13శాతం పెరిగి రూ.6,800 కోట్లకు చేరింది. అధిక అమ్మకాలు ఇందుకు సహకరించాయి. గతేడాది ఇదే కాలంలో రూ.6,044 కోట్లు ఆర్జించింది. వాటాదారులకు షేరుకి రూ.14.25 చొప్పున తొలి మధ్యంతర డివిడెండ్‌ను బోర్డు ప్రకటించింది. కాగా మొత్తం అమ్మకాలు కూడా రూ.27,539 కోట్ల నుంచి రూ.29,978 కోట్లకు చేరింది. అయితే మొత్తం వ్యయాలు 9శాతం పెరిగి రూ.26వేల కోట్లను దాటాయి. ఈ కాలంలో ఇంధన కొనుగోలు ఒప్పందంలో భాగంగా ఒక్కో టన్ను బొగ్గుకు సగటున దాదాపు రూ.1,542 చొప్పున లభించినట్లు కంపెనీ వెల్లడించింది. దేశీయ బొగ్గు ఉత్పత్తిలో 80శాతం వాటాను ఆక్రమిస్తున్న కంపెనీ తాజా సమీక్షా కాలంలో 157.42 మిలియన్ టన్నులను ఉత్పత్తి చేసింది. గతేడాది రెండవ త్రైమాసికంలో 139.23 ఎంటీ బొగ్గు మాత్రమే ఉత్పత్తయింది. ఇక అమ్మకాలు కూడా 154.53 ఎంటీ నుంచి 173.73 ఎంటీకి జంప్ చేశాయి. ఈ యేడాది 780 ఎంటీ విక్రయాలను కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్న విషయం విదితమే.

# దేశంలో ఉద్యోగ కల్పన పెరగాలి: రఘురామ్ రాజన్



**న్యూఢిల్లీ, నవంబరు 11:** భారతదేశ ఆర్థిక వ్యవస్థ స్థిరమైన వృద్ధికి సంబంధించిన సంకేతాలు కనిపిస్తున్నాయని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశానికి తగినంత ఉద్యోగాలను సృష్టించడానికి 8శాతం కంటే ఎక్కువ వేగంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. 'జనాభా అవసరాలు, ఉద్యోగాల ఆవశ్యకతను బట్టి మనం 8శాతం నుంచి 8.5శాతం వేగంతో ముందుకు వెళ్లాలి. ఇతర దేశాలతో పోలిస్తే 6శాతం నుంచి 6.5శాతం వద్ద ఆర్థిక వృద్ధి బలంగా ఉంది. కానీ మన ఉద్యోగాల అవసరానికి సంబంధించి ఇది ఇప్పటికీ కొంత నెమ్మదిగా ఉందని నేను భావిస్తున్నాను ఎందుకంటే మన దగ్గర చాలా మంది యువకులు ఉపాధి పొందవలసి ఉంది' అని రఘురామ్ రాజన్ చెప్పారు. భారత్ విస్తరణ ఇతర ప్రధాన ఆర్థిక వ్యవస్థల కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, దేశం ప్రతి సంవత్సరం శ్రామికశక్తిలో చేరే మిలియన్ల మంది ప్రజలకు తగినంత ఉద్యోగాలను సృష్టించడం లేదన్నారు. ముంబైకి చెందిన రీసెర్చ్ సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం, మొత్తం నిరుద్యోగిత రేటు అక్టోబర్‌లో 10.05శాతానికి పెరిగిందని ఇది రెండేళ్ల కంటే ఎక్కువ అని తెలిపారు. హెచ్ఎస్‌బిసి అంచనా ప్రకారం దేశం రాబోయే 10 సంవత్సరాలలో 70 మిలియన్ల కొత్త ఉద్యోగాలను సృష్టించవలసి ఉంటుందని గుర్తు చేశారు. 7.5శాతం వృద్ధితో ఉద్యోగాల సమస్యలో మూడింట రెండు వంతుల సమస్య మాత్రమే పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. వచ్చే యేడాది జరిగే ఎన్నికలలో మూడోసారి అధికారంలోకి రావాలని కోరుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అధిక నిరుద్యోగం కూడా ఆందోళన కలిగించే అంశంగా రాజన్ అభిప్రాయపడ్డారు. చైనా, వియత్నాంతో సహా ఇతర సమర్థవంతమైన ఉత్పాదక దేశాలతో పోటీపడేలా దేశం తన శ్రామికశక్తికి శిక్షణ ఇవ్వాలని రాజన్ అన్నారు.

# చెల్లాచెదురైన టెక్కీల ప్లాన్స్..

**ముంబై, నవంబరు 11:** గడచిన యేడాది కాలంగా మారిపోయిన అంతర్జాతీయ పరిస్థితులు అన్ని వర్గాలు, వ్యాపారాలు చేస్తున్న వారిని తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ప్రస్తుతం టెక్ ఉద్యోగుల విషయంలో ఏ రోజు ఎలా ఉంటుందో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. యేడాది క్రితం వరకు మంచి జీతం, కంపెనీ బెనిఫిట్స్, జాయినింగ్ బోనస్ అంటూ రకరకాల మొత్తంగా ఆఫర్లతో చాలా మంది తక్కువ కాలంలోనే ఎక్కువ కంపెనీలకు మారుతుండేవారు. దీంతో కంపెనీల్లోని మానవ వనరుల విభాగం అవసరం మేరకు సకాలంలో ఉద్యోగులను నియమించుకోవడం కోసం నానా తంటాలు పడేవి. వాస్తవానికి కరోనా మహమ్మారి సమయంలో ఈ సమస్య పీక్స్‌కి వెళ్లింది. అధిక ఉద్యోగ అవకాశాలు తక్కువ మంది నిపుణులు అందుబాటులో ఉండడంతో చాలా మంది ఆఫర్లను బట్టి కంపెనీలను మారుతూ పోయారు. మరికొందరైతే దొరికిందే ఛాన్స్ అన్నట్లుగా రెండు, మూడు కంపెనీలకు ఏకకాలంలో పనిచేస్తూ చివరికి యాజమాన్యాలకు దొరికిపోయారు. ఈ క్రమంలో గత ఆర్థిక సంవత్సరం 2021-22లో దేశంలోని టాప్ 4 ఐటి సేవల కంపెనీ ఉద్యోగుల నమోదు దాదాపు మూడు రెట్లు పెరిగి 2.4 లక్షల మంది ఉద్యోగులకు చేరుకుంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో టిసిఎస్ ఒక్కటే లక్ష మందికి ఉపాధి కల్పించింది. ఆ కాలంలో ఉద్యోగి టర్నోవర్ రేటు అధికంగా ఉంది. ఈ రేటు మరింత పెరుగుతుందన్న అంచనాతో పెద్ద టెక్ కంపెనీలు వీలైనంత ఎక్కువ మంది ఉద్యోగులను నియమించుకున్నాయి. అయితే అకస్మాత్తుగా వచ్చిన రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ప్రపంచ ఆర్థిక మాంద్యం టెక్ కంపెనీల కలలను చెల్లాచెదురు చేశాయి. దీంతో ప్రాజెక్టులు తగ్గిపోవడంతో కంపెనీలు ఖర్చులను తగ్గించుకునేందుకు ఉద్యోగుల నియామకాలను నిలిపివేశాయి. పైగా ఎక్కువ మంది బెంచ్‌పై కొనసాగుతున్నారు. అనేక ప్రపంచ స్థాయి కంపెనీలు లక్షల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపేశాయి. ఇటీవలి త్రైమాసికాల్లో కొన్ని కంపెనీలు మొత్తం ఉద్యోగుల సంఖ్య తగ్గుముఖం పట్టినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఆఫర్ లెటర్లు ఇచ్చి వారినే ఆన్ బోర్డు చేయకుండా అనేక నెలల నుంచి కంపెనీలు వారిని వేచి ఉండేలా చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల కారణంగానే పారిశ్రామిక వృద్ధి మందగించడంతో ఉద్యోగుల అట్రిషన్ రేటు బాగా తగ్గిందని కార్పొరేట్ అట్రిషన్ రేటు తగ్గుదల గురించి ఐటి గ్రోత్ కన్సల్టెన్సీ కాటలిన్స్ట్ భాగస్వామి రామ్ కుమార్ రామమూర్తి పేర్కొన్నారు. గతాన్ని పరిశీలిస్తే దేశంలోని కొన్ని ఐటి కంపెనీల్లో 8 త్రైమాసికాల్లో ఉద్యోగుల టర్నోవర్ 25 నుంచి 40 శాతంగా నమోదైంది. అంటే దాదాపు 40-50శాతం మంది ఉద్యోగులు కంపెనీలు మారారు.



# పెరుగుతున్న సైబర్ మోసాలు..

**ముంబై, నవంబరు 11:** టెక్నాలజీలో ముందుకు దూసుకుపోతున్నామని సంతోషించాలో, దాని వినియోగంతో ప్రజలను మోసగిస్తున్న విధానాలను చూసి బాధపడాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. భారత్‌లో సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నట్లు మోకాఫీ స్కామ్ మెసేజెస్ రీసెర్చ్ తెలిపింది. ఇ-మెయిల్, సాధారణ మెసేజ్‌లు, సోషల్ మీడియా ద్వారా ప్రతిరోజూ దాదాపు 12 నకిలీ, మోసపూరిత సందేశాలు ప్రజలు అందుకుంటున్నట్లు వెల్లడించింది. ఫేక్ జాబ్ నోటిఫికేషన్లు, ఆఫర్లు, బ్యాంకు అలర్ట్స్ వంటి వివిధ రూపాల్లో మోసగాళ్లు చెలరేగిపోతున్నట్లు పేర్కొంది. తద్వారా కోట్లాది రూపాయలను దోచేస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో సర్వే చేయబడిన వ్యక్తుల్లో 64శాతం మంది జాబ్ స్కామ్‌ల బారినపడగా, 52శాతం మంది బ్యాంకు అలర్ట్స్ పేరిట మోసాలకు బాధితులుగా మారినట్లు మోకాఫీ గుర్తించింది. అయితే 60శాతం మంది తమకు వచ్చిన మెసేజ్‌లను స్కామ్ సందేశాలుగా గుర్తించకపోయామని తెలిపినట్లు చెప్పింది. హ్యాకర్లు, మోసగాళ్లు ఏఐ టెక్నాలజీని ఉపయోగించడమే ఈ ధోరణికి కారణమని అధ్యయనం తేల్చింది. 'అందివచ్చిన సాంకేతికతను వినియోగించి ఎటువంటి అక్షరదోషాలు, లోపాలు లేకుండా అత్యంత నమ్మశక్యంగా మెసేజ్‌లు పంపిస్తున్నట్లు అధ్యయనంలో పాల్గొన్న వ్యక్తులు చెప్పారు. స్కామ్ సందేశాన్ని గుర్తించడం కంటే రూబిక్స్ క్యూబ్‌ను పరిష్కరించడం తమకు సులభమని 73శాతం మంది భారతీయులు నమ్ముతున్నారు' అని కూడా అన్నారు. అంతేకాకుండా సగటు భారతీయుడు వారానికి 105 నిమిషాలు మెసేజ్‌లు, ఇ-మెయిల్, సోషల్ మీడియా ద్వారా పంపిన సందేశాలు నిజమా లేదా నకిలీవా అని సమీక్షించడానికి, ధృవీకరించడానికి వెచ్చిస్తున్నట్లు అధ్యయనం వెల్లడించింది.



# 11.5 కోట్ల పాన్ కార్డులు డీయాక్టివేట్

**న్యూఢిల్లీ, నవంబరు 11:** దేశంలో పన్నుల వసూళ్లను పెంచేందుకు, ఆర్థిక నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆధార్‌తో పాన్‌కార్డును లింక్ చేయాలనే నిబంధన తీసుకొచ్చింది. అలా చేయకపోతే పాన్‌కార్డులను బ్లాక్ చేస్తామని హెచ్చరించింది. ఆధార్-పాన్ లింకింగ్‌కు కొంత గడువు ఇచ్చిన కేంద్రం, దానిని పలుమార్లు పెంచుతూపోయింది. అయినప్పటికీ కొందరు అశ్రద్ధ చేశారు. దీంతో దాదాపు 11.5 కోట్ల పాన్‌కార్డులను డీయాక్టివేట్లు చేసినట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సిబిడిటి) తెలిపింది. ఆర్‌టిఐ చట్టం ద్వారా అడిగిన ప్రశ్నకు ఈ మేరకు సమాధానం ఇచ్చింది. ఇటీవల భారీ మొత్తంలో ఫేక్ జిఎస్‌టి క్లెయిమ్స్ బయట పడిన నేపథ్యంలో ఈ 11.5 కోట్ల కార్డుల ప్రామాణికతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దేశంలో మొత్తం 70.24 కోట్ల మందికి పాన్‌కార్డులు ఉన్నాయి. వారిలో 57.25 మంది తమ పాన్ కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేసుకున్నారు. ఈ యేడాది జూన్ 30తో ఇందుకు చివరి గడువు ముగిసింది. కాగా మిలిగిన 12 కోట్లకు పైగా పాన్‌కార్డులు ఆధార్‌తో లింక్ కాలేదు. దీంతో వాటిలో 11.5 కోట్ల కార్డులు డీయాక్టివేట్ చేయబడినట్లు సిబిడిటి స్పష్టం చేసింది.




# పాక్‌పై ఇంగ్లండ్ ఘన విజయం

## 93 పరుగుల తేడాతో గెలుపు

## ఇంటిదారి పట్టిన పాక్ జట్టు

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త** వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను డిఫెండింగ్ ఛాంపియన్ గెలుపుతో ముగించింది. కోల్‌కతా వేదికగా శనివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 93 పరుగుల తేడాతో ఇంగ్లడ్ ఘన విజయం సాధించింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 338 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో పాక్ 43.3 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ అయింది. అఘా సల్మాన్ 45 బంతులకు 51 పరుగులతో అర్థ సెంచరీ, 6 ఫోర్లు, 1 సిక్స్ చేశాడు. కెప్టెన్ బాబర్ అజామ్ 45 బంతుల్లో 38 పరుగులు, 6 ఫోర్లు, మహ్మద్ రిజ్వాన్ 51 బంతుల్లో 36 పరుగులు, 2 ఫోర్లు తో భారీ స్కోరు చేయడంలో విఫలమయ్యారు. చివర్లో హారిస్ రౌవూఫ్ 23 బంతుల్లో 35 పరుగులు, 3 ఫోర్లు, 3 సిక్సర్లుతో పోరాడి ఓటమి అంతరాన్ని తగ్గించాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో డేవిడ్ విల్లే 3, మొయిన్ అలీ 2, ఆదిల్ రషీద్ 2, అట్కిసన్ 2, క్రిస్ వోక్స్ 1 వికెట్ దక్కించుకున్నారు. భారీ లక్ష్య ఛేదనలో పాకిస్థాన్‌కు రెండో బంతికే షాక్ తగిలింది. అబ్దుల్ షఫిక్ ఒక్క పరుగు కూడా చేయకుండా 2 బంతులతో డకౌటయ్యాడు. మూడో ఓవర్లో మరో ఓపెనర్ ఫఖార్ జమానా 9 బంతుల్లో ఒక్క పరుగుతో పెవిలియన్ చేరాడు. బాబర్ అజం, రిజ్వాన్‌లు కాసేపు పోరాడినా పెద్దగా రాణించ లేకపోయారు. వీరిద్దరూ 51 పరుగుల పార్ట్‌నర్‌షిప్ చేశారు. ఇక వీరూ భారీ స్కోరు చేయడంలో విఫలమయ్యాడు. బాబర్‌ను అట్కిసన్ వెనక్కి పంపగా, రిజ్వాన్‌ను మొయిన్ క్లీన్ బౌల్డ్ చేశాడు. సౌద్ షకీల్ 29 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. చివర్లో రౌఫ్ 35 పరుగులు, షహీన్ అఫ్రిదీ 25 పరుగులు చేయగా, వోక్స్, రౌఫ్ వికెట్ తీయడం వల్ల పాకిస్థాన్ జట్టు ఓటమి ఖరారైంది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 337 పరుగులు చేసింది. టాపార్డర్ నుండి మిడిలార్డర్ బ్యాటర్ల వరకూ అందరూ ఈ మ్యాచ్‌లో సమిష్టిగా రాణించారు. ఓపెనర్లు డేవిడ్ మలన్ 39 బంతుల్లో 31 పరుగులు, 5 ఫోర్లు చేయగా, జాని బెయిర్ స్టో 61 బంతుల్లో 59 పరుగులు, 7 ఫోర్లు, 1 సిక్స్, జో రూట్ 72 బంతుల్లో 60 పరుగులు, 4 ఫోర్లు, బెన్ స్టోక్స్ 76 బంతుల్లో 84 పరుగులు, 11 ఫోర్లు, 2 సిక్స్‌లు, జోస్ బట్లర్ 18 బంతుల్లో 27 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, హ్యారీ బ్రూక్ 17 బంతుల్లో 30 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్స్‌లు చేసి రాణించారు. ఆఖర్లో డేవిడ్ విల్లే 5 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్స్‌తో సహా 15 పరుగులు చేశాడు. పాక్ బౌలర్లలో హారీస్ రౌఫ్ 3, మహ్మద్ వసీమ్ 2, షహీన్ అఫ్రిది 2, ఇఫ్తికార్ 1 వికెట్ పడగొట్టారు.




# వన్డేలో ఆస్ట్రేలియా ఘన విజయం

## వరల్డ్ కప్‌లో ఏడో సారి బంగ్లాదేశ్ పరాజయం

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. బంగ్లాదేశ్‌పై 8 వికెట్ల తేడాతే 307 పరుగులు చేసి వన్డేలో వరుసగా ఏడో విజయాన్ని నమోదు చేసింది. మహారాష్ట్రలోని పుణే వేదికగా శనివారం జరిగిన ప్రపంచ కప్ చివరి డబుల్ హెడర్ తొలి మ్యాచ్‌లో తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా జట్టు ఆస్ట్రేలియా ముందు 306/8 పరుగుల లక్ష్యాన్ని నిర్దశించింది. దీన్ని ఆసీస్ 44.4 ఓవర్లలోనే ఛేదించింది. ఇటీవల ఆఫ్గానిస్తాన్‌పై గ్లైన్ మ్యాక్స్‌వెల్ విధ్వంసాలు మరచిపోకముందే ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ మిచెల్ మార్ష్ 132 బంతుల్లోనే 17 బౌండరీలు, 9 భారీ సిక్సర్ల సాయంతో 177 పరుగులు చేసి అజేయంగా నిలిచి అభిమానులను అలరించాడు. డేవిడ్ వార్నర్ 61 బంతుల్లోన 53 పరుగులు, 6 ఫోర్లు చేయగా, స్టీవ్ స్మిత్ 64 బంతుల్లో 63 పరుగులతో 4 ఫోర్లు, 1 సిక్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. భారీ ఛేదనలో ఆసీస్ మూడో ఓవర్లోనే ఓపెనర్ ట్రావిస్ హ ఎడ్ 10 పరుగులు చేసేటప్పటికే వికెట్‌ను కోల్పోయింది. ఆ తర్వాత వార్నర్, మార్ష్‌లు రెండో వికెట్‌కు 122 పరుగులు జోడించారు. వార్నర్ నిష్క్రమించినా మార్ష్ బంగ్లాదేశ్ బౌలర్లను చితకొట్టాడు. 37 బంతుల్లోనే అర్థ సెంచరీ చేసిన మార్ష్ 87 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. సెంచరీ తర్వాత మార్ష్ వీర విహారం మరో స్థాయికి వెళ్లింది. దొరికిన బంతిని దొరికినట్లు బౌండరీ లైన్ దాటించిన మార్ష్ 117 బంతుల్లోనే 150 పరుగుల మార్కు దాటాడు. మరో ఎండ్‌లో స్మిత్ కూడా రెచ్చిపోవడంతో ఆసీస్ స్కోరు బోర్డు రాకెట్ వేగాన్ని తలపించింది. ఈ ఇద్దరూ బాదడంతో ఆస్ట్రేలియా లక్ష్యానిన 44.4 ఓవర్లలోనే ఛేదించింది. కాగా వరల్డ్ కప్‌లో దారుణ ప్రదర్శన చేస్తున్న బంగ్లాదేశ్ ఎట్టకేలకు చివర్లో గాడితో పడినట్లు కన్పించినా ఈ మెగా టోర్నీలో వరుసగా 7 పరాజయాలన్ని చవి చూసింది. అయితే ఆస్ట్రేలియాతో జరిగిన తమ చివరి మ్యాచ్‌లో సత్తా చాటి భారీ స్కోర్ చేసింది. ఈ మెగా టోర్నీలో బంగ్లా పులులు 300 పరుగుల మార్క్‌ను అందుకోవడం ఇదే మొదటిసారి. బంగ్లా ఓపెనర్లు తంజిద్ హసన్ 34 బంతుల్లో 36 పరుగులు, 6 ఫోర్లు చేయగా, లిట్టన్ దాస్ 45 బంతుల్లో 36 పరుగులు, 5 ఫోర్లతో శుభారంభం చేశారు. తొలి వికెట్‌కు 76 పరుగులు జోడించి గట్టి పునాది వేశారు. అయితే స్వల్ప వ్యవధిలోనే ఈ ఇద్దరూ పెవిలియన్ చేరడంతో బంగ్లా స్కోర్ నెమ్మదించింది. ఆ తర్వాత హృదయ్‌తో కలిసి శాంటో ఇన్నింగ్స్‌ను గాడిలో పడేశాడు. బంగ్లా యంగ్‌స్టర్ తౌహిక్ హృదయ్ 79 బంతులకు 74 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్స్‌లు చేసి హాఫ్ సెంచరీతో రాణించగా, కెప్టెన్ నజ్ముల్ హొసేన్ శాంటో 57 బంతులకు 45 పరుగులు, 6 ఫోర్లు, మహ్మదుల్లా 28 బంతులకు 32 పరుగులు, 1 ఫోరు, 3 సిక్స్‌లు చేసి ఫర్వాలేదనిపించారు. చివర్లో మెయిదీ హసన్ మిరాజ్ 20 బంతులకు 29 పరుగులు, 4 ఫోర్లతో సుడిగాలి ఇన్నింగ్స్ ఆడటంతో బంగ్లా 8 వికెట్ల నష్టానికి 306 పరుగులు కొట్టింది. ఆసీస్ బౌలర్లలో సియాన్ అబాట్, ఆడం జంపా తలా రెండేసి వికెట్లు తీశారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.